ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

| గురువారం, ఫిబ్రవరి 26, 2026 | సంపుటి - 22 | సంచిక 151 | వెల - 7 | పేజీలు - 12 - 8 |
|---|---|---|---|---|

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



నాలగేళ్లయినా
## ముగియని
ఉక్రెయిన్ సంక్షోభం !

ప్రపంచంలో ఏ యుద్ధాలను తీసుకున్నా నష్టపోతున్నది ప్రజలే. ఆయా దేశాలు ఆర్థికంగా నష్టపోతున్నాయి. ప్రపంచ దేశాలను నష్టాల కుంపట్లో పడేస్తున్నాయి. రష్యా,ఉక్రెయిన్ యుద్ధం మొదలై నాలుగేళ్లు దాటింది. ఎందుకు యుద్ధం మొదలు పెట్టారో తెలియడం లేదు. అలాగని ముగింపు కూడా పలకడం లేదు. ఈ రావణ కాష్టం ఇప్పట్లో చల్లారేలా లేదు. అగ్ర రాజ్యం తలచుకుంటే అంతే సంగతులని రష్యా నిరూపిస్తే... అమెరికా దానిని నిజం చేసింది.

6

గతం కన్నా ధృడంగా
## అమెరికా ఆర్థికవృద్ధి

- మరింత ధృడంగా నిర్మించడమే లక్ష్యం
- సాదాసీదా నుంచి సుధృఢ స్థాయిలో నిర్మించా
- పౌరుల సంక్షేమానికి తొలి ప్రాధాన్యం
- ఇరాన్ అణు కార్యాక్రమాలతో అప్రమత్తంగా ఉన్నాం
- నా పాలనా ప్రయాణం యుగాలకు మలుపు
- స్టేట్ ఆఫ్ ది యూనియన్ కార్యక్రమంలో ట్రంప్ సుదీర్ఘ ప్రసంగం

6



**వాషింగ్టన్, (నినాదం):** అమెరికా గతంలో కన్నా ధృఢంగా, మెరుగ్గా, సుసంపన్నంగా మారిందని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇది అమెరికాకు స్వర్ణయుగం అని ఆయన వెల్లడించారు. మంగళవారం స్టేట్ ఆఫ్ ది యూనియన్ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ.. ఇది చారిత్రాత్మక కాలంగా అభివర్ణించారు. తన పరిపాలన ప్రయాణం.. యుగాలకు మలుపుగా ఉంటుందని తెలిపారు. దేశ ఆర్థికాభి వృద్ధి పరుగులు పెడుతుందన్నారు. భవిష్యత్తులో దేశాన్ని మరింత మెరుగు పరుస్తామని ట్రంప్ విశ్వాసం వ్యక్తం చేశారు.

గుండె బరువెక్కి
## తల్లడిల్లింది

- పసిపాపతోనే రాజ్యాంగాన్నీ ఖననం చేసారు
- పోలీసులకు సిగ్గులేదు • కుమ్మెర ఘటన మహావిషాదం
- బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం: కేటీఆర్

2



**నాగర్ కర్నూల్, (నినాదం):** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరలో జరిగిన ఘటన మాటలకు అందని మహావిషాదమని కల్వకుంట్ల తారక రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నాగర్ కర్నూల్ కేంద్రంలోని బి. ఆర్. అంబేద్కర్ చౌరస్తా వద్ద దీక్ష నిర్వహిస్తున్న బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంఘటన వివరాలను తెలుసుకున్నారు.



## శ్రీలంక మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ అరెస్ట్

*2019 ఈస్టర్ బాంబు పేలుళ్ల కేసులో..*

**కొలంబో, (నినాదం):** 2019 ఈస్టర్ బాంబు పేలుళ్ల కేసులో శ్రీలంక మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్‌ను దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం తెల్లవారుజామున రాజధాని శివారులో రిటైర్డ్ మేజర్ జనరల్ సురేష్ సల్లేను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈస్టర్ ఆదివారం పేలుళ్లకు కుట్ర పన్నడం, సహాయం చేయడం మరియు ప్రోత్సహించినందుకు ఆయనను అరెస్ట్ చేశారని అన్నారు.

పాడి పరిశ్రమతోనే
# తెలంగాణ అభివృద్ధి
## పశుసంవర్ధకశాఖను డెవలప్ చేయాలి

### ఆర్థిక మూలాలు పెంచేలా చేయాలి

కొత్త ఆలోచనలతోనే పశుసంవర్ధక శాఖలో మార్పులు
బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయండి
అధికారులతో మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష

2




**హైదరాబాద్, నినాదం:** పాడి పరిశ్రమ పరిపూర్ణంగా ముందుకు సాగితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించేలా నివేదికలు తయారు చేయండని మంత్రి సూచించారు. ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వ పథకాలను రూపొందించాలన్నారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి హర్యానా, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పశుసంవర్ధక, పాడి పరిశ్రమలో ఏం చేస్తే సక్సెస్ అవుతామో అధ్యయనం చేయాలన్నారు.



యూట్యూబర్ అన్వేష్‌పై
## లుకౌట్ నోటీసులు

**విదేశాల్లో ఉండడంతో పంజాగుట్ట పోలీసుల వెల్లడి**

హైదరాబాద్, నినాదం: యూట్యూబర్ అన్వేష్ పై పంజాగుట్ట పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఇటీవల ఆయన విడుదల చేసిన ఒక వీడియోలో అసభ్యకరమైన పదజాలాన్ని ఉపయోగించినట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు.

2

సొంత భవనాల్లో రెవెన్యూ
## కార్యాలయాలు

**తహసిల్, ఆర్డీవో ఆఫీస్‌ల నిర్మాణం**

**అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి**



హైదరాబాద్, నినాదం: ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శక పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

2



2

## యూట్యూబర్ కోమలి ఆత్మహత్య

**ప్రేమ వ్యవహారమే కారణమని పోలీసుల అనుమానాలు**

**హైదరాబాద్, నినాదం:** హైదరాబాద్ చిత్రపురి కాలనీలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది ప్రముఖ యూట్యూబర్ కోమలి ఆత్మహత్య చేసుకుంది. ఇంట్లో ఎవరూలేని సమయంలో ఆమె ఇలా బలవన్మరణానికి పాల్పడినట్టు తెలుస్తోంది. నగరంలోని ఓ ప్రముఖ కాలేజ్‌లో బీఎస్సీ చదువుతున్న కోమలి.. చిత్రపురి కాలనీలో తన బంధువుల ఇంట్లో ఉంటోంది. విశాఖపట్నానికి చెందిన కోమలి.. తక్కువ కాలంలో యూట్యూబర్‌గా మంచి పేరు సంపాదించుకుంది.



## ఇంటర్ పరీక్షలు ప్రారంభం

### క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపిన అధికారులు

**హైదరాబాద్, నినాదం:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాలకు ఉదయాన్నే చేరుకున్నారు. దీంతో ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది. పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులను ఆయా కళాశాలల సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం 9 గంటలకు ఫస్టియర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి.

▸▸తరువాయి 2లో

### మెడికల్ కాలేజీల్లో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

*హైదరాబాద్, నినాదం: ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ చేయనున్నారు. ఈ మేరకు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు..అభ్యర్థుల వివరాలు విడుదల చేసింది. ఈ నెల 28వ తేదీ వరకూ అభ్యంతరాల స్వీకరణకు గడువు విధించారు. అభ్యంతరాల పరిశీలన అనంతరం మెరిట్ లిస్ట్ విడుదల చేయనున్న బోర్డు.*

## సుప్రీం సీరియస్

- 8వ తరగతి పాఠ్యాంశంలో 'న్యాయవవస్థలో అవినీతి'
- పాఠ్యాంశంపై తీవ్రంగా స్పందించిన సుప్రీంకోర్టు
- న్యాయవ్యవస్థ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే ఊరుకోం
- వెంటనే తొలగిస్తామని ప్రకటించిన కేంద్రం

**న్యూఢిల్లీ, నినాదం:** ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యాంశంలో 'న్యాయవవస్థలో అవినీతి' అంశాన్ని ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు సీరియస్ కావడంతో కేంద్రం వెంటనే స్పందించింది. పాఠ్యాంశం లోని భాగాలను తొలగించేందుకు నిర్ణయించింది. పాఠ్యాంశంలో ఆవిధంగా వచ్చి ఉండాల్సింది కాదని, దీనికి బదులు స్ఫూర్తిదాయకమైన విషయాలను రాసి ఉండాల్సిందని కేంద్రం అభిప్రాయపడినట్లు ఉన్నత స్థాయి వర్గాలు తెలిపాయి. ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యాశంలో న్యాయవ్యవస్థలో అవినీతి అంశాన్ని ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు బుధవారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వ్యవహారం న్యాయవాదులు, న్యాయమూర్తులందరినీ కలవరానికి గురి చేసిందని, న్యాయవ్యవస్థ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే ఊరుకునేది

▸▸తరువాయి 2లో..





2

ఇజ్రాయిల్ పర్యటనకు
## ప్రధాని మోడీ

**రెండ్రోజుల పాటు పర్యటించనున్న మోడీ**

న్యూఢిల్లీ, నినాదం: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం ఉదయం ఇజ్రాయెల్‌కు బయల్దేరి వెళ్లారు. ఎయిర్‌పోర్ట్‌లో మోదీకి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఆయన సతీమణి సారా స్వాగతం పలుకనున్నారు.



## సిఎం రేవంత్‌తో అడోబ్ సిఇవో శంతన్ భేటీ

**హైదరాబాద్, నినాదం:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని అడోబ్ సీఈవో శంతను నారాయణ్ కలిశారు. హైదరాబాద్‌లో సీఎంతో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ బోర్డు సభ్యుడిగానూ శంతను కొనసాగుతున్న నేపథ్యంలో గ్లోబల్ ట్రెండ్స్, కొత్త అవకాశాలతో రేవంత్‌తో చర్చించారు. ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, గ్రీన్ ఎనర్జీ, ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై చర్చ జరిగింది.

వెలిగొండ పూర్తి కాకుండానే
## జగన్ రిబ్బన్ కట్

- పనులు పూర్తయ్యాయని దొంగమాటలతో మోసం
- వెలిగొండ పూర్తి చేసి రైతుల కష్టాలు తీరుస్తా
- పనిచేసే ప్రభుత్వాని అండగా ఉండాలి
- ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం జిల్లా చేశా
- వెలిగొండ ప్రాజెక్టు పనులు పరిశీలించిన చంద్రబాబు

2 ఏపీ వార్తలు



## స్పీకర్ కోర్టులో మరో ఇద్దరి భవితవ్యం

**కడియం, దానంలపై తుది విచారణ 27,28 తేదీల్లో విచారణకు సిద్ధం**



**హైదరాబాద్,ఫిబ్రవరి 25(నినాదం):** తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారం కీలక దశకు చేరుకొన్నది. ఇప్పటికే 8మంది విషయంలో స్పీకర్ స్పష్టమైన తీర్పును ఇచ్చా రు. వీరు పార్టీ మారినట్లుగా ఆధారాలు లేవని స్పీకర్ తీర్పును ఇచ్చారు. ఇప్పుడు మరో ఇద్దరు ఎమ్మెల్యేల వ్యవహారాన్ని తేల్చబోతున్నారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారం దాఖలైన అనర్హత పిటిషన్లపై విచారణ జరిపేందుకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ షెడ్యూల్‌ను ఖరారు చేశారు.

2



రాష్ట్రంలో అదుపుతప్పిన
## శాంతిభద్రతలు

**బాన్సువాడలో శృతిమించిన ఎంఐఎం ఆగడాలు**
**కామారెడ్డి, నిజామాబాద్ ఘటనలపై**

### డిజిపికి బిజెపి ఫిర్యాదు

2



పులివెందులలో జగన్
## పర్యటన

**పులివెందుల, నినాదం:** వైసిపి అధినేత వైఎస్ జగన్ రెండో రోజు పులివెందులలో పర్యటించారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం 10.30 గంటలకు వేంపల్లి మండలం నందిపల్లి నందీశ్వర ఆలయాన్ని జగన్ సందర్శించారు.



## గుండె బరువెక్కి తల్లడిల్లింది

**నాగర్ కర్నూల్, (నినాదం):**
నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరలో జరిగిన ఘటన మాటలకు అందని మహావిషాదమని కల్వకుంట్ల తారక రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నాగర్ కర్నూల్ కేంద్రంలోని బి. ఆర్. అంబేద్కర్ చౌరస్తా వద్ద దీక్ష నిర్వహిస్తున్న బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంఘటన వివరాలను తెలుసుకున్నారు. బాధితులకు అండగా నిలిచి, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుమ్మెర మల్లన్న జాతరలో దర్శనం కోసం వచ్చిన రజక కుటుంబాన్ని రాజకీయ అహంకారం, స్థానిక అధికార ప్రభావంతో అవమానించడమే కాకుండా, కుటుంబ సభ్యులపై దాడి చేయడం దారుణమన్నారు. చిన్నారి ప్రాణాలు కోల్పోయిన ఈ ఘటన అమానుషమని, దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిందితులతో పాటు వారికి అండగా నిలిచిన రాజకీయ నాయకులపై కూడా కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఆయన కోరారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి తమ విధి నిర్వహణలో నిజాయితీని చాటుకోవాలని సూచించారు. బాధితులు ఫిర్యాదు చేసేందుకు వెళ్లినప్పటికీ, వారిపైనే కేసులు నమోదు చేయడం అన్యాయమని ఆరోపించారు. సామాజిక న్యాయానికి నిలయమైన మాజీ మంత్రి పుట్టపాక మహేంద్ర నాథ్ పుట్టిన నేలపై ఇలాంటి దారుణం జరగడం బాధాకరమని అన్నారు. పసికందు ప్రాణాలు తీసిన నిందితులను కఠినంగా శిక్షించకపోతే, రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామని హెచ్చరించారు. రాష్ట్రంలో అరాచక పరిస్థితులు నెలకొన్నాయని, ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటున్నాయని విమర్శించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. భారత్ రాష్ట్ర సమితి తరపున తక్షణ సహాయంగా రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా కుటుంబానికి పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సమాజం బాధితులకు న్యాయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## యూట్యూబర్ కోమలి ఆత్మహత్య

కోమలి.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న ఓ వ్యక్తిని ప్రేమించింది. ఏడాది క్రితం ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో బ్రేకప్ అయ్యింది. ఈ నేపథ్యంలో కొన్ని నెలల క్రితం కోమలి ఆత్మహత్యకు యత్నించగా.. బంధువులు కాపాడారు. ఈ మధ్య మరోసారి ఆ యువకుడితో గొడవ జరిగినట్లు సమాచారం. దీంతో మనస్తాపానికి గురైన ఆమె.. సోమవారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరివేసుకుంది. ఆమె తల్లి మంగళవారం రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## యూట్యూబర్ అన్వేష్‌పై లుకౌట్ నోటీసులు

**హైదరాబాద్, నినాదం:**
యూట్యూబర్ అన్వేష్ పై పంజాగుట్ట పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఇటీవల ఆయన విడుదల చేసిన ఒక వీడియోలో అసభ్యకరమైన పదజాలాన్ని ఉపయోగించినట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. సోషల్ మీడియా వేదికగా చేసిన ఆ వ్యాఖ్యలు సమాజంలో వివాదాస్పదంగా మారడంతో కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ వ్యవహారంపై స్పందించిన పంజాగుట్ట పోలీస్ అధికారులు, అన్వేష్ చేసిన వ్యాఖ్యలు చట్టపరంగా అభ్యంతరకరంగా ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఆయన విదేశాల్లో ఉండడంతో దేశంలోకి ప్రవేశించిన వెంటనే అదుపులోకి తీసుకునేలా లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఇటీవల అన్వేష్ తన సోషల్ మీడియా ద్వారా వీడియో విడుదల చేసి.. తనకు రెండు ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లు, రెండు యూట్యూబ్ ఛానల్స్ ఉన్నాయని వెల్లడించారు. ఇందులో ఆయన ప్రధాన అకౌంట్‌ను ఇన్‌స్టాగ్రామ్ బ్లాక్ చేసినట్లు తెలిసింది. దీనిపై కూడా పోలీసులు దృష్టి సారించారు. ఈ కేసు దర్యాప్తు భాగంగా, అన్వేష్‌కు సంబంధించిన అకౌంట్ల వివరాలు, వీడియోల సమాచారం అందించాలని యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ సంస్థలకు పోలీసులు అధికారికంగా లేఖ రాయనున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో చట్టవిరుద్ధ కంటెంట్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన పరిణామాలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

## సొంత భవనాల్లో రెవెన్యూ కార్యాలయాలు

**హైదరాబాద్, నినాదం:** ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శక పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సచివాలయంలోని తన కార్యాలయంలో బుధవారం రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి పొంగులేటి అద్దె భవనాల్లో కొనసాగుతున్న తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల గురించి ఆరా తీశారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ఆధునీకీకరించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. మొదటి దశలో.. అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండో విడతలో.. శిథిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండేట్లు డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని వివరించారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు.

## ఇజ్రాయిల్ పర్యటనకు బయలుదేరిన ప్రధాని

రెండ్రోజుల పాటు పర్యటించనున్న మోడీ

న్యూఢిల్లీ, నినాదం: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం ఉదయం ఇజ్రాయెల్‌కు బయల్దేరి వెళ్లారు. ఎయిర్‌పోర్ట్‌లో మోదీకి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఆయన సతీమణి సారా స్వాగతం పలుకనున్నారు. ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలికేందుకు యావత్ ఇజ్రాయెల్ సన్నద్ధమైంది. ప్రధాని మోదీ రాకను ప్రకటిస్తూ, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు.. మోదీని తన స్నేహితుడిగా అభివర్ణించారు. ఈ రెండు రోజుల్లో ప్రధాని మోదీ అనేక ముఖ్యమైన రక్షణ, వ్యూహాత్మక అంశాలపై చర్చిస్తారు. తన పర్యటనలో మొదటి రోజు(బుధవారం) మోదీ.. నెతన్యాహుతో ప్రైవేట్ విందులో పాల్గొంటారు. అనంతరం ఇజ్రాయెల్ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇరుదేశాల స్పెషల్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌నకు మోదీ పర్యటన ముందడుగుగా నిలుస్తుందని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు.

## సుప్రీం సీరియస్

లేదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. 'కొన్ని రోజులు ఆగండి. దీనిపై నేను సుమోటోగా విచారణ చేపడతాను' అని తెలిపారు. న్యాయవ్యవస్థలో అవినీతి గురించి 8వ తరగతి విద్యార్థులకు ఎన్సీఈఆర్టీ బోధిస్తోందని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సహా రాజకీయ నేతలు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతుంటే ప్రభుత్వాలు ఎందుకు దాచిపెడుతున్నాయని ప్రశ్నించారు. ఎంపిక చేసి మరీ న్యాయవ్యవస్థనే నిలదీస్తున్నట్టు కనిపిస్తోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి సైతం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్సీఈఆర్టీ ఇటీవల న్యాయ వ్యవస్థ అనే అధ్యాయాన్ని విస్తరించింది. న్యాయవ్యవస్థలో ఉన్న అవినీతి అంశాన్ని తొలిసారిగా ప్రవేశపెట్టింది. విద్యార్థులు కేవలం సిద్ధాంత పరమైన అవగాహనకే పరిమితం కారాదని, వ్యవస్థలోని సవాళ్లు, లోపాలు, వాస్తవ పరిస్థితుల గురించి కూడా తెలుసుకోవాలనే లక్ష్యంతో ఈ మార్పులు చేసినట్టు చెబుతోంది. లక్షలాది కేసులు, విచారణలో జరుగుతున్న జాప్యం వంటి అంశాలను పాఠ్యాంశంలో ప్రస్తావించింది. అయితే పాఠ్యాంశంలో తాజా మార్పుల వల్ల చిన్నారులలో న్యాయవ్యవస్థపై ప్రతికూల భావన పెరగవచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# పాడి పరిశ్రమతోనే తెలంగాణ అభివృద్ధి

ఆరోగ్యకరమైన తెలంగాణను నిర్మిస్తేనే భవిష్యత్ బాగుంటుందని, అందుకోసం స్వచ్ఛమైన పాలు, బలమైన పోషకాలు ఉన్న చికెన్, మటన్, చేపల ఉత్పత్తి చేయాలన్నారు. ఉన్నతాధికారులు, అధికారులు సమన్వయం చేసుకుంటూ బాధ్యతతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని సూచించారు. ఆర్థిక స్వావలంబన లభించే పథకాలను రూపొందించి అమలుచేద్దాం అని అన్నారు. తెలంగాణకు ఆర్థిక మూలాలు పెంచేలా పశుసంవర్ధక శాఖను అభివృద్ధి పరచాలని మంత్రి వాకిటి శ్రీహరి అధికారులకు దిశానిర్దేశం చేశారు. . కొత్త ఆలోచనలతోనే పశుసంవర్ధక శాఖలో మార్పులు తీసుకురాగలమని మంత్రి వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. పాడి పరిశ్రమ పరిపూర్ణంగా ముందుకు సాగితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని వివరించారు. బడ్జెట్‌లో నిధులు ఎన్ని కేటాయించారనేది కాకుండా ఎంతమేరకు ఖర్చు చేశామనే ఆలోచన చేసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించేలా నివేదికలు తయారు చేయాలని అధికారులను మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వ పథకాలను రూపొందించాలని మంత్రి సూచించారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి హర్యానా, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలో పథకాలను డిజైన్ చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. పశుసంవర్ధక, పాడి పరిశ్రమలో ఏం చేస్తే సక్సెస్ అవుతామో అధ్యయనం చేయాల్సిన అవసరముందన్నారు. ఆరోగ్యకరమైన తెలంగాణను నిర్మిస్తేనే భవిష్యత్ బాగుంటుందని మంత్రి వాకిటి శ్రీహరి అభిప్రాయపడ్డారు. అందుకోసం స్వచ్ఛమైన పాలు, బలమైన పోషకాలు ఉన్న చికెన్, మటన్, చేపల ఉత్పత్తి రాష్ట్రంలో జరుగాలని మంత్రి శ్రీహరి అన్నారు. ఉన్నతాధికారులు, అధికారులు సమన్వయం చేసుకుంటూ బాధ్యతతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని మంత్రి వాకిటి స్పష్టం చేశారు.పాడి రంగానికి సంబంధించి అన్ని అంశాలు బడ్జెట్‌లో పొందుపరచాలని, పాల ఉత్పత్తి, అందుకావాల్సిన మౌలిక సదుపాయాలు, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి శ్రీహరి అన్నారు. పాడి పరిశ్రమ బలోపేతం, సమన్వయం కోసం ఐఏఎస్ స్థాయి అధికారిని నియమించుకోవాలని, దానివల్ల పాల ఉత్పత్తిని పెంచుకోవొచ్చని మంత్రి వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. వెటర్నరీ సంస్థల్లో మౌలిక సదుపాయాలు, ఉద్యోగుల సంక్షేమం వంటి అంశాలకు కూడా బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం పశువులకు టీకాలు, ఔషధాల సరఫరా జరిగేలా, దానికి బడ్జెట్‌లో కేటాయింపులు ఉండాలని అధికారులకు మంత్రి వివరించారు. గతంలో లాగా కాకుండా పశుసంవర్ధక శాఖను బలోపేతం చేయాలని మంత్రి అధికారులకు వివరించారు. ఈసమీక్ష సమావేశంలో రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, మత్స్య శాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్ ఈంఅ, డైరెక్టర్ గోపీ, డెయిరీ డెవలంప్‌మెంట్ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, పివి నర్సింహరావు వెటర్నరీ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డా.జ్ఞానప్రకాశ్, ఉన్నతాధికారులు, ఇతర అధి



# ఎప్‌స్టీన్‌ను కలవడం తప్పే

**రష్యన్ అమ్మాయిలతో సంబంధాలు నిజమే**

**అయినా తానెలాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడలేదు**

**మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ ఆవేదన**

న్యూయార్క్ : మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకులు బిల్ గేట్స్ మరోసారి వార్తల్లో నిలిచారు. అమెరికా కోర్టు ఇటీవల విడుదల చేసిన జెఫ్రీ ఎప్‌స్టీన్ పత్రాల్లో బిల్ గేట్స్ పేరు ఉండటం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ విషయమై ప్రపంచ టెక్ దిగ్గజం గేట్స్ మరోసారి స్పష్టత ఇచ్చారు. ఇప్పటికే ఎప్‌స్టీన్‌తో తనకున్న సంబంధాలపై స్పందించిన ఆయన.. తాజాగా ఆ రహస్య ఫైళ్ల గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా గేట్స్ ఫౌండేషన్ సిబ్బందికి క్షమాపణలు చెప్పారు. కానీ తాను ఏనాడూ చట్ట విరుద్ధ పనులు చేయలేదని పేర్కొన్నారు. లైంగిక నేరగాడు ఎప్‌స్టీన్‌తో గతంలో తనకున్న సంబంధాలపై స్పందిస్తూ గేట్స్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తన దాతృత్వ సంస్థ 'బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన' ఉద్యోగులతో నిర్వహించిన ఒక ప్రత్యేక భేటీ సందర్భంగా.. ఈ అంశంపై బహిరంగంగా క్షమాపణలు చెప్పారు. ఎప్‌స్టీన్‌తో సమయం గడపడం తన జీవితంలో చేసిన అతిపెద్ద తప్పు అని ఆయన అంగీకరించారు. అలాగే రష్యన్ అమ్మాయిలతో సంబంధాలున్నాయంటూ తనపై వస్తోన్న ఆరోపణలపైనా గేట్స్ స్పష్టతనిచ్చారు. ఈ సమావేశంలో గేట్స్ తన తప్పును ఒప్పుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారని వాల్ స్ట్రీట్ జర్నల్ తన కథనంలో రాసుకొచ్చింది. ఇక.. ఎప్‌స్టీన్‌తో తన సంబంధాలపై గేట్స్ ప్రస్తావిస్తూ.. 2011`14 మధ్య కాలంలో ఎప్‌స్టీన్‌ను పలుమార్లు కలిసినట్టు అంగీకరించారు. అయితే.. ఆ సమయంలో అతడికున్న క్రిమినల్ బ్యాక్‌గ్రౌండ్ గురించి అంత లోతుగా తనకు తెలియదన్నారు. తన మాజీ భార్య మెలిండా గేట్స్ మొదటి నుంచీ ఎప్‌స్టీన్ విషయంలో తనను హెచ్చరించిందని.. ఆ విషయంలో మెలిండాకు క్రెడిట్ ఇవ్వాల్సిందేనని పేర్కొన్నారు గేట్స్. ప్రస్తుతం జరుగుతున్న చర్చలను బట్టిచూస్తే.. నాడు తాను చేసిన పొరపాటు నేడు వందలరెట్లు పెద్దదిగా కనిపిస్తోందని ఆయన ఆవేదన చెందారు. 'ఎప్‌స్టీన్‌తో సమయం గడపడం నాడు నేను చేసిన అతిపెద్ద తప్పు. గేట్స్ ఫౌండేషన్ కార్య నిర్వాహకులను అతడి సమావేశాలకు తీసుకురావడమూ తప్పే. నా పొరపాటు వల్ల ఈ వివాదంలో ఇరుక్కున్న ప్రతి ఒక్కరికీ నేను క్షమాపణలు చెబుతున్నాను. మా ఫౌండేషన్ విలువలకు, లక్ష్యాలకు ఇది పూర్తిగా విరుద్ధం' అని గేట్స్ చెప్పినట్టు తెలిపింది. ఫౌండేషన్ ప్రతిష్ఠ చాలా సున్నితమైనదని.. ఇలాంటి సంఘటనలు తమతో కలిసి పనిచేసే ప్రజల నిర్ణయంపై తీవ్ర ప్రభావం చూపుతాయని టెక్ దిగ్గజం ఆందోళన వ్యక్తం చేశారని అందులో పేర్కొంది. అమెరికా న్యాయ శాఖ ఇటీవల విడుదల చేసిన పత్రాల్లో.. ఎప్‌స్టీన్ రాసిన కొన్ని ఇ`మెయిల్ డ్రాఫ్టులు వెలుగులోకి వచ్చాయి. అందులో బిల్ గేట్స్‌కు డ్రగ్స్ సరఫరా చేయడం సహా రష్యన్ అమ్మాయిలతో సంబంధాలు ఏర్పాటు చేసేందుకు తాను సహకరించానని ఎప్‌స్టీన్ పేర్కొన్నాడు. ఈ ఆరోపణలను నాటి నుంచీ గేట్స్ ఖండిస్తూనే ఉన్నారు. తాను ఎలాంటి చట్టవిరుద్ధమైన పనులు చేయలేదని స్పష్టం చేశారు. ఆ ఫొటోల్లో తన పక్కన ఉన్న మహిళలు ఎప్‌స్టీన్ సహాయకులు మాత్రమేనని.. కావాలనే వారి ముఖాలకు మాస్క్ వేశారన్నారు. అలాగే ఎప్‌స్టీన్ వేధింపులకు గురైన బాధితులతో తాను ఏనాడూ సమయం కేటాయించలేదని గేట్స్ చెప్పుకొచ్చారు.

## స్పీకర్ కోర్టులో మరో ఇద్దరి భవితవ్యం

ఈ నెల 27, 28 తేదీల్లో పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న దానం నాగేందర్, కడియం శ్రీహరి విచారణకు తమ వాదనలను వినిపించడంతోపాటు సాక్ష్యాధారాలను సమర్పించాల్సి ఉంటుందని షెడ్యూల్‌లో పేర్కొన్నారు. స్పీకర్ నేతృత్వంలోని ట్రిబ్యునల్ ఎదుట పిటిషనర్ల తరఫు న్యాయవాదులు అడిగే ప్రశ్నలకు దానం, కడియం సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. బీఆరఎస్ పార్టీ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరలేదని నిరూపించుకోవడానికి అవసరమైన ఆధారాలను సమర్పించాల్సి ఉంటుంది. గత నెల 18న ఈ కేసులో పిటిషనర్ పాడి కౌశిక్‌రెడ్డిని దానం నాగేందర్ తరఫు న్యాయవాదులు ప్రశ్నించారు. 19న కడియం తరఫు లాయర్లు వివేకానందగౌడ్‌ను ప్రశ్నించారు. స్పీకర్ జారీ చేసిన విచారణ షెడ్యూల్ ప్రకారం బీఆరఎస్ పార్టీకి చెందిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల 27వ తేదీన ఉదయం 11:00 గంటలకు విచారణ ఉంటుంది. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై మధ్యాహ్నం 12:00 గంటలకు విచారణ చేపడుతారు. 28వ తేదీన ఉదయం 11:00 గంటలకు బీఆరఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందగౌడ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ఉంటుంది. ప్రతివాది స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తరపున సాక్ష్యాధారాలను సేకరిస్తారు.

## రాష్ట్రంలో అదుపుతప్పిన శాంతిభద్రతలు

హైదరాబాద్ : తెలంగాణలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని, హిందువులు లక్ష్యంగా దాడులు పెరిగాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. కామారెడ్డి ఘటనలో కాంగ్రెస్ గూండాగిరి బయటపడిందన్నారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డిని రామచంద్రరావు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా కామారెడ్డి, నిమాజాబాద్ జిల్లాల్లో జరిగిన ఘటనలపై డీజీపీకి ఫిర్యాదు చేశారు. అనంతరం రామచంద్రరావు మీడియాతో మాట్లాడుతూ.. కొన్నిరోజుల క్రితం బాన్సువాడలో ఎంఐఎం నేతలు ఆందోళనలు సృష్టించారని తెలిపారు. ఈ ఘటనపై నిరసన తెలిపిన హిందూ యువకులను పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. దాదాపు 27 మంది హిందూ యువకులను జైలుకు పంపారని తెలిపారు. హిందూ కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రామచంద్రరావు మండిపడ్డారు. కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి క్యాంప్ ఆఫీసుపై కాంగ్రెస్ నేతలు దాడి చేసేందుకు యత్నించారని ఆయన అన్నారు. నిజామాబాద్‌లో అడ్వకేట్ కళ్యాణిపై ఎంఐఎం నేతలు దాడి చేశారని ఆరోపించారు. 'నామ్ కే వాస్తే' దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నారని రామచంద్రరావు మండిపడ్డారు. హిందూ ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని రామచంద్రరావు తెలిపారు. చాంద్రాయణ గుట్ట, ముత్యాలమ్మ గుడి, సికింద్రాబాద్‌లో హిందూ ఆలయాలపై దాడులు జరిగాయని పేర్కొన్నారు. వీటిని ప్రోత్సహిస్తున్నది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం వద్దే హోం శాఖ ఉందని.. తెలంగాణలో మరీ ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయని ఆయన విమర్శలు గుప్పించారు. పోలీసులు అరెస్ట్ చేసిన హిందూ యువకులను వెంటనే విడుదల చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని రామచంద్రరావు డిమాండ్ చేశారు.

## పులివెందులలో జగన్ పర్యటన

నందీశ్వర ఆలయంలో విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమంలో జగన్ పాల్గొన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆలయానికి రూ. 1.8 కోట్లు మంజూరు చేశారు. మొత్తం ఆరు కోట్ల రూపాయలతో దేవాలయ నిర్మాణం జరిగింది. ఈ కార్యక్రమం తర్వాత.. వైఎస్ జగన్ మధ్యాహ్నం నుంచి క్యాంపు కార్యాలయంలో ప్రజదర్బార్ నిర్వహించనున్నారు. అయితే దీనికి ముందుగా పులివెందుల నివాసం నుంచి బయలుదేరిన వైఎస్ జగన్? వైఎస్ రాజారెడ్డి సోదరిని పరామర్శించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు.

## ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ లో 590 కోట్ల మోసం


**నలుగురు మాజీ బ్యాంక్ ఉద్యోగుల అరెస్ట్**

చండీగఢ్, : ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ చండీగఢ్ బ్రాంచ్‌లో 590 కోట్ల రూపాయలు మోసానికి గురైన సంగతి తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి యాంటీ కరప్షన్ బ్యూరో అధికారులు దర్యాప్తును వేగవంతం చేశారు. కేసుతో సంబంధం ఉన్న నలుగురు వ్యక్తుల్ని అరెస్ట్ చేశారు. మాజీ బ్రాంచ్ మేనేజర్ రిభవ్ రిషి, మాజీ రిలేషన్‌షిప్ మేనేజర్ అభయ్, రిభవ్ భార్య స్వాతీ సింగ్లా, ఆమె సోదరుడు అభిషేక్ సింగ్లాలను పోలీసులు అరెస్ట్ చేశారు. రిభవ్, అభయ్‌లు ప్రధాన నిందితులని అధికారులు తెలిపారు. యాంటీ కరప్షన్ బ్యూరో అధికారులు చెబుతున్న దాని ప్రకారం.. రిభవ్, అభయ్‌లు హర్యానా గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించిన ఖాతాల్లోని డబ్బులను టార్గెట్ చేశారు. ఆ డబ్బులను స్వాతీ సింగ్లాకు చెందిన కంపెనీ 'స్వస్తిక్ దేశ్ ప్రాజెక్ట్స్'కు బదిలీ చేశారు. ఈ కంపెనీ షేర్స్‌లో స్వాతి 75 శాతం వాటా కలిగి ఉంది. మిగిలిన 25 శాతం షేర్స్ అభిషేక్ పేరు మీద ఉన్నాయి. నిందితులిద్దరూ దాదాపు 300 కోట్ల రూపాయలు కంపెనీకి మళ్లించారు. ఆరు నెలల క్రితం బ్యాంక్‌లో ఉద్యోగాలు మానేశారు. హర్యానా ప్రభుత్వానికి చెందిన ఓ డిపార్ట్‌మెంట్ ఆ బ్యాంక్‌లోని తమ ఖాతాను క్లోజ్ చేసి, డబ్బును వేరే బ్యాంక్ ఖాతాలోకి పంపాలని కోరింది. ప్రాసెస్ చేస్తున్న సమయంలో బ్యాంక్ అధికారులు మోసాన్ని గుర్తించారు. రికార్డ్స్‌లో ఉన్న డబ్బు మొత్తానికి.. బ్యాంక్ ఖాతాలో ఉన్న మొత్తానికి తేడా కనుగొన్నారు. ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ చండీగఢ్ బ్రాంచ్‌లో 590 కోట్ల రూపాయల మోసం జరిగినట్లు ఆదివారం బ్యాంక్ అధికారులు మీడియాకు వెల్లడించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేపట్టిన ఇన్వెస్టిగేషన్ అధికారులు మాజీ బ్రాంచ్ మేనేజర్, మాజీ రిలేషన్‌షిప్ మేనేజర్‌లు ఈ మోసానికి పాల్పడినట్లు గుర్తించారు. వారితో పాటు మరో ఇద్దరిని కూడా అరెస్ట్ చేశారు.

## తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

గురువారం నుంచి సెండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 1495 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 9.97 లక్షల మంది పరీక్షలకు హాజరవుతున్నారు. ఇంటర్ పరీక్షలకు హాల్ టికెట్ ఉంటేనే అనుమతిస్తున్నారు. వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్లను పరీక్షకు అనుమతిస్తారు. హాల్‌టికెట్‌పై ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినా ఎంట్రీ ఉంటుంది. ఒక్క హాల్‌టికెట్ వెంట ఉంటే సరిపోతుంది. ఎలాంటి గుర్తింపు పత్రాలు అవసరంలేదు. [illegible]జాగా సమాధాన పత్రాల మూల్యాంకనం షెడ్యూల్‌ను ఇంటర్‌బోర్డు ప్రకటించింది. మార్చి 4 నుంచి సంస్కృతం పేపర్ల మూల్యాంకనం ప్రారంభమవుతుంది. మార్చి 15నుంచి మొదటి విడత, మార్చి 18నుంచి రెండో విడత, మార్చి 20 నుంచి మూడో విడత మూల్యాంకనం ప్రారంభమవుతుంది. ఏప్రిల్ రెండో వారంలో ఫలితాలు విడుదల చేస్తారు.

# వెలిగొండ పూర్తి కాకుండానే జగన్ రిబ్బన్ కట్



**మార్కాపురం,ఫిబ్రవరి25(నినాదం):** జగన్ హయాంలో వెలిగొండ ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యంగా వదిలేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలిగొండ పనులు పూర్తి అయ్యాయని జగన్ దొంగ మాటలు చెప్పారని ఎద్దేవా చేశారు. పనులు పూర్తికాకుండానే జగన్ రిబ్బన్ కటింగ్ చేశారని సెటైర్లు గుప్పించారు. ఇక్కడి రైతులు సాగునీరు లేకుండా అనేక ఇబ్బందులు పడ్డారని చెప్పుకొచ్చారు. వెలిగొండ ప్రాజెక్టు వల్ల మార్కాపురం జిల్లాకు అనేక లాభాలు ఉన్నాయని వివరించారు. బుధవారం మార్కాపురం జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. మార్కాపురం జిల్లా ప్రజలు తనకు ఘనస్వాగతం పలికారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ఏపీకి పూర్వ వైభవం వస్తుందని వ్యాఖ్యానించారు. పోలవరం జిల్లా ఇస్తానని చెప్పానని.. మాట నిలబెట్టుకున్నా నని, అలాగే మార్కాపురం, మదనపల్లె జిల్లాలు ఇచ్చామని స్పష్టం చేశారు. రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే అందరూ సహకరించాలని కోరారు. ఏపీకి మేలు చేసేందుకే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తాను కలిశామని ప్రస్తావించారు. అరకు నుంచి ప్రకాశం జిల్లా వరకు కూటమిదే హవానని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు, మార్కాపురం జిల్లాలో నూరుశాతం సె[illegible]క్రెట్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. మార్కాపురం జిల్లా చేస్తానని చెప్పా.. మాట నిలబెట్టుకున్నానని తెలిపారు. మదనపల్లెకు కూడా న్యాయం చేస్తానని చెప్పా.. చేశానని ప్రస్తావించారు. మూడు వరాలు ఇచ్చేందుకు మార్కాపురం వచ్చానని తెలిపారు. 1995లో మార్కాపురం ప్రజల కష్టాలు తాను చూశానని గుర్తుచేశారు. వెలిగొండ ప్రాజెక్టుతో రైతుల జీవితాలు బాగుపడతాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2014 నుంచి 2019 మధ్య వెలిగొండ పనులను పరుగులు పెట్టించామని చెప్పారు. మార్కాపురం వెనుకబడిన ప్రాంతమని.. 1996 మార్చి 5వ తేదీన ఈ ప్రాంతానికి వచ్చానని.. ఎక్కడ చూసినా ఫ్లోరైడ్ నీళ్లు కనిపించేవని గుర్తుచేశారు. తమకు శ్రీశైలం నీళ్లు కావాలని ఆనాడు ప్రజలు అడిగారన్నారు. కృష్ణా జలాలు తీసుకొస్తానని ఆరోజు మాట ఇచ్చానని.. వెలిగొండకు ఫౌండేషన్ తానే వేశానని.. పూర్తిచేసే అవకాశం తనకే వచ్చిందని పేర్కొన్నారు. ఒట్టి మాటలు చెప్పి మోసం చేయడం తనకు రాదని చెప్పుకొచ్చారు. 2014 వరకు వెలిగొండ పనులు నత్తనడకన సాగాయని విమర్శించారు. వెలిగొండతో 4 లక్షల ఎకరాలకు పైగా సాగులోకి వస్తాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులపై చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. బుధవారం దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులని పరిశీలించారు. రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక రైతులతో కలిసి ఫీడర్ కెనాల్‌లో సీఎం చంద్రబాబు తిరిగారు. స్థానికంగా ఏఏ పంటలు పండిస్తున్నారో అన్నదాతలని అడిగి తెలుసుకున్నారు. లైనింగ్ పనుల గురించి అధికారులతో చర్చించారు. వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతిలో వేగం పెంచాలని మార్గనిర్దేశర చేశారు. లలాగే, వెలిగొండ రెండో టన్నెల్‌లో పని చేస్తున్న ఇంజనీర్స్‌తో లైవ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. టన్నెల్‌లో లైనింగ్ పనులని లైవ్‌లో పరిశీలించారు. జూన్ 15వ తేదీ నాటికి టన్నెల్‌లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ 15వ తేదీన వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభిస్తానని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. ప్రతి సోమవారం వెలిగొండ ప్రాజెక్టు పనులపై సమీక్షిస్తానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మంచి చేసిన వారికి అండగా ఉంటేనే వి[illegible] జీవితాలు మారతాయి. ప్రతి విషయంలో వి[illegible]కు అండగా చంద్రన్న ఉంటాడు. మార్కాపురం జిల్లాను ఉద్యానవనంగా తయారు చేస్తాం. పండ్లతోటల వల్ల రైతుల ఆదాయం బాగా పెరుగుతుంది. గతేడాది హంద్రీనీవా ప్రాజెక్టుపై దృష్టి సారించా. వెలిగొండపై దృష్టి పెట్టానని చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.

**BRANCH SHIFTING**

For better convenience of our valued customers, our
**ALLAVARAM**
branch will be shifted to a new premises with effect from
**29.05.2026**
The new address is mentioned below:

**Muthoot Finance Ltd**
Ground Floor, Door No:6-9/1,
Near DCCB Bank, Main Road,
Allavaram, Allavaram Mandalam,
Dr. B.R.Ambedkar Konaseema District,
Andhra Pradesh State, Pin – 533217.
Phone No - 08856259250, 09567271981.
Email id : mgall3830@muthootgroup.com

In case of any grievance please call - 0484 4804074

We solicit your continued patronage and support.

Muthoot Finance
A Muthoot M George Enterprise

**IN THE COURT OF THE HON'BLE IV ADDL DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI AT KUSHAIGUDA**
**O.S. No. 42 OF 2024**

Between:
K Krishnaveni & others ... Plaintiffs
And
M/s. Narayanadri Service Station & others ...Defendants

To
D4
**Mamidi Bhoodevi Prem Kumar Goud**
Aged about 48 Years, Occ: Business
S/o. M Bhoodevi Karan Goud, R/o.
5-2-630, Guru Kapra, Risal Abdullah,
New Osmangunj Jambagh, Nampally
Hyderabad 500012

**NOTICE**
Please take notice that the Plaintiff has filed the above suit for eviction & recovery of arrears of rents and mandatory injunction directing the defendants 1 to 5 to execute cancelation deed of lease deed bearing document number 15136/2017, dated 15-11-2017 in respect of the Suit schedule property against the defendants before the Hon'ble IV Additional District Judge, Medchal-Malkajgiri at Kushaiguda. The matter is posted to 16-03-2026 at 10.30 A.M. for your appearance either in person or through your counsel, failing which,the matter will be decided as per law.

**SCHEDULE OF PROPERTY**
All that part and parcel of land admeasuring 1383 Square Yards out of 4840 Square Yards on Plot No. P9/2 in survey number 51 situated at Industrial Park, Nacharam, Uppal Revenue Mandal, Medchal-Malkajgiri District, erstwhile Ranga Reddy District and bounded by: North: 100' wide main road; South: Plot No. P9/2 Part; East: Plot No. P9/2 Part; West: 60' wide Road No.5.

(BY ORDER OF THE COURT)
Sd/-K. Ashok Reddy, Advocates,
F. No. 103 at 3-4-543 & 544,
Lakshmi Nilayam,
Narayanaguda,
Hyderabad-500027
Cell 9440623917.

## "హాప్లోయిడెంటికల్" స్టెమ్ సెల్ మార్పిడితో..

# కొత్త జీవితాన్నిచ్చిన 'యశోద' వైద్యులు

**పుట్టుకతో వచ్చే "అమెగాకార్యోసైటిక్ థ్రోంబోసైటోపెనియా" అనే అత్యంత రక్త క్యాన్సర్‌తో బాధపడుతున్న చిన్నారికి "హాప్లోఇడెంటికల్" స్టెమ్ సెల్ మార్పిడితో పునర్జీవితం**



**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (నినాదం) :** తెలుగు రాష్ట్రాల వైద్య చరిత్రలో ఇప్పటికే ఎన్నో అత్యాధునిక వైద్య విధానాలను అందుబాటులోకి తెచ్చి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన యశోద హాస్పిటల్స్, ఇప్పుడు వారసత్వంగా వచ్చే "అమెగాకార్యోసైటిక్ థ్రోంబోసైటోపెనియా" అనే అరుదైన ఎముక మజ్జ వైఫల్యంతో బాధపడుతున్న 10 నెలల వయసున్న చిన్నారికి (మాస్టర్ ఎం. ఖాదర్ అర్మాన్)కు అత్యాధునిక "హాప్లోయిడెంటికల్ స్టెమ్ సెల్" మార్పిడి చేసి కొత్త జీవితాన్నిచ్చిన యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ వైద్యులు. ఈ సందర్భంగా యశోద హాస్పిటల్స్–సోమాజిగూడ, సీనియర్ హెమటో–ఆంకాలజిస్ట్ & బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ స్పెషలిస్ట్, డాక్టర్. అశోక్ కుమార్ పిళ్ళై, మాట్లాడుతూ.. "కర్నూల్ జిల్లా, నందవరం కి చెందిన ముళ్ళ ఖాజా, రేష్మే ల 10 నెలల వయసున్న చిన్నారి (మాస్టర్ ఎం. ఖాదర్ అర్మాన్) నిరంతరం తక్కువ ప్లేట్‌లెట్స్ కౌంట్ నిర్ధారణతో మా యశోద హాస్పిటల్స్–సోమాజిగూడకు గత నెల డిసెంబర్ 26, 2025న తీసుకురావడం జరిగింది. ఆసుపత్రిలో చేరినప్పుడు, పిల్లవాడు ఆహారం ఇస్తున్నప్పుడు ఆస్పిరేషన్ ఎపిసోడ్ ను అనుభవించాడు, దీని ఫలితంగా ఆకస్మిక శ్వాసకోశ ఇబ్బంది, హైపోక్సియా మరియు బ్రాడీకార్డియా వచ్చాయి. అతనికి వెంటనే ఇంట్యూబేట్ చేసి నాలుగు రోజుల పాటు పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో యాంత్రిక వెంటిలేషన్ నిర్వహించడం జరిగిందన్నారు. సమగ్ర క్లినికల్ మరియు ప్రయోగశాల అంచనా తర్వాత, ఆ బాబుకి పుట్టుకతో వచ్చే "అమెగాకార్యోసైటిక్ థ్రోంబోసైటోపెనియా" ఉన్నట్లు నిర్ధారణ అయిందని అన్నారు.

ఇది తీవ్రమైన థ్రోంబోసైటోపెనియా మరియు రక్తస్రావం ప్రమాదంతో కూడిన అరుదైన వారసత్వంగా వచ్చే ఎముక మజ్జ వైఫల్య రుగ్మత అని తెలిపారు. ఈ పరిస్థితికి ఏకైక నివారణ చికిత్స అలోజెనిక్ హెమటోపోయిటిక్ స్టెమ్ సెల్ మార్పిడే అని తల్లిదండ్రులైన ముళ్ళ ఖాజా, రేష్మే లకు వివరించడం జరిగింది. వారి ఆమోదంతో స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాంట్ ను మొదలు పట్టడం జరిగింది. పూర్తిగా సరిపోలిన దాత అందుబాటులో లేనందున, పిల్లడి తండ్రిని అంచనా వేసి హాప్లోయిడెంటికల్ స్టెమ్ సెల్ దాతగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ 10 నెలల వయసున్న బాబుకి పితృ మూల కణాలను ఉపయోగించి హాప్లోయిడెంటికల్ స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాంటేషన్ జనవరి 8, 2026న విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాంటేషన్ తరువాత పిల్లవాడికి తగిన క్రిటికల్ కేర్ సపోర్ట్ మరియు నిపుణులైన వైద్య బృందం 24 గంటల పర్యవేక్షణతో, పిల్లవాడు స్థిరంగా కోలుకున్నాడు. క్రమంగా ప్లేట్‌లెట్స్ కౌంట్ మెరుగుపడటంతో వెంటిలేటరీ సపోర్ట్ నిలిపివేయబడింది. ఆ పిల్లవాడు వైద్యపరంగా స్థిరంగా ఉన్నాడు అని నిర్ధారించుకున్న తరువాత హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేయగలిగామని ఈ పరిస్థితి విజయవంతమైన స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాంటేషన్ ఫలితాన్ని సూచిస్తుందని" డాక్టర్. అశోక్ కుమార్ పిళ్ళై తెలియజేసారు. యశోద హాస్పిటల్స్–సోమాజిగూడ, యూనిట్ హెడ్, డాక్టర్. ఎస్. ప్రశాంత్ రెడ్డి, మాట్లాడుతూ.."ఈ కేసు అరుదైన పీడియాట్రిక్ హెమటోలాజికల్ రుగ్మతల నిర్వహణలో ముందస్తు రోగ నిర్ధారణ, సకాలంలో అధునాతన మార్పిడి సౌకర్యాల లభ్యత మరియు సమన్వయంతో కూడిన బహుళ విభాగ సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుందన్నరు. విజయవంతమైన ఫలితం హెమటాలజీ మరియు ట్రాన్స్‌ప్లాంటేషన్ విభాగాలు, పీడియాట్రిక్స్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ విభాగం, నర్సింగ్ మరియు హాస్పిటల్ మేనేజ్‌మెంట్ విభాగాల సమిష్టి ప్రయత్నాలను ప్రతిబింబిస్తుంది. ఇటువంటి కేసులు గతంలో ప్రాణాంతకమైన అనేక బాల్యరక్త రుగ్మతలను ఇప్పుడు ఆధునిక వైద్య సంరక్షణతో నయం చేయవచ్చని, ఈ కేసు ఫలితం ముందస్తు రోగ నిర్ధారణ మరియు తగిన చికిత్స పద్ధతులు సాధారణ ప్రజలలో అవగాహన పెంచడానికి సహాయపడుతాయని", డాక్టర్. ప్రశాంత్ రెడ్డి, తెలిపారు.




इंडियन बैंक Indian Bank
ALLAHABAD

స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ లార్జ్ బ్రాంచ్
5-1-679, సురభి ఆర్కేడ్, బ్యాంక్‌స్ట్రీట్, కోఠి,
హైదరాబాద్-500 001. ఫోన్: 040-24651169
Email: armbhyderabad@indianbank.co.in

**సవరణ**
నెల్లూరులోని ముత్తుకూరు గ్రామం ఉన్న ఆస్తి నంబర్ 2 (ఆస్తి ఐడి నంబర్ ID నం. IDIBSAMHPRIPL1) కు సంబంధించి తేది: శనివారం 31 జనవరి, 2026న "బిజినెస్ స్టాండర్డ్" ఇంగ్లీష్ మరియు "నినాదం" తెలుగు దినపత్రిక (హైదరాబాద్ ఎడిషన్) మరియు "ప్రజాశక్తి" తెలుగు దినపత్రిక (నెల్లూరు ఎడిషన్) పత్రికల్లో ప్రచురించబడిన ఇ-వేలం నోటీసు ప్రకారం తెలియజేయడమేమనగా. పై ఆస్తి నెం. 2 (ఆస్తి ఐడి నంబర్ IDIB-SAMHPRIPL1), నెల్లూరులోని ముత్తుకూరు గ్రామంలోని మెస్సర్స్ ప్రత్యూష రిసోర్సెస్ & ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ వారికి చెందిన ఈ ఆస్తి 2 మార్చి, 2026న నిర్వహించవలసిన ఇ-వేలం బ్యాంక్ వారు ఉపసంహరించుకుంది మరియు ఆ ఆస్తికి సంబంధించిన వేలం రద్దు చేయబడిందని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

తేది: 25.02.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశము: హైదరాబాద్ ఇండియన్ బ్యాంక్, ఎస్ఏఎం బ్రాంచ్, హైదరాబాద్

बैंक ऑफ़ बड़ौदा
బ్యాంక్ ఆఫ్ బరోడా

**అమీర్‌పేట్ బ్రాంచ్**
**షాప్ నెం.6 & 7, మెరిడియన్ ప్లాజా, డోర్ నెం.6, 8/859/1, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.**

**వాహన ఇ-వేలము సంక్షిప్త ప్రకటన**
దిగువ తెలియజేయబడిన రుణగ్రహీతల వైఫల్యము కారణముగా పార్టీలచే అమలు చేయబడిన కుదువ ఒప్పందం క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, దిగువ తెలియజేసిన కుదువపెట్టబడిన మోటార్ వాహనమును బ్యాంక్ వారు తిరిగి పొందడమైనది/ జప్తు చేయడమైనది మరియు వాటిని **"ఏది ఎక్కడ ఏలా ఉన్నది అది అక్కడ అలా మరియు ఏది ఎలా ఉన్నది అది అలా"** ప్రాతిపదికన వేలము వేయబడును.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు మరియు చిరునామా/ రుణ ఖాతా నెంబర్ | బకాయి మొత్తం | వాహనం యొక్క వివరణ | రిజర్వు ధర | బయానా మొత్తం |
|---|---|---|---|---|---|
| 1. | బొడ్డు గోపి, ఇం.నెం.8-3-226 మరియు 226/1/జి 139 మరియు ప్లాట్ నెం.507, శ్రీ సాయి గార్డెన్, మధురానగర్, యూసుఫ్‌గూడ-500045. ఆస్తి ఐడి : BARBBODDUGOPI | మొత్తం బకాయిలు రూ.17,75,917/- (రూపాయలు పదిహేడు లక్షల డెబ్బై ఐదు వేల తొమ్మిది వందల పదిహేడు మాత్రమే) 25.02.2026 నుండి వడ్డీ మరియు దానిపై ఏదైన ఇతర ఛార్జీలు. | Vehicle Type: Motor Car (SEDAN) Vehicle Make & Model: VERNA 1.0 TURBO GDI DCT SX(O) BSVI Fuel: PETROL Reg. No. TS05FP0002 CH.No:MALC041HVNM354882J E. No. G3LCNM674891 Model/Date of Registration: 09/09/2022 Colour: STARRY NIGHT MFG Month/Year: 09/2022 | రూ.6,80,000/- (రూపాయలు ఆరు లక్షల ఎనభై వేలు మాత్రమే) | రూ.68,000/- (రూపాయలు అరవై ఎనిమిది వేలు మాత్రమే) |
| | | | | కనీసం బిడ్డు పెంపుదల మొత్తం రూ. 5,000/- (రూపాయలు ఐదు వేలు మాత్రమే) | |

ఖాతా పేరు : కొత్త ఇంటర్‌మీడియరీ నెం.83260015181869, IFSC కోడ్ BARB0VJAMEE (ఐదవ లెటర్ -సున్న), బ్యాంక్ పేరు మరియు బ్రాంచ్ : బ్యాంక్ ఆఫ్ బరోడా, అమీర్ పేట్ బ్రాంచ్.

ఆన్‌లైన్ విధానం ద్వారా వాహనము వేలము : https://baanknet.com. ఇ-వేలము తేది/ రోజు/ సమయం : 16.03.2026 సోమవారం మ.2.00 గం.ల నుండి సా.5.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేంత వరకు 10 నిమిషాల ఆటో టైం పొడిగింపుతో), బిడ్డు దాఖలుకు ఆఖరి తేది : 16.03.2026న సోమవారం సా.5.00 గం.లలోగా, ఆసక్తి గల కొనుగోలుదారులు/ బిడ్డర్లు తేది : 15.03.2026న లేదా అలోగా ఉ.10.00 గం.ల నుండి సా.4.00 గం.ల సమయంలో వాహనము తనిఖీ చేసుకోగలరు (పార్కింగ్ యార్డు : బ్రైట్ సెక్యూరిటీస్ & మేనేజ్‌మెంట్ సర్వీస్ లిమిటెడ్, ప్లాట్ నెం.480, రోడ్ నెం.5ఎ, గోపాల్ నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, +91 9989894455).

**ఇ-వేలము అమ్మకము యొక్క నియమనిబంధనలు:**
1) ఎటువంటి కారణము తెలపకుండా అందిన అన్ని లేదా కొన్ని ఆఫర్(లు) లేదా బిడ్(లు)లను స్వీకరించవచ్చు/ నిరాకరించుటకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి పూర్తి హక్కులు కలవు. 2) ఎటువంటి కారణము తెలపకుండా ఇ-వేలమును స్వీకరించుట మరియు నిరాకరించుట/ వాయిదా/ రద్దు చేయుటకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి పూర్తి హక్కులు కలవు. 3) అధీకృత అధికారి పరిజ్ఞానం/ తెలిపిన సమాచారం మేరకు వాహనముపై ఎటువంటి తాకట్టు రుణ భారములు లేవు అయినప్పటికి ఔత్సాహిక బిడ్డర్లు వాహనముపై తాకట్టు రుణ భారములు, టైటిల్‌కు సంబంధించి వారంతటా వారే క్షుణ్ణంగా విచారించుకొని & తనిఖీ చేసుకొని & తృప్తి చెందవలెను. **(వివరణాత్మక నియమనిబంధనల కొరకు https://baanknet.com కు రెఫర్ చేయవలెను).** అమ్మకం యొక్క సవివరణమైన నియమనిబంధనల కొరకు కాగోరు బిడ్డర్లు వెబ్‌సైట్ లింక్ : https://www.baanknet.com ను చూడండి / రిఫర్ చేయండి మరియు సంప్రదించు వ్యక్తి **భీమ్లారావు (బ్రాంచ్ హెడ్)** మొబైల్ నెం.918367788231.

తేది: 25.02.2026, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

## పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

• పట్టణ సీఐ వెంకటయ్య

**సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 25 (నినాదం):** సూర్యాపేట, పట్టణం కొత్తగూడెం కాలనీ ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు బుధవారం సూర్యాపేట పట్టణ సిఐ వెంకటయ్య , పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తో కలిసి మసీదును సందర్శించి వారితో నమాజులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి రోడ్డు భద్రత పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సూర్యాపేట పట్టణం భిన్న సంస్కృతులకు నిలయమని ప్రశాంత వాతావరణంలో, ప్రతి ఒక్కరూ పండుగ జరుపుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.




HDB FINANCIAL SERVICES
**హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-380009.
బ్రాంచ్ చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం. 1-8-616 ,1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016

**డిమాండ్ నోటీసు**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(13)తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు

మీరు, దిగువ తెలిపిన రుణగ్రహీత/తనఖాదారు అయిన మీకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మీ పై కంపెనీ చట్టపరమైన చర్యలను ప్రారంభించినదని తెలియజేస్తూ సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మీకు నోటీసును రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపగా రుణగ్రహీతలైన మీకు అందజేయబడకుండా తిరిగివచ్చినవి. అందువలన మీరు నోటీసును తీసుకుని ఈ ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోగా** సదరు ఖాతా పై తెలిపిన చెల్లించవలసిన రుణ బకాయి మొత్తమును వర్తించు వడ్డీతో సహా తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనచో కంపెనీకి రావలసిన వడ్డీ మరియు ఖర్చులతో సహా బకాయి మొత్తం రాబట్టుకొనుటకు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద తమకు గల పూర్తి హక్కులు వినియోగించుకొని క్రింద తెలిపిన సెక్యూరిటీలపై తగు విధముగా వ్యవహరించుటకు మీ పై ముందుకుసాగెదము. కంపెనీకి లభించు ఏదేని ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మీకు నోటీసు అందజేయడమైనదని ప్రత్యేకంగా తెలియజేయాలసిన అవసరం లేదు.

| క్ర. సం | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు పేరు | రుణ ఖాతా నెంలు. | ఎన్‌పిఏ తేది & డిమాండ్ నోటీసు తేది | తేది నాటికి బకాయి మొత్తం రూ. |
|---|---|---|---|---|
| 1 | 1) విష్ణు ఫుడ్స్ ప్రోడక్ట్స్, ఇంటి నెం. 19-2-GOO1, సర్వే నెం. 278, అల్లిపురం రోడ్, కొత్తగూడెం, ఖమ్మం-507001, తెలంగాణ. **మరియు ఇంకా ఇక్కడ కూడా:** ఇంటి నెం. 5-7-200/11/30, 220.00 చ॥గ॥లు (లేదా) 183.94 చ॥మీ॥ల విస్తీర్ణము, ప్లాట్ నెం. 30, పాకబండలోని సర్వే నంబరు, ఖమ్మం - 507001. **2) బుర్లె పద్మావతి, 3) బుర్ల విష్ణు, 4) పోల మానస,** ఇంటి నెం. 5-7-200/11/30, పాకబండ బజార్, ఖమ్మం - 507001, తెలంగాణ. | 31713095 | ఎన్‌పిఏ తేది: 02-02-2026 డిమాండ్ నోటీసు తేది: 16-02-2026 | తేది: 11-02-2026 నాటికి రూ. 88,71,885.3 మరియు ఒప్పంద రేటు ప్రకారం రుణం తీరే వరకు భవిష్య వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయం మరియు చార్జీలు మొ॥గు॥. |

**సెక్యూరిటీల యొక్క షెడ్యూల్-1:** ఖమ్మం జిల్లా మరియు టౌన్, పాకబండ బజారు వద్ద పాకబండ సర్వే నెంలు. 142 & 142/ఎ లలో 220.00 చ॥గ॥లు (లేదా) 183.94 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 30లోని నివాస ఇంటి నెం. 5-7-200/11/30 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 41, **పడమర:** 30 అడుగుల వెడల్పు ప్రతిపాదిత రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 29, **దక్షిణం:** ప్లాట్ నెం. 31.

తేది: 26-02-2026, ప్రదేశం: ఖమ్మం సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

# జిల్లాలో సైక్లింగ్ క్రీడను బలోపేతం చేస్తాం

**అధ్యక్ష, కార్యదర్శుల కృపాకర్ రెడ్డి, భూలోక విజయ్ కాంత్ రావ్**



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం) :** జిల్లాలో సైక్లింగ్ క్రీడను బలోపేతం చేస్తామని నూతన అధ్యక్ష, కార్యదర్శుల కృపాకర్ రెడ్డి, భూలోక విజయ్ కాంత్ రావ్ లు అన్నారు. జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రిటర్నింగ్ ఎన్నికల అధికారిగా శరత్ చంద్ర ,తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అబ్జర్వర్ గా సురభి వేణుగోపాల్, జిల్లా ఒలంపిక్ సంఘం అబ్జర్వర్ గా బొబ్బిలి నరసయ్య, జిల్లా క్రీడా అధికార సంస్థ అబ్జర్వర్ గా మీసాల ప్రశాంత్, వారి ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి శరత్ చంద్ర మాట్లాడుతూ తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ నియమ నిబంధనల ప్రకారం ఎన్నికల్లో నిర్వహించామన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్క పోస్ట్ కి ఒక్కటే నామినేషన్ రావడం పట్ల అందరినీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ,కార్యదర్శుల కృపాకర్ రెడ్డి, భూలోక విజయ్ కాంత్ రావ్,ట్రెజరర్ సురేందర్, వైస్ ప్రెసిడెంట్ లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యవర్గం 2026 -2030 వరకు కొనసాగుతుందని తెలిపారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కృపాకర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కూడా రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు మన జిల్లాలో ఆతిథ్యం ఇచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నికైన విజయ్ కాంత్ రావ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యాక్టివ్ గా పని చేస్తూ అన్ని విధాలుగా సహకరించాలన్నారు. మా నాన్నగారి ఆశయం మేరకు సైక్లింగ్ క్రీడను బలోపేతం చేయాలని ముందుకు వచ్చానని తెలిపారు. ఎంత ఇబ్బంది ఎదురైనా గానీ ఈ క్రీడను నమ్ముకుని ఉన్న క్రీడాకారులకు సేవ చేయాలని ముందుకు వచ్చినట్లు తెలిపారు. గతంలో మీ సహకారం మరువలేనిది రానున్న రోజుల్లో కూడా అదేవిధంగా రెట్టింపు సహకారాలు అందించాలని కోరుతున్నట్లు తెలిపారు. జిల్లాలో సైక్లింగ్ క్రీడ అభివృద్ధి కోసం మూడు డివిజన్లు నిజామాబాద్ ,ఆర్మూర్, బోధన్‌లకు ఇన్చార్జిలను ఏర్పాటు చేశారు.

HDB FINANCIAL SERVICES
**హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-380009.
బ్రాంచ్ చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం. 1-8-616 ,1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016

**డిమాండ్ నోటీసు**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(13)తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు

మీరు, దిగువ తెలిపిన రుణగ్రహీత/తనఖాదారు అయిన మీకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మీ పై కంపెనీ చట్టపరమైన చర్యలను ప్రారంభించినదని తెలియజేస్తూ సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మీకు నోటీసును రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపగా రుణగ్రహీతలైన మీకు అందజేయబడకుండా తిరిగివచ్చినవి. అందువలన మీరు నోటీసును తీసుకుని ఈ ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోగా** సదరు ఖాతా పై తెలిపిన చెల్లించవలసిన రుణ బకాయి మొత్తమును వర్తించు వడ్డీతో సహా తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనచో కంపెనీకి రావలసిన వడ్డీ మరియు ఖర్చులతో సహా బకాయి మొత్తం రాబట్టుకొనుటకు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద తమకు గల పూర్తి హక్కులు వినియోగించుకొని క్రింద తెలిపిన సెక్యూరిటీలపై తగు విధముగా వ్యవహరించుటకు మీ పై ముందుకుసాగెదము. కంపెనీకి లభించు ఏదేని ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మీకు నోటీసు అందజేయడమైనదని ప్రత్యేకంగా తెలియజేయాలసిన అవసరం లేదు.

| క్ర. సం | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు పేరు | రుణ ఖాతా నెంలు. | ఎన్‌పిఏ తేది & డిమాండ్ నోటీసు తేది | తేది నాటికి బకాయి మొత్తం రూ. |
|---|---|---|---|---|
| 1 | 1) సహస్ర బైక్ సర్వీస్ పాయింట్, 12-126, ప్లాట్ నెం. 126/సి, పి & టి కాలనీ, మేడిపల్లి, ఉప్పల్ హైదరాబాద్-500098, తెలంగాణ. **మరియు ఇంకా ఇక్కడ కూడా:** ఎఫ్.నెం. జి-2 (ఇంటి నెం. 6-116/1/జి2), గ్రౌండ్ ఫ్లోర్, శ్రీనివాస్ నిలయం, ఎబిడిజి 20 చ॥గ॥ల అవిభాజ్యవాటా, సర్వే నెం. 77/ఎ & 78/ఎ, పీర్జాదిగూడ గ్రామం & మున్సిపాలిటీ, మేడ్చల్, హైదరాబాద్-500098. **2) టి. సుజాత, 3) తుర్పాటి అనిల్ కుమార్,** ఫ్లాట్ నెం. జి-2, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీనివాస్ నిలయం, శంకర్ నగర్, పీర్జాదిగూడ, హైదరాబాద్-500098, తెలంగాణ. | 61326702 | ఎన్‌పిఏ తేది: 02-02-2026 డిమాండ్ నోటీసు తేది: 16-02-2026 | తేది: 11-02-2026 నాటికి రూ. 42,06,973.73 మరియు ఒప్పంద రేటు ప్రకారం రుణం తీరే వరకు భవిష్య వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయం మరియు చార్జీలు మొ॥గు॥. |

**సెక్యూరిటీల యొక్క షెడ్యూల్-1:** తెలంగాణ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం॥, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మరియు గ్రా॥ వద్ద సర్వే నెంలు. 77/ఎ & 78/ఎ లలో ఖాళీ ప్లాట్ పై నిర్మించబడిన 924 చ॥గ॥లలో 30 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన 100 చ॥అ॥ల (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ ఏరియా కలుపుకొని) బిల్టప్ ఏరియాతో "శ్రీనివాస నిలయం" అను కాంప్లెక్స్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న నివాస ఫ్లాట్ నెం. జి-2 (ఇంటి నెం. 6-116/1/జి2), (పిటిఐఎన్ నెం. 1198017980) యావదాస్తి. **మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం:** రజియా బేగం యొక్క భూమి, **దక్షిణం:** కోటమ్మ యొక్క భూమి, **తూర్పు:** 20' వెడల్పు రోడ్డు, **పడమర:** జె. కృష్ణ కుమారి యొక్క భూమి. **ఫ్లాట్ నెం. జి-2 సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఫ్లాట్ నెం. జి-1, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** కారిడార్.

తేది: 26-02-2026, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

# సమస్యల నిలయం.. శ్రీరాంపూర్ బస్టాండ్




**మంచిర్యాల, ఫిబ్రవరి 25(నినాదం):** నిత్యం రద్దీగా ఉండే శ్రీరాంపూర్ బస్టాండ్ సమస్యల నిలయంగా మారింది. జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉండటంతో ప్రభుత్వ కార్యాలయాలు, విద్య, వాణిజ్య కార్యాలయాలకు నిత్యం అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో అసౌకర్యాల మధ్యనే రాకపోకలు సాగిస్తున్నారు. కనీస వసతులు కరువై అధ్వాన్నంగా తయారైంది. ఆర్టీసీ బస్టాండులో అపరిశుభ్రత తాండవిస్తోంది. బస్టాండులో చెత్తా, చెదారం ఉంది. ఈగలతో దుర్వాసన రావడంతో ప్రయాణికులు జంకుతున్నారు. ప్రాంగణం'దుర్గంధంగా ఉండటంతో ప్రాయణికులు ముక్కు మూసుకుని నిరీక్షిస్తున్నారు. బస్టాండ్ లో కనీసం కూర్చోవడానికి సైతం కుర్చీలు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో బస్సుల కోసం రోడ్లపైనే ఎదురుచాడాల్సిన దుస్థితి నెలకొంది. వేసవి కాలంలో తాగునీరు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికులకు దాహమేస్తే డబ్బులు వెచ్చించి మంచినీరు కొనాల్సిందే. మరుగుదొడ్లకు వెళ్లాలన్నా డబ్బులు చెల్లించాల్సిందే. ఆర్టీసీ అధికారులు ప్రయాణ ప్రాంగణంలో వసతులు కల్పించడంలో విఫలం అవుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆర్టీసీ అధికారులు ఆదాయము కోసం చూపుతున్న దృష్టి ప్రయాణికులపై చూపడం లేదని ప్రాయాణికులు వాపోతున్నారు. ప్రతినిత్యం వందలాది మంది రాకపోకలు సాగించే ప్రయాణికులకు ప్రయాణ ప్రాంగణం అసౌకర్యాలకు నిలయంగా మారింది. ఇప్పటికైన స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు చొరవ తీసుకొని ఆర్టీసీ అధికారులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

**వెలగని హైమాస్ట్ దీపాలు..**
శ్రీరాంపూర్ బస్టాండ్ వద్ద ఉన్న హైమాస్ట్ దీపాలు వెలగడం లేదు. కొంత కాలంగా మరమ్మతులకు గురైన పట్టించుకునే వారు లేరు. ఇప్పటికైన అధికారులు స్పందించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**బస్టాండ్‌ను ఆధునీకరించాలి..**
అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని శ్రీరాంపూర్ బస్టాండ్ ను విస్తరించి ఆధునికరించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజా రవాణా పెరిగిన బస్టాండులో వసతులు మాత్రం అంతంత మాత్రమే ఉన్నాయి. ప్రయాణికుల సౌకర్యవంతంగా ఉండేలా బస్టాండును తీర్చిదిద్దాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అపెక్స్ ఫౌండేషన్ టాపర్స్‌గా ప్రయాగ్ స్కూల్ విద్యార్థులు




**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 25( నినాదం):** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ చౌరస్తాలో ఉన్న ప్రయాగ్ స్కూల్ విద్యార్థులు అపెక్స్ ఫౌండేషన్ వారు హైదరాబాద్ నిర్వహించిన ఐఐటి జేఈఈ పరీక్షల్లో సత్తా చాటారు. వడ్డేపల్లి మున్సిపాలిటీలోని మూడో వార్డు కౌన్సిలర్ సి వి రామన్ కుమారుడు ప్రయాగ్ స్కూల్లో 7వ తరగతి చదువుతున్న వి.తనిష్ స్టేట్ 1 ర్యాంక్ సాధించాగా, ప్రవేట్ సర్వేయర్ నాగేష్ కూతురు ప్రయాగ్ స్కూల్లో 4వ తరగతి చదువుతున్న కె. యస్విత స్టేట్ 3వ ర్యాంక్ వచ్చింది. ఈ విషయమై ప్రయాగ్ స్కూల్ యాజమాన్యం విద్యార్థులను అభినందించారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు స్టేట్ లెవెల్లో ర్యాంకులు సాధించినందుకు హర్షం వ్యక్తం చేశారు.

## శంషాబాద్ పీహెచ్‌సీని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయండి

**మంత్రి దామోదర రాజనర్సింహకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విజ్ఞప్తి**



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 25 (నినాదం):** శంషాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయండి అని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సచివాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను మర్యాదపూర్వకంగా కలిసామన్నారు. శంషాబాద్ డివిజన్ పరిధిలోని ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఇక్కడ ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం సమర్పించారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మంత్రికి వివరించారు. ప్రస్తుతం ఉన్న పిహెచ్ సి కి పరిమిత సదుపాయాలతో ఉన్నందున, స్థానిక ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, దీనిని మారుస్తే పేద ప్రజలకు మెరుగైన వైద్యం చేరువవుతుందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే విజ్ఞప్తిపై మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు. ఈ ప్రతిపాదనను పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన నిధులు మంజూరు చేసేందుకు ఆసుపత్రి స్థాయిని పెంచేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# సైబరాబాద్‌లో ప్రజా పోలీసింగ్

**ఇంటర్ పరీక్షలకు సైబరాబాద్ పోలీసుల పటిష్ట బందోబస్తు**


**ప్రత్యేక పోలీస్ బృందాలతో విద్యార్థులకు సహకారం**




**రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 25 (నినాదం) :** ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పరీక్షల నిర్వహణకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవసరమైన సాయం అందిస్తున్నారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 11 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ప్రతి కేంద్రం వద్ద పోలీస్ సిబ్బందిని నియమించి భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆలస్యంగా వచ్చిన విద్యార్థులు లేదా తప్పుడు అడ్రస్‌తో వేరే కేంద్రానికి చేరుకున్న వారిని వెంటనే గుర్తించి, పోలీస్ వాహనాల ద్వారా సంబంధిత పరీక్షా కేంద్రాలకు చేర్చారు. ఇప్పటివరకు దాదాపు నలుగురు విద్యార్థులను సైబరాబాద్ పోలీసులు సరైన పరీక్షా కేంద్రాలకు చేర్చారు. పరీక్షల బందోబస్తును పరిశీలించేందుకు కుత్బుల్లాపూర్ ఏసీపీ బాల గంగిరెడ్డి కేంద్రాలను సందర్శించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన భద్రతతో పాటు సహాయక చర్యలు కొనసాగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఇంటర్ పరీక్షల సందర్భంగా పేట్‌బషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ విజయ్ వర్ధన్ బందోబస్తు సిబ్బందిని సమీక్షించి, పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పోలీసుల తక్షణ సాయానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠ

**భక్తులతో జనసంద్రమైన వెంకటగిరి దేవాలయం**



**ఖమ్మం ప్రతినిధి,ఫిబ్రవరి 25:(నినాదం):** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటగిరి 13వ వార్డు ప్రాంతంలో నిర్మించిన నూతన దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల సమక్షంలో వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య దేవతామూర్తుల ప్రతిష్ట వైభవంగా జరిగింది.ప్రధాన ఆలయంలో గోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కొలువుదీరగా, ఉప ఆలయాల్లో శ్రీ గణపతి, షిరిడి సాయిబాబా విగ్రహాలను ప్రతిష్ఠించారు. శివాలయ ప్రాంగణంలో శివలింగం, నందీశ్వరుని ప్రతిష్ట ప్రత్యేకంగా నిర్వహించారు.ఉదయం పుణ్యా హవచనం, గణపతి హోమం, కలశస్థాపన వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంత రం ప్రధాన విగ్రహ ప్రతిష్ఠలను సంప్రదాయబద్ధంగా పూర్తి చేశారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠను విశేష శ్రద్ధతో నిర్వహించారు.ఈ మహోత్సవానికి పరిసర ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు హాజరై ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదా లను స్వీకరించారు. దేవాలయ కమిటీ సభ్యులు సమిష్టి కృషితో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్నప్రసాదం ఏర్పాట్లు చేసి ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతి నిధులు, ప్రముఖులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ హరినాథ్ బాబు మూడు రోజులపాటు కార్యక్రమంలో పాల్గొని కమిటీకి అండగా నిలిచారు. వార్డు కౌన్సిలర్లు బైరు కోటేశ్వరరావు, కందుకూరి శేషమ్మ, వెంకటనారాయణతో పాటు గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు బైరు హరినాథ్ బాబు, బండారి ఉదయ్ కుమార్, దగ్గుల అంజిరెడ్డి, బండారి వెంకటరామయ్య, ఉరిమెళ్ళ వెంకటేశ్వర్లు, బండ్ల లింగా చారి, తమ్మి పిచ్చయ్య చారి, రాయల శ్రీనివాసరావు, కల్లూరి ఉపేంద్ర చారి, బండ్ల వెంకటాచారి, పేర బోయిన శ్రీనివాసరావు, ఉరిమెళ్ళ లక్ష్మణ చారి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఆధ్యాత్మికవాతావరణంలో జరిగిన ఈ మహోత్సవం భక్తుల నమ్మకాన్ని మరింత బలపరిచింది.

# ఎస్సీ, ఎస్టీలపై దాడులను సహించం

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం):** బుధవారం కలెక్టరేట్లో నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర బాధితులను ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులు శంకర్ పరామర్శించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా సంబంధిత అధికారులపై తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సీ, ఎస్టీలపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ హెచ్చరించారు. నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ లోని స్టేట్ చాంబర్లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఇతర పోలీస్ అధికారులతో కలిసి ఘటనకు సంబంధించిన పూర్వాపరాలు, కేసు నమోదు ప్రక్రియ, బాధ్యులపై తీసుకుంటున్న చర్యలు, బాధితులకు అందిస్తున్న వైద్య సహాయం వంటి అంశాలపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. చిన్నారి తల్లిదండ్రులు గణేష్, మౌనిక కుటుంబ సభ్యులతో ఘటన పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అన్ని విధాలుగా హామీ ఉంటామని, నిందితులకు కఠిన శిక్షలు అమలు జరిగే వరకు ఎస్సీ ఎస్టీ కమిషన్ బాధ్యతల పక్షాన నిలుస్తుందని, బాధితులకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, అలాగే దర్యాప్తును వేగవంతం చేసి, బాధితులకు పూర్తి స్థాయిలో



న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ.. Act, 1989 చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. బాధితులకు తక్షణ న్యాయం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని సూచించారు. సమాజంలో సమానత్వం, భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని, ఎస్సీ, ఎస్టీల హక్కులను రక్షించడంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. కుమ్మెర ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ తో మాట్లాడి బాధ్యతలకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, కుమ్మెర కేసును త్వరగా పరిష్కరించేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి, బాధ్యతలకు సత్వర న్యాయం అందించే దిశగా ఎస్సీ ఎస్టీ కమిషన్ కృషి చేస్తుందని ఆయన తెలిపారు. కుమ్మెర బాధితులకు తక్షణ ఖర్చుల నిమిత్తం గణేష్, మౌనికలకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అలాగే వచ్చే మూడు నెలల పాటు వారికి నిత్యవసర సరుకులు నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. నిందితులపై హత్య కేసుతో పాటు ఎస్సీ ఎస్టీ కేసు బుక్ చేయాలని జిల్లా ఎస్పీకి సూచించారు. బాధ్యులు కుమ్మర గ్రామంలో వెళ్లడానికి ప్రాణహాని ఉంటుందని వారు భయంతో ఉన్నారని, నాగర్ కర్నూల్ లోని డబల్ బెడ్ రూమ్ ఏర్పాటు చేసి గణేష్ కు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. పోలీసులు పోలీస్ స్టేషన్‌కు ఏదైనా సమస్యపై వచ్చే ఎస్సీ, ఎస్టీ బాధితులకు పూర్తిస్థాయి రక్షణ కల్పిస్తూ, వారికి సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, వారి ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో స్వీకరించి, ఆలస్యం లేకుండా కేసులు నమోదు చేసి, చట్టపరమైన విధానాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.

అలాగే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారికి భద్రతాభావం కల్పించడం పోలీసుల ముఖ్య బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ, పోలీస్ శాఖల అధికారులు వివిధ సంఘాల కుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూదాన్ భూములపై చర్యలు పూర్తిగా చట్టబద్ధం

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### రూ.250 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తి రక్షణ



**ఖమ్మం ప్రతినిధి , ఫిబ్రవరి 25 (నినాదం):** వెలుగుమట్ల గ్రామ సర్వే నం. 147, 148, 149 లోని భూదాన్ భూము లపై జిల్లా యంత్రాంగం చేపట్టిన కూల్చివేతలు, స్వాధీనం చర్యలు పూర్తిగా చట్టబద్ధమైన వని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధ వారం ఒక ప్రకటనలోతెలిపారు. 31 ఎకరాల 7 గుంటల భూదాన్ భూమి ఆక్రమణలో ఉండగా, సంబంధిత భూమి మొత్తం విలువ సుమారు 250 కోట్లకు పైగా ఉంటుందని, భూదాన్ బోర్డు భూమిని సిసిఎల్ఏ, హై కోర్ట్ ఆదేశాల మేరకు ప్రభుత్వం స్వాధీనంలోకి తీసుకోవడం ద్వారా భారీ స్థాయిలో ఆస్తిని రక్షించగ లిగామని కలెక్టర్ తెలిపారు ఫిబ్రవరి 24 నాడు నిర్వహించిన కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, కోర్టు దానిని తిరస్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. స్వాధీనం చేసు కున్న భూమిని భవిష్యత్ ప్రజా అవసరాలకు ఉపయోగిస్తామని, ఇం డ్లు కోల్పోయిన వారిలో అర్హులైన స్థానిక పేదలకు ప్రభుత్వం తగు విధంగా న్యాయం చేయడానికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

### నారాయణ పాఠశాలలో ఘనంగా ఎస్ఎల్‌సీ 2 కార్యక్రమం



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల నారాయణ పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్-2 (ఎస్ ఎల్ సీ )కార్యక్రమం బుధవారం విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థులు తమ విద్యా పురోగతి, ప్రతిభలు, సాధనలను తల్లిదండ్రుల సక్రియ పాల్గొనికతో ఆత్మవిశ్వాసంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం శివాజీ పటేల్ , గౌరవ అతిథిగా ఆర్ అండ్ డి హెడ్ ప్రమీల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో బాధ్యతాభావం, స్వీయ మూల్యాంకనాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చందన, వైస్ ప్రిన్సిపల్స్ తేజస్విని, తిరుమల, అలాగే సిబ్బంది సమగ్ర సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగిందన్నారు.

# ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత





### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ఫుట్‌పాత్‌లు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### ఫుట్ పాత్ పనులను, టైల్స్ డిజైన్ అకృతులను పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి , ఫిబ్రవరి 25: (నినాదం):** ప్రజా భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, నగరంలో ఆధునిక మౌలిక వసతులతో పాటు ప్రజలకు నడకలో సౌకర్యం, భద్రత కల్పించే విధంగా ఫుట్ పాత్ ల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీలు చేశారు. నగరంలోని 2వ డివిజన్ బల్లేపల్లి పరిసర ప్రాంతం లో నిర్మిస్తున్న ఫుట్ పాత్ పను లను, టైల్స్ డిజైన్ అకృతులను కలెక్టర్ పరిశీలించారు. ఫుట్‌పాత్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఫుట్‌పాత్‌లు ప్రజలకు సౌకర్యవంతంగా, భద్రతతో ఉండేలా నిర్మించాలని, చిన్న పిల్లలు, వికలాంగులు, వృద్ధులు సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా నడిచే విధంగా పనులు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లా డుతూ నగరంలో ముఖ్యమైన ప్రాంతాలలో ఫుట్‌పాత్‌ల నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఫుట్‌పాత్‌ల నడక ద్వారా ప్రజల రోడ్డు భద్రతకు, ఆరోగ్యానికి అత్యంత కీలకమని అన్నారు. విద్యార్థులు, ప్రజలు నడుచుకుంటూ వెళ్లే పరిస్థితులు, పిల్లలు, వృద్ధులు, వికలాంగులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫుట్‌పాత్‌లు అత్యంత నాణ్యతతో, సౌకర్యవంతంగా నిర్మించాల్సిన అవసరం ఉంద న్నారు. ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా పనులు జరగాలని అధికారులను ఆదేశించారు. నగరంలో తొలిసారిగా వినూత్నంగా టైల్స్ తో ఫుట్‌పా త్‌లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మంచి అకృతితో ఉపయోగించడం వలన ఆకర్షణీయంగా ఉండటమే కాకుండా వర్షం, ఎండ వంటి వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా, దీర్ఘకాలికంగా నిలిచి ఉండేవిధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దివ్యాంగులు, వృద్ధులు సులభంగా నడిచేలా స్లోప్‌లు, ఎడ్జ్‌లు సరిగ్గా రూపకల్పన చేయాలని, ప్రజలకు వెలుతురు వలన ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా, రాత్రి వేళ అసౌకర్యం లేకుండా లైటింగ్ పోల్స్ ఏర్పాటు చేయాలన్నారు. నగరం అంతా ఒకే విధమైన డిజైన్‌తో గ్రానైట్ ఫుట్‌పాత్‌లు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. నగరంలో ఫుట్‌పాత్‌ల అభివృద్ధి వల్ల ప్రజలు నడక వైపు మొగ్గు చూపుతారని, దీని ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని కలెక్టర్ తెలిపారు. జరుగుతున్న నిర్మాణ అభివృద్ధి పనుల అమలులో ఎక్కడా నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా పూర్తి బాధ్యతతో పర్యవేక్షణ చేస్తూ పనులు పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మల్లీదు వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలా ల్, మునిసిపల్ కార్పొరేషన్ సహాయ కమీషనర్ అనిల్ కుమా ర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు



**అల్వాల్, ఫిబ్రవరి 25 (నినాదం):** తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్గా రెండోసారి కే శ్రీనివాస్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు టియూడబ్ల్యూజే - ఐజేయు మేడ్చల్ జిల్లా తరపున రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజ్, జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్రాంరెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి వరకాల యాదగిరి, హెచ్ యుజె అధ్యక్షుడు శిగా శంకర్ లు ఆయనను కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు.

## విజయవంతమైన కంటిచికిత్స శిబిరం..

### కంటి శిబిరంలో 78 మందికి పరీక్షలు,34 మందికి కంటి ఆపరేషన్లు

### అప్తలామిక్ అధికారి కొట్ర బాలాజీ..




**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం) :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా బుధవారంనాడు పాత కలెక్టరేట్ భవనం 102 గది లో నిర్వహించిన కంటి చికిత్స శిబిరం విజయవంతమైనట్లు నాగర్ కర్నూల్ ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ తెలిపారు. ఈ శిబిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 78 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో అర్హులైన క్యాటరాక్ట్ పొరగల 34 మందిని గుర్తించి ప్రత్యేక అంబులెన్స్‌లో లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రికి పంపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది వై. శ్రీనివాసులు, సుకుమార్ రెడ్డి,నరసింహ,చెన్నకేశవులు, ప్రకాష్,సురేష్,ఎన్.వెంకటేశ్వర చారి,సురేష్ చారి,కళ్యాణ్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### కోన సముందర్ పాఠశాల విద్యార్థులకు అభినందన సభ



**ఆర్మూర్, ఫిబ్రవరి 25(నినాదం):** తీర్మన్పల్లిలో జరిగిన సీఎం కప్పు లో భాగంగా నెట్ బల్ క్రీడాలో బాలికల విభాగంలో కోన సముందర్ పాఠశాల విద్యార్థులు జిల్లాలో ద్వితీయ స్థానం సాధించడం జరిగింది. అలాగే పీ.ఎం. శ్రీపాఠశాలలో జరిగిన నిజామాబాద్ జిల్లాలోని డి. ఎస్. ఏ. మైదానంలో జరిగిన కబ్బడి విభాగంలో ద్వితీయ స్థానం సాధించడం జరిగింది. గెలుపొందిన క్రీడాకా రులను కమ్మర్పల్లి మండల విద్యాధికారి ఎన్ . ఆంధ్రయ్య గారు గెలుపొందిన విద్యార్థి క్రీడాకారులను, ఇంతటి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు బి. రమేష్ గౌడ్ ని అభినందించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్రి మధుపాల్, గెజిటెడ్ బషీరాబాద్ ప్రధానోపాధ్యాయులు కె. గంగాధర్, హాసకో త్తూర్ కృష్ణ కుమార్ , చౌట్పల్లి బంతిలాల్, కోన ససముందర్ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం, గెలుపొందిన క్రీడాకారులను అభినందించడం జరిగింది.

## విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ



**ఆర్మూర్, ఫిబ్రవరి 25-( నినాదం):** బాల్కొండ నియోజకవర్గం లోని మండల కేంద్రమైన బాల్కొండ మండలంలోని వన్నెల్( బి) గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యా అభ్యసిస్తున్న విద్యార్థులకు పాలకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గున్నాల వెంకటేష్ గౌడ్, చిట్టాపూర్ సర్పంచ్ సాట్ల ప్రవీణ్ తమ సొంత ఖర్చులతో బుధవారం రోజున విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్య భవిష్యత్తుకు పునాది అని, చదువుతోపాటు సమాజం పట్ల బాధ్యత కలిగి ఉన్నత పౌరులుగా ఎదగాలని వారు కోరారు. పదో తరగతి పరీక్షలు రాయబోతున్న ప్రతి విద్యార్థి, పరీక్షలు రాసి, ఉత్తీర్ణత సాధించాలని వారు మనస్ఫూర్తిగా కోరారు. పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ చాటి అటు పాఠశాలకు, గ్రామానికి, మండలానికి, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్, ఉపాధ్యాయ బృందం రాజు, సంతోష్ రెడ్డి, రాజేష్, తౌట్ అరవింద్, రమేష్, ఉపాధ్యాయుల బృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్





**గద్వాల ప్రతినిధి, ఫిబ్రవరి 25( నినాదం):** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని జ్ఞాన ప్రభ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని బుధవారం జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఆకస్మిక తనిఖీ చేశారు. నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం అయిన దృష్ట్యా కళాశాలలో ఇంటర్ పరీక్షలు నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షకు విద్యార్థుల హాజరు వివరాలు, నిఘా కెమెరాల ఏర్పాటు మరియు వాటి పనితీరు, సిట్టింగ్ ఏర్పాట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ తదితర అంశాలపై పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మరియు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు,ఇన్విజిలేటర్లు మరియు ఇతర సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు కళాశాల ప్రాంగణంలోకి తీసుకురాకుండా ఖచ్చితమైన నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి ప్రవేశించే ప్రతి ఒక్కరిపై ప్రవేశ ద్వారం వద్దనే కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాల నిఘా నడుమ పరీక్షలు నిబంధనలకు అనుగుణంగా జరగాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఉండాలన్నారు. మాల్ ప్రాక్టీసులను పూర్తిగా నివారించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది పరీక్షలు ముగిసే వరకు అందుబాటులోనే ఉండాలన్నారు. ప్రశ్నాపత్రాలు, పరీక్ష అనంతరం జవాబు పత్రాలు సహా అన్ని గోప్యమైన (కాన్ఫిడెన్షియల్) పత్రాలను నిబంధనల ప్రకారం భద్రతా ప్రమాణాలు పాటిస్తూ సురక్షితంగా రవాణా చేయాలని ఆదేశించారు. అనంతరం పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు పరీక్షా కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా తగిన మౌలిక సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని పరీక్షల సిబ్బంధికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు,డిఎస్పీ మొగలయ్య,పరీక్ష కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

### • కలెక్టర్ సంతోష్



**గద్వాల ప్రతినిధి, ఫిబ్రవరి 25(నినాదం):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేసి పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాల యంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్ని మండలాల తహాసీల్దార్లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, భూ భారతి దరఖాస్తులు, రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ల జారీ తదితర అంశాల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఎలాంటి తప్పిదాలు లేకుండా మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో సమర్థంగా అమలు చేయాలన్నారు. 2025 తాజా ఓటరు జాబితాలోని పేర్లను 2002 ఓటరు జాబితాతో సరిపోల్చి మ్యాపింగ్ చేయాలన్నారు. ఓటర్ మ్యాపింగ్ వేగవంతం చేసి పురోగతి సాధించాలని ఆదేశించారు. తక్కువ పురోగతి ఉన్న బీఎల్ఎలు, సూపర్వైజర్లతో చర్చించి సమస్యను అధిగమించి వెంటనే పూర్తి చేయాలన్నారు. సవరణలో భాగంగా ఏవైనా పేర్ల తొలగింపులు లేదా చేర్పులు ఉంటే వాటిని పూర్తి స్థాయి పరిశీలన అనంతరం మాత్రమే నమోదు చేయాలని అన్నారు. భూభారతి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గద్వాల్, గట్టు మండలాల్లో ఎక్కువ దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నవని అట్టి వాటిని ప్రాధాన్యతతో తక్షణమే పూర్తి చేయాలని సంబధిత తహసీల్దార్లకు ఆదేశించారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని, స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేషన్ లాగిన్ సమయానికి అవ్వాలని సూచించారు. కుల,ఆదాయ,ఎఫ్ లైన్ పిటిషన్స్ తదితర ధ్రువీకరణ పత్రాల దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్ లో ఆర్డీఓ శ్రీనివాస రావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,అన్ని మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మెర ఘటనపై కవుల కన్నీటి ప్రకటన




**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 25 (నినాదం):** 'పశువులు సిగ్గుపడేలా కాళ్లతో తన్ని పసికూనతోపాటు రాజ్యాంగాన్ని ఖననం చేసినారు కదా"... అని కుమ్మెర ఘటనపై బహుజన ఉద్యమ కవి,తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు." బుధవారం సాయంత్రం నాగర్ కర్నూల్ అంబేద్కర్ సెంటర్ లో కుమ్మెర బాధితుల దీక్షా శిభిరంలో రెండునెలల బిడ్డను కోల్పోయి బాధితురాలైన తల్లి మౌనికను జూలూరు గౌరీశంకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వసత్తాక గణతంత్ర కులాతీత మతాతీత జన రాజ్యాంగమా ఈ ప్రవేశిక ఆ పాపతో పాటు పంపించేయ్ అని తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. మానవత్వానికి మానని గాయం చేసిన కుమ్మెర లాంటి ఘటనలు తిరిగి పునరావృతం కాకూడదని కలత చెంది కన్నీళ్ళతోనే రాస్తున్నామని పేర్కొన్నారు. వేయి పడగలు విప్పి పగతో బుస కొట్టే ఆదిపత్య కొమ్ములను విరిచేందుకు "వెనుకబడిన కులాలు -వెంటాడే కలాలై " పదునెక్కుతాయని, బడుగుల యుద్ధకావ్యాలను ఆవిష్కరిస్తాయని కవితాత్మకంగా జూలూరు పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ బడుగుల బిడ్డల పొలిటి శవాల డిక్లరేషన్ గా మారిందని ధ్వజమెత్తారు. గంగా జమునా తెహజీబ్ సంస్కృతిని కాపాడెందుకు,ఆధిపత్య పెత్తందారు తనాలను కూకటివేళ్లతో పెకలించెందుకు సాహిత్యరంగాన్ని సమాయత్తం చేస్తామని జూలూరు తెలిపారు. ఈ దీక్షా శిభిరంలో కవులు రచయితలు తెలంగాణ వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు వనపట్ల సుబ్బయ్య ,ప్రఖ్యాత రచయిత రమేష్ బాబు,కవి సామాజిక ఉద్యమకారులు ఎదిరెపల్లి కాశన్న,తెలంగాణ సాహితి రాష్ట్ర ఉపాధ్యక్షులు వహీద్ ఖాన్,తెలంగాణ అరసం రాష్ట్ర నాయకులు కల్వకోల్ మద్దిలేటి,పార్థసారథి,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులకు హెల్మెట్లు అందజేసిన కలెక్టర్, ఎస్పీ



**గద్వాల ప్రతినిధి, ఫిబ్రవరి 25( నినాదం):** ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయం ఎదుట 'అరైవ్ అలైవ్' రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అరైవ్ అలైవ్ కేవలం నినాదం కాదని,ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరాలనే సామాజిక బాధ్యతను గుర్తు చేసే ఉద్యమని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం కుటుంబాలకు తీరని లోటని అందువల్ల ప్రతి వాహనదారుడు రహదారి నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. హెల్మెట్ ధరించడం చలానా భయంతో కాదని,ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని స్పష్టం చేశారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్,సీట్ బెల్టు ధరించాలని,మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా మానుకోవాలని,అతివేగం,రాంగ్ రూట్ డ్రైవింగ్,మొబైల్ ఫోన్ వినియోగం వంటి ప్రమాదకర అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. సేఫ్టీ ఫస్ట్-- మీ కోసం మీ కుటుంబ సభ్యులు ఇంటివద్ద ఎదురుచూస్తున్నారు" అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని ప్రతి ప్రయాణం జాగ్రత్తగా చేయాలన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ అర్రివ్ అలైవ్ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి,ప్రతి వ్యక్తికి చేరవేసి ప్రమాదరహిత జిల్లాగా నిర్మించేందుకు పోలీసులు కట్టుబడి పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న ముఖ్యమైన చర్యగా పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరగవని అతివేగం,నిర్లక్ష్యం, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రధాన కారణాలు అని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు రహదారి నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు. ప్రతి ఒక్కరు బైక్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. "మీరు సురక్షితంగా ఉంటేనే మీ కుటుంబం సంతోషంగా ఉంటుంది"అనే సందేశంతో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వాహనం నడపాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. నేటి నుంచి కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రతి వ్యక్తి హెల్మెట్ ధరించాలని లేకుంటే అనుమతించడం జరగదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మొగలయ్య,సి.ఐ టంగుటూరి శ్రీను,ట్రాఫిక్ ఎస్సై బాల చంద్రుడు, పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో యువతి అదృశ్యం



**జవహర్‌నగర్, ఫిబ్రవరి 25 (నినాదం):** యువతి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌ఓ సైదయ్య తెలిపిన వివ రాల ప్రకారం జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బిజెఆర్ నగర్లో అడ్డుల నాగరాజు తన కుటుంబ సభ్యులతో నివసిస్తున్నారు. ఈనెల 24న తన పెద్ద కుమార్తె అడ్డుల శ్రీవల్లి (19) ఇంటి నుండి బయ టకు వెళ్లి తిరిగి రాలేదు. శ్రీవల్లి ఒక ప్రైవేటు కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతూ ఉంది. ఈ మేరకు ఆమె ఆచూకీ కోసం తెలిసిన చోట్ల వెతికినా బంధువుల వద్ద వెతికినా చుట్టుపక్కల వెతికినా ఆమె సమాచారం లభించలేదు. ఈ మేరకు తండ్రి నాగరాజు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేస్తున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అధికారం అహంకారానికి కాదు... ప్రజాసేవకే!

## నూతన పాలకవర్గానికి మంత్రి అడ్లూరి స్పష్టమైన దిశానిర్దేశం

**ధర్మపురి ఫిబ్రవరి 25 (నినాదం )**

ధర్మపురి ప్రజలు కౌన్సిలర్లుగా గెలిపించి ఇచ్చిన అవకాశాన్ని అధికారాన్ని బాధ్యతగా భావించాలని అధికారంతో ఎవ్వరినీ ఇబ్బందులకు గురి చేయకుండా సేవా భావంతో సేవకులుగా పనిచేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నూతనంగా ఎన్నికైన ధర్మపురి మున్సిపల్ పాలకవర్గానికి స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ధర్మపురి మున్సిపల్ ఎన్నికల్లో 15 వార్డులన్నింటిలో కాంగ్రెస్ మద్దతు అభ్యర్థులు గెలవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పనిచేస్తానని మంత్రి ప్రకటించారు. నియోజకవర్గంలోని మంచి–చెడులకు తానే పూర్తి బాధ్యత వహిస్తానని స్పష్టం చేశారు

**తాగునీరు – పారిశుద్ధ్యం పై కఠిన ఆదేశాలు**

పట్టణంలోని ప్రతి ఇంటికి తాగునీరు అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కౌన్సిల్ సభ్యులు ప్రస్తావించిన సమస్యలతో పాటు ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరించాలని సూచించారు. అవసరమైన నిధుల విడుదలకు ప్రభుత్వం తరపున కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**పుష్కరాలే అజెండా – ప్రత్యేక నిధుల హామీ**

రాబోయే పుష్కరాల నేపథ్యంలో ధర్మపురి అభివృద్ధికి ప్రత్యేక





నిధులు విడుదల చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగీకరించినట్లు మంత్రి వెల్లడించారు. ఈనెల 27న కన్సల్టెన్సీ ప్రతినిధులు పట్టణానికి రానున్నారని తెలిపారు. పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చి సూచనలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. త్వరలోనే ధర్మపురిలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుంటానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చెప్పడం స్థానిక రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

**పాలకవర్గం ధీమా – పారదర్శక పాలనకు హామీ**

పదవీ బాధ్యతల స్వీకరణ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రజలు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తామని ఎలాంటి అధికార దుర్వినియోగానికి తావివ్వమని స్పష్టం చేశారు. వైస్ చైర్మన్ ఇందారపు రామన్న మాట్లాడుతూ రాబోవు పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళా గా విజయవంతానికి కృషి చేస్తామని అన్నారు. స్థానిక అధికారులు, జిల్లా అధికారులు సమన్వయంతో పని చేసి ధర్మపురి పట్టణ అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ధర్మపురి మున్సిపల్ ఫలితాలతో కాంగ్రెస్ పట్టణ రాజకీయాల్లో ఆధిపత్యాన్ని చాటుకోవడం , మంత్రి లక్ష్మణ్ కుమార్ ఇచ్చిన హామీలు, పుష్కరాల నిధుల ప్రకటనలు——ఇవన్నీ రాబోయే రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అంశాలుగా మారాయి. అభివృద్ధి వాగ్దానాలు కార్యరూపం దాల్చితే ప్రజల విశ్వాసం చిరస్థాయిగా నిలిచి పోతుందని రాజకీయ వర్గాల అభిప్రాయం.
ఈ కార్యక్రమంలో 15 వార్డుల కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుర ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

## పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాల కల్పనలో రాజీ పడవద్దు

## ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు: జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**నల్లగొండ ప్రతినిధి ఫిబ్రవరి 25 ( నినాదం ):**

జిల్లా కేంద్రంలోనిఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ బుధవారంఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, పరీక్ష కేంద్రాలలో సౌకర్యాలు, తదితర అంశాలపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి పరీక్షలు రాస్తున్న విద్యార్థులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు, టాయిలెట్స్, తాగునీరు, క్లాక్ రూమ్, ప్రశ్న పత్రాలు, ఆన్సర్ షీట్ల డిపాజిట్, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వారి వెంట తీసుకువచ్చిన పుస్తకాలు, మొబైల్ ఫోన్లు, వాచ్ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులన్నింటిని భద్రపరచుకునేందుకు ప్రతి పరీక్ష కేంద్రం వద్ద తప్పనిసరిగా క్లాక్ రూమ్ ఏర్పాటు చేయాలని పునరుద్ఘటించారు.అలాగే అన్ని పరీక్ష కేంద్రాలలో తాగునీటితోపాటు, విద్యార్థులకు టాయిలెట్ సౌకర్యం కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్లో నుంచి క్వశ్చన్ పేపర్లను జాగ్రత్తగా బందోబస్తుతో పాటు తీసుకురావాలని, అలాగే ఆన్సర్ సీట్లు సైతం పోలీస్ భద్రతతో డిపాజిట్ చేయాలని చెప్పారు. ఇంటర్ పరీక్షల సందర్భంగా జిల్లాలో ఎక్కడ మాల్ ప్రాక్టీస్ జరగడానికి వీలులేదని, అంతేకాక విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదన్నారు. పరీక్షలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. జిల్లా నుండి మొదటి, రెండవ సంవత్సరం జనరల్, ఒకేషనల్ కలుపుకొని 27018 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. మొదటి రోజు పరీక్షకు జిల్లా వ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో కలుపుకొని 97% హాజరు నమోదయినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి తెలిపారు.





# గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు కట్టుదిట్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 25 (నినాదం)**

గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు కట్టుదిట్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై ఇ.వై.టీం నిశాంత్ సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,2027 జూన్ 26 నుంచి 2027 జూలై 7 వరకు గోదావరి నదికి 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా పుష్కరాలు జరుగుతాయని, దీనికి సంబంధించి మన జిల్లాలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు అవసరమైన ఘాట్ నిర్మాణం,రోడ్డు విస్తరణ, లైటింగ్,ఇతర ఏర్పాట్లు, ఆలయాల అభివృద్ధి కు ప్రతిపాదనలు తయారు చేసి వీలైనంత త్వరగా సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.
ఈ సమావేశంలో డీ.సీ.పీ,రాంరెడ్డి ,ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ,డి.పి.ఓ.వీర బుచయ్య,గోదావరిఖని ఏ.సి.
పి.రమేష్,ఈ.ఈ.ఆర్ అండ్ బి,భావ్ సింగ్,ఈ.ఈ మిషన్ భగీరథ ఇంట్రా శ్రీనివాస్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా చర్యలు తీసుకోవాలి








## రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు సక్రమంగా అర్హులకు చేరేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కొల్లాపూర్ నియోజకవర్గంలోని వీపనగండ్ల మండలానికి సంబందించిన రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఇల్లు మంజూరు అయినప్పటికీ నిర్మాణ పనులు ప్రారంభించని లబ్దిదారులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణం ప్రారంభించకపోవడానికి గల కారణాలను వ్యక్తిగతంగా తెలుసుకుని తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇళ్ల నిర్మాణం ఆలస్యం అవుతున్నట్లయితే స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు కల్పించి వారికి సహకరించాలని మంత్రి స్పష్టం చేశారు. లబ్ధిదారులు అధిక వడ్డీ రుణాలు లేదా అప్పులు చేయకుండా అధికారులు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారం ప్రభుత్వం నిర్ణయించిన ఆర్థిక సహాయంతోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.అదేవిధంగా వీపనగండ్ల మండల పరిధిలో ఆయా గ్రామాల్లో రైతుల భూ సమస్యల పైన వచ్చిన అర్జీలపై మంత్రి సమీక్షించారు. వీపనగండ్ల గ్రామానికి సంబంధించి సర్వే నెంబర్లు 389, 399, 400, 588, 589లలో రెండు వర్గాల మధ్య ఉన్న భూ సమస్యను వెరిఫై చేసి పరిష్కరించి న్యాయం చేయాల్సిందిగా అధికారులకు సూచించారు. దాంతోపాటుగా మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి రైతులు పెట్టుకున్న భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను సత్వరం పరిష్కరించి న్యాయం చేకూర్చాలన్నారు. రైతులు ప్రజల అర్జీలకు సంబంధిత అధికారులు జవాబుదారీతనంతో బదులు ఇవ్వాలని తెలిపారు. రైతుల ఫిర్యాదులపై తహసిల్దార్లు క్షేత్రస్థాయికి వెళ్లి వెరిఫై చేసి సమస్య పరిష్కారం దిశగా మార్గం చూపాలన్నారు. రాబోయే 15 రోజుల్లో రైతుల అర్జీలు అన్నిటిని పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు ఏ స్థాయి వారైనా సరే చట్ట విరుద్ధంగా పనిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి రమేష్, ఇతర అధికారులు, వీపనగండ్ల మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# చిత్తడి నేలల పరిరక్షణతోనే పర్యావరణ సమతుల్యత

## ఉమ్మడి సర్వేలు చేపట్టి గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం):**

ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో చిత్తడి నేలలు (వెట్ ల్యాండ్స్) అత్యంత కీలకపాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చిత్తడి నేలల గుర్తింపు, సంరక్షణపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న చిత్తడి నేలలను శాస్త్రీయంగా గుర్తించి, వాటిని అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో భాగంగా అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి, సంయుక్తంగా క్షేత్రస్థాయి సర్వేలు నిర్వహించాలని సూచించారు. చిత్తడి నేలల వల్ల భూగర్భ జలమట్టం పెరగడమే కాకుండా, జీవవైవిధ్యం పెంపొందుతుందని, వీటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లాలో గుర్తించిన చిత్తడి నేలలను కేవలం పర్యావరణ దృక్కోణంలోనే కాకుండా, పర్యాటక కేంద్రాలుగా కూడా తీర్చిదిద్దే అవకాశం ఉందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. దీనివల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసి, సమగ్ర నివేదికను అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖాధికారి (డిఎఫ్ఓ) సుశాంత్ సుఖదేవ్ బోబడే, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జెడ్పీ సీఈవో శంకర్, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహ రెడ్డి, మత్స్య శాఖ ఏడి రాజ నర్సయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

## తొలిరోజు 95.70 శాతం హాజరు.. పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 25.(నినాదం):**


జిల్లా వ్యాప్తంగా బుధవారం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షల తొలిరోజు జిల్లాలో 95.70 శాతం హాజరు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. నిర్మల్ పట్టణంలోని శాంతినగర్‌లో గల ప్రభుత్వ జూనియర్ బాలబాలికల కళాశాలలోని పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పరీక్ష గదులను సందర్శించి, విద్యార్థులకు కల్పించిన వసతులను పర్యవేక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్ని చర్యలు తీసుకోవాలని





అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వెబ్ కాస్టింగ్ ద్వారా నిరంతరం నిఘా ఉంచాలని సూచిస్తూ, పరీక్ష కేంద్రాల్లోని సీసీ కెమెరాల పనితీరును స్వయంగా పరిశీలించారు. జిల్లాలో మొదటిరోజు పరీక్షకు మొత్తం 7,076 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, వారిలో 6,772 మంది (95.70%) హాజరయ్యారు. వివిధ కారణాల వల్ల 304 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు అధికారులు ధృవీకరించారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరశురాం, తహసీల్దార్ రాజు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# సిఐడి నుంచి సైబరాబాద్‌కు రెండు కేనైన్‌లు



**రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 25 (నినాదం) :**

తెలంగాణ రాష్ట్ర సిఐడి నుంచి రెండు పోలీస్ కేనైన్‌లు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు రిపోర్ట్ చేసినట్లు సిఎస్‌డబ్ల్యూ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ హనుమంతరావు తెలిపారు. ఈ రెండు కేనైన్‌లతో కలిపి ప్రస్తుతం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న పోలీస్ జాగిలాల మొత్తం సంఖ్య 18కి చేరిందన్నారు. వీటిలో పేలుడు పదార్థాల గుర్తింపుకు 12, మాదకద్రవ్యాల గుర్తింపుకు 2, ట్రాకర్ జాగిలాలు 4 ఉన్నాయని చెప్పారు. సిఐడి నుంచి రిపోర్ట్ చేసిన కేనైన్‌లలో 'రానా' (బెల్జియన్ మాలినోయిస్, 4 ఏళ్లు), 'రాడో' (లాబ్రడార్, 10 ఏళ్లు) ఉన్నాయని వెల్లడించారు. నేరాల ఛేదన, పేలుడు పదార్థాల గుర్తింపు, ట్రాకింగ్ వంటి కీలక విధుల్లో ఈ కేనైన్‌లు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని ఏడీసీపీ తెలిపారు. బీడీ టీం ఆర్ఐ నాగరాజు సారథ్యంలో, ఆర్ఎస్ఐ వెంకటేష్ సహకారంతో ఈ కేనైన్‌ల సేవలు మరింత సమర్థంగా వినియోగంలోకి వస్తాయని పేర్కొన్నారు.పోలీస్ కేనైన్‌లను విధుల ప్రకారం విభజించారని తెలిపారు. పేలుడు పదార్థాల గుర్తింపు కేనైన్‌లు ప్రముఖుల కార్యక్రమాలు, ప్రజా ప్రతినిధుల సమావేశాలు, యాంటీ సబోటాజ్ చెకింగ్, బెదిరింపు కాల్స్ వంటి సందర్భాల్లో ఉపయోగపడుతున్నాయని వివరించారు. ట్రాకర్ కేనైన్‌లు నిందితులను గుర్తించడం, మిస్సింగ్ వ్యక్తులు లేదా వస్తువులను వెతకడం, సాక్ష్యాలు కనుగొనడంలో దర్యాప్తుకు సహాయపడుతున్నాయన్నారు. నార్కోటిక్ కేనైన్‌లు గంజాయి, కొకైన్, మెతాంఫెటమైన్, ఓపియం, ఎండీఎంఏ, హెరాయిన్ వంటి మాదక ద్రవ్యాలను గుర్తించడంలో కీలకంగా పనిచేస్తున్నాయన్నారు. సైబరాబాద్ పోలీస్ కే9 స్క్వాడ్ విభాగం జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ప్రతిభ చాటుతోందని తెలిపారు. నార్కోటిక్ కేటగిరికి చెందిన కేనైన్ 'తేజ' 2024–25లో రాంచీలో జరిగిన 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో కాంస్య పతకం సాధించడంతో పాటు, హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్‌లో కూడా కాంస్య పతకం గెలుచుకుందన్నారు. పేలుడు పదార్థాల గుర్తింపు కేటగిరీకి చెందిన కేనైన్ 'రీనా' తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ 2024లో హైదరాబాద్‌లో, అలాగే 2025లో వరంగల్‌లో జరిగిన పోటీల్లో కాంస్య పతకాలు సాధించిందని పేర్కొన్నారు. బ్రీడ్‌ల వారీగా లాబ్రడార్ బ్రీడ్‌కు చెందిన కేనైన్‌లు ఎక్కువగా ఉండగా, డోబర్‌మాన్, బెల్జియన్ మాలినోయిస్ బ్రీడ్‌ల కేనైన్‌లు కూడా సేవలందిస్తున్నాయి. లాబ్రడార్ బ్రీడ్ కెనడా మూలాలు కలిగి బ్రిటన్‌లో అభివృద్ధి చెందినదిగా, డోబర్‌మాన్ జర్మనీకి చెందినదిగా, బెల్జియన్ మాలినోయిస్ బెల్జియంకు చెందిన ప్రత్యేక శిక్షణ బ్రీడ్ అని తెలిపారు.




# తాళం దాచిన చోటే దొంగకు దొరికింది

## జగద్గిరిగుట్టలో 14 తులాల బంగారం అపహరణ.. నిందితుడి అరెస్టు

**రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 25 (నినాదం) :**

బయటకు వెళ్తూ ఇంటి తాళం చెవిని దాచిన చోటే దొంగకు దొరకడంతో.. పని సులువైందనుకున్నాడో దొంగ. అదను చూసి ఇంట్లోకి ప్రవేశించి 14 తులాల బంగారు ఆభరణాలను దోచి ఉడాయించాడు. ఈ ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మబండలో వెలుగుచూసింది. జగద్గిరిగుట్ట డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీకి చెందిన రేకపల్లి లక్ష్మి (63) ఈ నెల 23న సాయంత్రం 4.30 గంటల సమయంలో ఇంటికి తాళం వేశారు. ఆ తాళం చెవిని తలుపు పక్కనే ఉన్న డ్రమ్ కింద దాచి బయటకు వెళ్లారు. అయితే ఆమె తాళం దాస్తున్న విషయాన్ని అదే కాలనీకి చెందిన పత్రో శంకర్ (36) గమనించాడు. ఆమె వెళ్లగానే నిందితుడు డ్రమ్ కింద ఉన్న తాళంతో తలుపులు తీసి లోపలికి ప్రవేశించాడు. టీవీ టేబుల్‌పైనే ఉన్న అల్మారా తాళం చెవులతో లాకర్‌ను తెరిచి అందులోని సుమారు 14 తులాల బంగారు నగలను దొంగిలించి పరారయ్యాడు.

**పోలీసుల వేట.. నిందితుడి అరెస్టు**

అదే రోజు (ఈ నెల 23న) సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకున్న లక్ష్మి దంపతులు, అల్మారా తెరిచి ఉండటం చూసి ఆందోళన చెందారు. నగలు పోయినట్లు గుర్తించి వెంటనే జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు, సాంకేతిక ఆధారాల లతో నిందితుడు పత్రో శంకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు దొంగతనం విషయమై అంగీకరించాడు. అతని వద్ద నుంచి ఒక బంగారు హారం, నల్లపూసల గొలుసు, మూడు పొరల గొలుసు, లాకెట్ ఉన్న గొలుసు, నాలుగు ఉంగరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

**పోలీసుల సూచనలు**

తాళం చెవులను డోర్ మ్యాట్ల కింద, షూ రాక్‌లలో, కిటికీల సందుల్లో లేదా డ్రమ్ముల వెనుక దాచవద్దని పోలీసులు సూచిస్తున్నారు.

# ఐదుగురు నకిలీ డాక్టర్లు అరెస్ట్: డిఎస్పి రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ ఫిబ్రవరి 25 (నినాదం)**

అర్హత లేకున్నా కంటి వైద్యుడినని (ఆప్తమలజిస్ట్)చెప్పి వేరొకరి పేరు మీద తానే డాక్టర్ అని చెప్పుకొని ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యం చేస్తు మోసం చేస్తున్న వ్యక్తి, మరో నల్గురిని మిర్యాలగూడ ఒన్ టౌన్ పోలీసు సిబ్బంది అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డి ఎస్పీ కె. రాజశేఖర్ రాజు తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక ఒన్ టౌన్ పోలీసు స్టేషన్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో పట్టణంలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వైద్య బృందం ప్రైవేట్ ఆసుపత్రులు తనిఖీ చేసి వెళ్లి అర్హత లేని ఆసుపత్రుల, వైద్యుల నివేదికను సమర్పించారని ఆ నివేదిక ఆధారంగా ఆరుగురు నకిలీలలో ఐదుగురు పజ్జూరీ వికాస్ కుమార్, వల్కి శ్రీను, పేమ్మి వెంకటేష్, బణావత్ శివాకొటేశ్వర్రావు, గడ్డం నాగరాజులను అరెస్టు చేసినట్టు తెలిపారు.
మిర్యాలగూడ పట్టణం డాక్టర్స్ కాలనీలో బాలాజి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పక్కన ఖాజా లతీఫుద్దీన్ కమర్షియల్ బిల్డింగ్ లో పజ్జురి వికాస్ కుమార్ అనే డిగ్రీ డిస్కాంటిన్యు చేసి 2007–2009 వరకు సరోజినీ దేవి కంటి ఆసుపత్రిలో డిప్లమా ఇన్ ఆప్తమాలమిక్ అసిస్టెంట్ (డిఓఎ)కోర్సు చదివాడన్నారు. డిఓఎ కోర్సు అనంతరం హైదరాబాద్ బ్రాన్స్ ఐ క్లినిక్ లో, శ్రీ నేత్రాలయ ఐ ఆసుపత్రిలో ఆప్తమాలిక్ అసిస్టెంట్ గా సుమారు 5 సంవత్సరాల వరకు పనిచేశాడని తదుపరి మిర్యాలగూడ హనుమాన్ ఐ క్లినిక్ లో కూడా ఆప్తమాలిక్ అసిస్టెంట్ గా సుమారు 6 సంవత్సరాల వరకు పనిచేసి అక్కడ పని మానేసి, నేనే ఆప్తమాలజిస్టుగా రోగులకు చికిత్స చేస్తే ఎక్కువ మొత్తంలో డబ్బులు సంపాదించవచ్చని శ్రీ మహాలక్ష్మి కంటి హాస్పిటల్ ను 2021 సంవత్సరంలో స్థాపించాడన్నారు. అప్పటినుడి సదరు వికాస్ కుమార్ తను కేవలం ఆప్తమాలజిస్ట్ వద్ద అసిస్టెంట్ గా వుండే అర్హత మాత్రమే కలిగి వున్న కానీ జనాలకు నమ్మించుటకు ఆసుపత్రిలో స్పెషలిస్ట్ ఆప్తమాలజిస్ట్ ను కన్సల్టెంట్ గా నియమించుకొని అతని పేరు మీద ప్రిస్క్రిప్షన్ ప్రింట్ చేయించి అతనే ఆసుపత్రికి వచ్చి రోగులకు చికిత్స చేస్తున్నట్లు గా నమ్మించి, ఆసుపత్రి కి వచ్చే అందరికీ నేనే ఆప్తమాలజిస్టునని చికిత్స చేస్తున్న పజ్జురి వికాస్ కుమార్ హాస్పిటల్ కు మిర్యాలగూడ హౌసింగ్ బోర్డుకు చెందిన బైరెడ్డి పద్మ అనే మహిళ జూన్ 8, 2025న రాగా ఆమె కుడిక న్నును పరీక్షించి కుడికంటిలో చుక్క ఉన్నదని, కుడి కన్నుకు సర్జరీ చేయాలని తనే నిర్ణయించి డాక్టర్ ను పిలిపించి, అతనితో అన్ని టెస్ట్ లు అయిపోయినవి సర్జరీ ఖచ్చితంగా చేయాలని చెప్పి, మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయములో సర్జరీ చేయించినాడు. సర్జరీ అనంతరం ఆమె మరుసటి రోజే హాస్పిటల్ కి వచ్చినా కుడి కన్ను పూర్తిగా కనపడట్లేదని చెప్పగా విషయం సదరు డాక్టర్ కు చెప్పకుండా, తనే ప్రిస్క్రిప్షన్ పై కొన్ని మందులు వ్రాసి ఇచ్చినాడని ఫలితంగా ఆమె కంటి చూపు మందగించినది.
పైగా మూడు నెలల క్రితం తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వైద్య బృందం సైతం తనిఖీలు చేసి కొన్ని కంటి ఆసుపత్రులు శ్రీ మహాలక్ష్మి కంటి హాస్పిటల్', శాలిని ఐ ఆసుపత్రి, యశస్వి కంటి ఆసుపత్రి, అన్నపూర్ణ కంటి ఆసుపత్రి, రాఫ ఐ క్లినిక్ లను తనిఖీ చేసి ఆయా ఆసుపత్రులలో పని చేసే వారు ఆప్తమాలజిస్టులు కాదని, వారికి ఆధునిక వైద్యం లేదా నేత్రవైద్యం చేయడానికి ఎలాంటి అర్హతలు లేవని కేసులు పెట్టారన్నారు. ఈ విషయములో మిర్యాలగూడ ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం.నాగభూషణ రావు



దర్యాప్తు చేసి ఆప్తమాలజిస్టుగా అర్హత లేకున్న వేరొకరి పేరు మీద తానే డాక్టర్ అని చెప్పుకొని ఆసుపత్రి కి వచ్చే రోగులకు వైద్యం చేస్తు మోసం చేస్తున్న సదరు పజ్జురి వికాస్ కుమార్ ని అరెస్టు చేశామని ఆయన తెలిపారు. నిందితుడు పజ్జురి వికాస్ కుమార్ డిప్లమా ఇన్ ఆప్తమాలమిక్ అసిస్టెంట్ (డిఓఎ)గ్రామం రావుల పెంట వేములపల్లి మండలం అన్నారు. కేసును చేదించి నేరస్తున్ని పట్టుకున్న ఇన్స్ పెక్టర్ ఎం.నాగభూషణరావు, ఎస్ఐ. ఎ.సైదిరెడ్డి, హెడ్ కాన్స్టేబుల్ రాజారం, కాన్స్టేబుల్స్ వీర బాబు, నర్సింహ, ప్రసాద్ లను కె.రాజశేఖరరాజు అభినందించారు. సమావేశంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ జె. సోమనర్సయ్య, ఎస్ఐ బి. రాంబాబు ఉన్నారు. నిందితులను స్థానిక జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా జ్యూడిషల్ కస్టడీకి ఆదేశించారు.

# యువతను పట్టి పీడిస్తున్న ఫ్యాటీ లివర్

వైద్యుల అభిప్రాయం ప్రకారం దీనికి ప్రధాన కారణం మనం తీసుకునే ఆహారం. ఎందుకంటే ఈ రకమైన సమస్య మద్యపానం చేయనివారిలో కూడా కనిపిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో ఫ్యాటీ లివర్‌కు కారణమయ్యే కొన్ని విషయాలు ఉన్నాయి. కాబట్టి ఏ రకమైన ఆహారాలు తీసుకోవడం మంచిది కాదు, ఏది ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో ఇక్కడ తెలుసుకుందాం..



డాక్టర్ అజయ్ కుమార్ ప్రకారం.. కొంత మందికి ప్రతిరోజూ బయటి ఆహారాన్ని తినే అలవాటు ఉంటుందని, బయట కొన్ని ఆహారాలు శుద్ధి చేసిన పిండితో తయారు చేస్తారు. దీనిని నేరుగా తీసుకోవడం వల్ల కాలేయంలో కొవ్వు పేరుకు పోతుంది. దీనితోపాటు శీతల పానీయాలు, స్వీట్లు, వేయించిన ఆహారాలు తీసుకుంటారు. ఇది కాలే యంలో కొవ్వు పేరుకుపోవడానికి దారితీస్తుంది.

**ఫ్యాటీ లివర్ ఎలా వస్తుంది?**

కాలేయంలో అధిక కొవ్వు పేరుకుపోవడం వల్ల ఫ్యాటీ లివర్ వస్తుందని డాక్టర్ అజయ్ అంటున్నారు. ఫ్యాటీ లివర్ ఫ్యాటీ లివర్, గ్రేడ్ 1, గ్రేడ్ 2 లివర్ ఫైబ్రోసిస్, లివర్ సిర్రోసిస్ వంటి అనేక రూపాల్లో వస్తుంది. వీటిలో లివర్ సిర్రోసిస్ అత్యంత ప్రమాదకరమైనది. దీనికి లివర్ ట్రాన్స్‌ప్లాంట్ అవసరం కావచ్చు. ఆల్కహాల్ తాగేవారిలో ఫ్యాటీ లివర్ వస్తుంది. ఇతరుల్లో నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ వస్తుంది.

**ఫ్యాటీ లివర్ ప్రారంభ లక్షణాలు ఎలా ఉంటాయంటే..?**

ఈ సమస్య లక్షణాలు ప్రారంభంలో అంతగా కనిపించవు. క్రమంగా ఈ లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తాయి. వీటిలో అలసట, ఉదరం కుడి వైపున స్వల్ప నొప్పి, బరువు పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఎవరిలోనైనా ఇలాంటి లక్షణాలు ఎదురైతే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. ఎందుకంటే ఫ్యాటీ లివర్ సమస్యను ప్రారంభ దశలో సులభంగా నియంత్రించవచ్చు. కానీ ఒకసారి లివర్ సిర్రోసిస్ సంభవించినట్లయితే రోగి పరిస్థితి దారుణంగా క్షీణిస్తుంది.

**ఫ్యాటీ లివర్ నివారణకు ఏం చేయాలంటే..**

మీ ఆహారంలో ఆకుపచ్చ కూరగాయలు, పండ్లను చేర్చుకోవాలి.
ప్రతిరోజూ వ్యాయామం చేయాలి.
బరువును అదుపులో ఉంచుకోవాలి.
చక్కెర, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలి.

### మీ గుండె వందేళ్లపాటు

## ఆరోగ్యంగా ఉండాలంటే..

నేటి కాలంలో గుండె ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. వయసుతో సంబంధం లేకుండా ప్రస్తుతం అన్ని వయసుల వారికి గుండె పోటు రావడం నిత్యం జరుగుతూనే ఉన్నాయి.ఈ విషయంలో పోషకాహార నిపుణులు ముఖ్యమైన సలహాలు ఇస్తున్నారు. ఏమి తినాలి, గుండెను ఎలా ఆరోగ్యంగా ఉంచుకోవాలి వంటి విషయాలు పోషకాహార నిపుణుల మాటల్లో తెలుసుకుందాం..



గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాల నుకుంటే డ్రై ఫ్రూట్స్ మంచి ఎంపిక. వాల్‌నట్స్, బాదం గుండె ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. మంచి ఆరోగ్యానికి వీటిని సరైన పరిమాణంలో, సరైన పద్ధతిలో వీటిని తీసుకోవడం అవసరం.అలాగే క్రమం తప్పకుండా ఓట్స్ తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. తీవ్రమైన, ప్రాణాంతక గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించుకోవాల నుకుంటే ఓట్స్ మీ రోజువారీ ఆహారంలో తప్పక తీసుకోవాలి.మీరు మాంసాహారు లైతే సాల్మన్, మాకేరెల్ వంటి కొవ్వు చేపలను కూడా తినవచ్చు. డైటీషియన్ అనామిక యాదవ్ ప్రకారం.. ఆలివ్ నూనె కూడా గుండె ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.పాలకూర, ఆకుకూరలు కూడా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రయోజనకరంగా ఉంటాయి. బెర్రీలు కూడా గుండెకు మంచివి. రాస్ప్బెర్రీస్, స్ట్రాబెర్రీస్ వంటి పండ్లు తీసుకోవడం గుండె ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుంది.

### క్యాబేజీ శరీరానికి మంచిదే..

## కానీ వీళ్లు తిన్నారంటే మాత్రం డేంజర్



క్యాబేజీని పోషకాల పవర్‌హౌస్ అని అంటుంటారు. ఇందులో విటమిన్ సి, విటమిన్ కె, ఫైబర్, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, బరువు తగ్గడంలో సహాయపడతాయి.క్యాబేజీ గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. అయితే, క్యాబేజీ అందరికీ ఒకే రకమైన ప్రయోజనాలను అందించదు. కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీనిని తినడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. జీర్ణ సమస్యలు ఉన్నవారు క్యాబేజీని తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇందులో ఉండే రాఫినోస్ అనే కార్బోహైడ్రేట్ జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది, దీనివల్ల ఉబ్బరం, గ్యాస్ ఏర్పడవచ్చు.కిడ్నీ స్టోన్స్ ఉన్నవారు, థైరాయిడ్ సమస్యలతో బాధపడేవారు(ముఖ్యంగా గాయిటర్), రక్తాన్ని పలుచబరిచే మందులు వాడేవారు క్యాబేజీని తినే ముందు వైద్యుల సలహా తీసుకోవాలి. క్యాబేజీలోని ఆక్సాలిక్ ఆమ్లం కిడ్నీ రాళ్లను ప్రభావితం చేయగలదు. గాయిట్రోజన్‌లు థైరాయిడ్ పనితీరును దెబ్బతీస్తాయి. గుండె సమస్యల కోసం రక్తాన్ని పలుచబరిచే మందులు(దీశ్రీశీస ుష్ట్రఱఅవతీం) తీసుకునే వ్యక్తులు కూడా క్యాబేజీ విషయంలో అప్రమత్తంగా ఉండాలి. క్యాబేజీలో విటమిన్ కె అధికంగా ఉంటుంది. విటమిన్ కె రక్తం గడ్డకట్టడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది మరియు రక్తాన్ని పలుచబరిచే మందుల ప్రభావాన్ని తగ్గించగలదు. ఇది రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి, ఇటువంటి మందులు వాడే వ్యక్తులు కేవలం వైద్యుల సలహాతో మాత్రమే క్యాబేజీని తమ ఆహారంలో చేర్చుకోవాలి. అలర్జీలు, ఉబ్బసం (ఆస్తమా) ఉన్నవారు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు కూడా క్యాబేజీని మితంగా తీసుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. కొంతమందికి క్యాబేజీ తిన్న తర్వాత హిస్టామిన్ ప్రతిచర్య వల్ల చర్మంపై దద్దుర్లు, దురద లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగవచ్చు. ఈ ప్రతిచర్యలు అరుదుగా ఉన్నప్పటికీ, జాగ్రత్త వహించడం అవసరం. చివరగా, క్యాబేజీ ఆరోగ్యకరమైన కూరగాయ అయినప్పటికీ, పైన పేర్కొన్న ఆరోగ్య సమస్యలు ఉన్న కొన్ని వర్గాల ప్రజలకు ఇది హానికరం కావచ్చు. వైద్యుడి సలహా లేకుండా ఈ సమస్యలు ఉన్నవారు క్యాబేజీని తినకపోవడం మంచిది.

### ఖాళీ కడుపుతో కొబ్బరి నీళ్లు

## తాగితే ఏమవుతుందో తెలుసా..?

వేసవి వేడి మొదలైంది. ఎండలు మండుతుంటే అందరికీ ముందుగా గుర్తొచ్చేది కొబ్బరి నీళ్లు. అధిక చెమట, నీరసం నుంచి ఉపశమనం పొందడానికి ఇది ప్రకృతి ప్రసాదించిన వరం.అయితే కొబ్బరి నీళ్లను ఎప్పుడు పడితే అప్పుడు కాకుండా ఉదయం ఖాళీ కడుపుతో తాగితే కలిగే ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. డైటీషియన్ డాక్టర్ అనామిక కౌర్ వివరణ ప్రకారం.. కొబ్బరి నీళ్లు మన శరీరానికి ఒక నేచురల్ ఎనర్జీ డ్రింక్‌లా పనిచేస్తాయి.





**ఉదయం ఖాళీ కడుపుతో తాగితే కలిగే లాభాలు..**

**శరీరానికి రీ-హైడ్రేషన్:** రాత్రిపూట నిద్రలో మన శరీరం కోల్పోయిన నీటిని తిరిగి నింపడానికి కొబ్బరి నీళ్లు అద్భుతంగా పనిచేస్తాయి. ఇందులో ఉండే ఎలక్ట్రోలైట్లు శరీరానికి తక్షణ శక్తిని ఇస్తాయి.

**జీర్ణక్రియ మెరుగుదల:** ఖాళీ కడుపుతో దీనిని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ శుభ్రపడుతుంది. ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.

**బీపీ నియంత్రణ:** కొబ్బరి నీళ్లలో ఉండే పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచడానికి సహాయపడు తుంది. ఇది గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది.

**చర్మ సౌందర్యం:** శరీరం నుండి విషపూరిత వ్యర్థాలను తొలగించడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. అలసట తగ్గి శరీరం పునరుజ్జీవింపబడుతుంది.

**ఎంత తాగాలి? ఎప్పుడు తాగాలి?**

నిపుణుల ప్రకారం.. రోజుకు ఒక గ్లాసు కొబ్బరి నీళ్లు సరిపోతాయి. ఉదయం ఖాళీ కడుపుతో తాగడం అత్యంత ఉత్తమం. అయితే ఏదీ కూడా అతిగా తీసుకోకూడదు. కొబ్బరి నీళ్లు ఎక్కువగా తాగితే శరీరంలో పొటాషియం స్థాయిలు పెరిగే అవకాశం ఉంది.


**వీరు జాగ్రత్తగా ఉండాలి..**

కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ.. తీవ్రమైన మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా మధుమేహంఉన్నవారు వీటిని తమ డైట్‌లో చేర్చుకునే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి. కేవలం కొబ్బరి నీళ్లు తాగడమే కాకుండా.. సమయానికి నిద్రపోవడం, వ్యాయామం చేయడం, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండటం వల్ల ఈ సహజ పానీయం యొక్క పూర్తి ప్రయోజనాలను పొందవచ్చు.




### లోన్ యాప్స్‌లో డబ్బులు తీసుకున్నారా.?

## ఇలా చేస్తే కట్టనవసరం లేదు



ఈ డిజిటల్ యుగంలో ఆర్థిక అవసరాలు తీర్చుకోవడానికి అనేక డిజిటల్ లెండింగ్ యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి. అయితే, వీటిలో చాలా వరకు అక్రమ యాప్‌లు ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకుని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.అయితే హైకోర్టు అడ్వకేట్ లోన్ యాప్‌ల చట్టబద్ధత, వాటి వేధింపులు, బాధితులు తీసుకోవాల్సిన చట్టపరమైన చర్యల గురించి వివరించారు.

**అక్రమ లోన్ యాప్‌ల కార్యకలాపాలు**

ఈ రుణ యాప్‌లలో చాలా వరకు చైనాలో పుట్టినవి. ఎలేజి లోన్, పాండా రుపీస్, ఫ్లై క్యాష్, టాప్ క్రెడిట్, రిత్యం లైన్, క్రెడిట్ ఫించ్ వంటి అనేక పేర్లతో ఇవి భారతీయ మార్కెట్‌లో విస్తరించాయి. ఎటువంటి షరతులు లేకుండా, తక్షణమే రుణగ్రహీతల ఖాతాలో డబ్బు జమ చేస్తాయి. అయితే, రుణగ్రహీతలకు ఈ రుణాల పర్యవసానాలు తెలియవు. రుణం తీసుకున్న తర్వాత, ఈ యాప్‌లు రుణగ్రహీతలను వేధించడం ప్రారంభిస్తాయి. రుణం తిరిగి చెల్లించని పక్షంలో బెదిరింపులు, వ్యక్తిగత సమాచార దుర్వినియోగం, సామాజిక మాధ్యమాలలో పరువు తీయడం వంటి చర్యలకు పాల్పడతాయి. ఈ ఒత్తిడిని తట్టుకోలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడిన విషాద ఘటనలు కూడా ఉన్నాయి.

**చట్టబద్ధమైన రుణదాతలు ఎవరు?**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారతదేశంలో రుణ కార్యకలాపాలను నియంత్రించే ప్రధాన సంస్థ. ఆర్‌బీఐ అనుమతి పొందిన కమర్షియల్ బ్యాంకులు, ప్రైవేట్ బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఓదీఖీజం) మాత్రమే రుణాలు ఇవ్వడానికి చట్టబద్ధంగా అర్హులు. ప్రస్తుతం గూగుల్ ప్లే స్టోర్‌లో ఉన్న అనేక "మాల్‌వేర్" యాప్‌లపై ఎటువంటి నియంత్రణ లేదు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ వంటి ప్రభుత్వ రంగ బ్యాంకులకూ డిజిటల్ యాప్‌లు ఉన్నప్పటికీ, ఏవి ఒరిజినల్, ఏవి అక్రమం అని గుర్తించడం కష్టం. భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్, అనుమతులు లేని 27 యాప్‌లను నిషేధించినట్లు తెలిపారు. అక్రమ యాప్‌లను గుర్తించడానికి ఆర్‌బీఐ బ్యాంకులకు లేఖలు కూడా రాసింది.

**చట్టపరమైన చర్యలు, శిక్షలు**

అక్రమ యాప్‌లు ప్రజల బలహీనతలను దుర్వినియోగం చేసి వేధింపులకు గురిచేస్తున్నాయి. అలాంటి యాప్‌ల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఐటీ చట్టం, భారతీయ శిక్షాస్మృతి (భ్రాజ) ప్రకారం ఇలాంటి వేధింపులకు శిక్షలు ఉంటాయి. ఆర్‌బీఐ అనుమతి లేకుండా తక్షణ రుణాలు ఇచ్చే యాప్‌లన్నీ చట్టరీత్యా నేరం. వేధింపులకు గురైనప్పుడు వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. ఐపీసీలోని సెక్షన్లు 420 (మోసం), 504 (శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ఉద్దేశపూర్వకంగా అవమానపరచడం), 507 (అనామక కమ్యూనికేషన్ ద్వారా నేరపూరిత బెదిరింపు), 306 (ఆత్మహత్యకు ప్రేరేపించడం) లతో పాటు ఐటీ చట్టం 2000లోని సెక్షన్ 3 ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసి చర్యలు తీసుకోవచ్చు.

**పోలీసుల సూచనలు, రక్షణ**

రుణాలు కట్టకపోతే మీ స్నేహితులకు, కుటుంబ సభ్యులకు సమాచారం ఇస్తామని, మీ ఫోటోలను దుర్వినియోగం చేస్తామని బెదిరించి పరువు తీయడానికి ప్రయత్నిస్తే, ఐటీ చట్టం సెక్షన్ 3 ప్రకారం కేసులు పెట్టవచ్చు. పోలీస్ ఉన్నతాధికారులు కూడా ఇలాంటి వేధింపులకు గురైన వారు భయపడకుండా వెంటనే పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. వేధింపులకు గురైన వారు రుణాలు కట్టవలసిన అవసరం లేదని, ఫిర్యాదు చేస్తే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అక్రమ లోన్ యాప్‌ల వేధింపులకు గురైన వారు నిస్సందేహంగా పోలీసులను ఆశ్రయించాలి. చట్టం వారికి పూర్తి రక్షణ కల్పిస్తుంది. భయం వీడి, న్యాయం కోసం పోరాడటం ద్వారా ఇతరులకు కూడా ఆదర్శంగా నిలవవచ్చు.

### రూ.కోటి సంపాదించడమే మీ కల అయితే

## ఇంతకు మించిన మార్గం లేదు!

ప్రతి నెలా చిన్న మొత్తంతో పెద్ద నిధిని నిర్మించాలనుకునే వారికి సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (ాxూ) ఉత్తమ మార్గంగా ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.మ్యూచువల్ ఫండ్ ద్వారా క్రమశిక్షణతో పెట్టుబడి పెడితే దీర్ఘకాలంలో గణనీయమైన సంపద సృష్టించుకోవచ్చని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. పెట్టుబడి విధానం చాలా సులభం. పెట్టుబడిదారు ప్రతి నెలా ఒక నిర్ణీత మొత్తాన్ని మ్యూచువల్ ఫండ్‌లో పెట్టాలి. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా రాబడులు మారుతూ ఉన్నప్పటికీ, దీర్ఘకాలంలో సగటున 12 శాతం వరకు రాబడి పొందే అవకాశముందని నిపుణుల అంచనా. ముఖ్యంగా సమయం ఎక్కువగా ఉంటే కంపౌండింగ్ ప్రభావం వల్ల చిన్న పెట్టుబడులు కూడా భారీ నిధిగా మారే అవకాశం ఉంటుంది.ఉదాహరణకు ఒక పెట్టుబడిదారు నెలకు రూ.4,000 చొప్పున ాxూ చేస్తూ 30 సంవత్సరాలు కొనసాగిస్తే మొత్తం పెట్టుబడి రూ.14.40 లక్షలు అవుతుంది. సగటు 12 శాతం రాబడి వస్తుందని భావిస్తే, కాలపరిమితి ముగిసే సరికి సుమారు రూ.1.23 కోట్ల నిధి సమకూరుతుంది. ఇందులో





పెట్టిన మూలధనం కంటే దాదాపు రూ.1.08 కోట్ల వరకు లాభం పొందే అవకాశం ఉంటుంది. దీర్ఘకాలం పెట్టుబడి పెట్టడం వల్లే ఈ భారీ తేడా వస్తుంది.ఇక త్వరగా లక్ష్యాన్ని చేరుకోవాలనుకునేవారికి కూడా ాxూ ఒక మార్గం. నెలకు రూ.11,000 చొప్పున పెట్టుబడి పెడుతూ 20 సంవత్సరాలు కొనసాగిస్తే మొత్తం పెట్టుబడి రూ.26.40 లక్షలు అవుతుంది. ఇదే 12 శాతం అంచనా రాబడితో చూస్తే, కాలం ముగిసే సమయానికి సుమారు రూ.1.01 కోట్ల నిధి పొందే అవకాశం ఉంది. అంటే దాదాపు రూ.74 లక్షలకుపైగా సంపాదన కేవలం కంపౌండింగ్ ద్వారానే వస్తుంది. అయితే ాxూలో రాబడులు మార్కెట్‌కు అనుసంధానంగా ఉంటాయని గుర్తుంచుకోవాలి. కాబట్టి దీర్ఘకాల దృష్టితో, క్రమం తప్పకుండా పెట్టుబడి పెట్టడం అత్యంత కీలకం అని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. సరైన ఫండ్ ఎంపిక, ఓపిక, క్రమశిక్షణ ఉంటే చిన్న నెలవారీ పెట్టుబడితోనే పెద్ద ఆర్థిక లక్ష్యాలను చేరుకోవచ్చని వారు చెబుతున్నారు.

## రూ.10 వేలు పెడితే 10 లక్షలు

**-ఎస్బీఐ మ్యూచువల్ ఫండ్ మ్యాజిక్.. ఇన్వెస్టర్లకు కాసుల వర్షమే..**

స్టాక్ మార్కెట్ హెచ్చుతగ్గులతో సంబంధం లేకుండా, దీర్ఘకాలంలో కోటీశ్వరులు కావాలనుకునే వారికి మ్యూచువల్ ఫండ్స్ ఎప్పుడూ ఒక వరం లాంటివే. దేశంలోని అతిపెద్ద ఫండ్ హౌస్ అయిన ఎస్బీఐ మ్యూచువల్ ఫండ్‌కు చెందిన ఒక పాత పథకం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. 35 ఏళ్ల క్రితం ఈ ఫండ్‌లో చిన్న పెట్టుబడి పెట్టిన వారి తలరాతే మారిపోయింది. ఎస్బీఐ అత్యంత పాత పథకాల్లో ఒకటైన ాదీ× జూ+ ఎక్స్‌క్లూషనరీ స్ట్రాటజీ ఫండ్ సరికొత్త రికార్డులు సృష్టించింది. ఇది జనవరి 1, 1991లో ప్రారంభమైంది. ప్రారంభం నుండి సగటున ఏడాదికి 14.12శాతం రాబడిని ఇచ్చింది. 1991లో ఎవరైనా ఈ ఫండ్‌లో కేవలం రూ. 10,000 ఏకమొత్తంగా పెట్టుబడి పెట్టి ఉంటే, ఫిబ్రవరి 2026 నాటికి దాని విలువ అక్షరాలా రూ. 10,31,930.. అంటే పెట్టుబడిపై దాదాపు 100 రెట్ల లాభం లభించింది.



**పెట్టుబడి పెట్టడం ఎలా?**

ఈ ఫండ్‌లో చిన్న ఇన్వెస్టర్లు కూడా భాగస్వాములు కావచ్చు.. నెలకు కేవలం రూ. 500 తో పెట్టుబడి ప్రారంభించవచ్చు.కనీసం రూ.1,000 ఏకమొత్తంగా పెట్టుబడి పెట్టవచ్చు. ప్రస్తుతం ఈ ఫండ్ ఏకంగా రూ.5,514.13 కోట్ల ఆస్తులను నిర్వహిస్తోంది.

**ఎక్కడ ఇన్వెస్ట్ చేస్తుంది?**

ఈ ఫండ్ కేవలం లాభాల కోసమే కాకుండా పర్యావరణ, సామాజిక బాధ్యత కలిగిన దిగ్గజ కంపెనీలలో పెట్టుబడి పెడుతుంది. దీని పోర్ట్‌ఫోలియోలో ప్రధానంగా..
బ్యాంకింగ్: బ్యాంక్ (9.08శాతం), బ్యాంక్ (8.33శాతం),5.04శాతం).
టెక్నాలజీ: ఇన్ఫోసిస్ (6.27శాతం).
రంగాలు: ఆర్థిక సేవలు (36.5శాతం), ఆటోమొబైల్స్ (11.13శాతం), ఐటీ (10.13శాతం).

**రిస్క్ అలర్ట్**

మ్యూచువల్ ఫండ్ నిపుణుల ప్రకారం.. ఈ ఫండ్ రాబడి అద్భుతంగా ఉన్నప్పటికీ, దీని రిస్క్ మీటర్ చాలా ఎక్కువ సూచిస్తోంది. అంటే మార్కెట్ ఒడిదుడుకులు ఈ ఫండ్‌పై ప్రభావం చూపుతాయి. దీర్ఘకాలిక లక్ష్యాలు ఉన్నవారికి మాత్రమే ఇది అనుకూలం. ఓపికతో దీర్ఘకాలం పెట్టుబడి పెడితే మార్కెట్ ఎలా సంపదను సృష్టిస్తుందో చెప్పడానికి ఈ ఎస్బీఐ ఫండ్ ఒక చక్కని ఉదాహరణ.

### ఈ బ్యాంకుల క్రెడిట్ కార్డులు

## వాడుతున్నారా..? ఆఫర్లన్నీ బంద్




క్రెడిట్ కార్డులు వాడేవారికి బ్యాంకులు బిగ్ షాకిచ్చాయి. క్రెడిట్ కార్డు ఉన్నవారికి ఇస్తున్న ఆఫర్లు, క్యాష్ బ్యాక్స్, డిస్కౌంట్లు, రివార్డు పాయింట్స్‌లో కోత విధించాయి. కార్డులపై ఇస్తున్న వివిధ బెనిఫిట్స్‌ను భారీగా తగ్గించేశాయి. వీటి కోసమే చాలామంది క్రెడిట్ కార్డులను వాడుతూ ఉంటారు. ఇప్పుడు వాటిల్లో కోతలు విధించడంతో కస్టమర్లు నిరాశ చెందుతున్నారు. ప్రముఖ బ్యాంకులైన ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంక్‌లు క్రెడిట్ కార్డులపై అందిస్తున్న వివిధ ఆఫర్లను కట్ చేశాయి. గత ఏడాది నంచి కొన్నింటిని తొలగించేస్తున్నాయి. టికెట్లపై ఇచ్చే వన్ ప్లస్ వన్ ఆఫర్లు, తగ్గింపులను కొన్ని బ్యాంకులు పూర్తిగా నిలిపివేశాయి. ఇక ఏదైనా కొనుగోలు చేసినప్పుడు ఇచ్చే రివార్డ్ పాయింట్స్‌ను తగ్గించేశాయి.
ఎస్బీఐ గతంలో 5 పాపులర్ కార్డులపై ఏడాదికి 8 సార్లు ఫ్రీ డొమెస్టిక్ లాంజ్ సౌకర్యాలు అందించగా.. ఇప్పుడు దానికి 4కు తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇక ఐసీఐసీఐ బ్యాంక్ తన ప్లాటినమ్ కార్డులపై ఇచ్చే బుక్ మై షో టికెట్స్ బెనిఫిట్స్‌ను పూర్తిగా తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇక రివార్డ్ పాయింట్స్ పరిమితిని కూడా తగ్గించింది.

## బాబానగర్‌లో డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

### సాయిజెన్ శేఖర్



**కాప్రా, ఫిబ్రవరి 25 (నినాదం) :** నాచారం సర్కిల్ నాచారం డివిజన్ బాబా నగర్ లో చాలా కాలంగా డ్రైనేజీ సమస్యలతో ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు సమస్య పరిష్కరించకుండానే కొత్త సిమెంట్ రోడ్లు వేశారని స్థానికులు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ బాబా నగర్ లో పర్యటించారు. సమస్య ఉన్న అన్ని వీధుల్లో తిరిగి చూడడం జరిగింది. సమస్య పరిష్కారానికి తక్షణమే మ్యాన్ హోల్ టు మ్యాన్ హోల్ డీప్ క్లీనింగ్ చేసి స్టిల్ టు తొలగించాలని అలాగే ఏవైనా ఆటంకం ఉంటే తక్షణమే రిపేర్ చేయించాలని డీజీఎం వేణుగోపాల్ కు తెలిపారు. సమస్య పరిష్కారం కానీ ఎడల తక్షణమే ఒక అడుగు డ్రైనేజీ లైన్ ఏర్పాటు కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాబా నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా రంగనాయక స్వామి ఉత్సవాలు



**కొల్చారం, ఫిబ్రవరి 25( నినాదం):** మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో రంగనాయక స్వామి ఉత్సవాల కు ఘనంగా ఏర్పాటు చేశారు. 17 వందల శతాబ్దంలో రెడ్డి రాజుల కాలంలో నిజాం రాజులచే ఆడపులిగా పిలవబడ్డ రాణి శంకరమ్మ దత్తత పుత్రుడైన రాజ సదాశివరెడ్డి కాలంలో ఆలయం నిర్మించ బడినదిగా చరిత్ర ద్వారా తెలియవస్తుంది.ఇక్కడి స్వామి వారి విగ్రహం పూర్తిగా శ్రీరంగంలోని స్వామివారిని పోలి ఉండడం కనిపిస్తుంది.స్వామి వారి పక్కనే 12 మంది ఆళ్వార్లు కనిపిస్తారు. శ్రీరంగం నుంచి మహా ప్రసాదాన్ని తీసుకువచ్చి,అఖండ దీపములచే స్వామివారిని నెలకొల్పారు.పూర్తి రాతి కట్టడం డంగు సున్నంతో నిర్మించబడ్డ దేవాలయం కొంతమేర దెబ్బ తినడం జరిగింది.దీంతో భక్తుల సహకారంతో రంగనాయక భజన మండలి,ఆలయ అభివృద్ధి సమితి ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేపట్టి పునర్నిర్మాణం గావించారు.

**పూజా కార్యక్రమాలు..**

సంప్రోక్షణ కార్యక్రమం రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం పూజారుల ద్వారా పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. 26 గురువారం రోజున గణపతి పూజ, పుణ్యా వచనం,వాస్తు హోమం,ఉత్సవ విగ్రహాల ఊరేగింపు ఉంటుంది. 27 శుక్రవారం వేద పారాయణం ద్వారా తోరణ, విష్ణు సహస్ర పారాయణం పూజాది కార్యక్రమాలు.28 శనివారం ధ్వజ కుంభ ఆరాధన,మహా పూర్ణాహుతి, విగ్రహ మూర్తి స్థాపన కార్యక్రమాలు జరగనున్నాయి మూడు రోజుల పాటు నిత్య హోమం జరగనుంది.ఇందుకు సంబంధించి ఆలయ అభివృద్ధి సమితి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

## సంజీవ ఆంజనేయ స్వామి యంత్ర విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 25 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని ప్రకాశం పంతులు నగర్‌లో గల హనుమాన్ దేవాలయంలో శ్రీ సంజీవ ఆంజనేయ స్వామి యంత్ర విగ్రహ ప్రతిష్ట, పూర్ణాహుతి మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజులరామారం మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినేత, యాదిరెడ్డి, గుండురావు, ఆలయ కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పరీక్షలు పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించిన కలెక్టర్





**మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 25 (నినాదం):** బుధవారం నుండి మొదలైన ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణను పరిశీలించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని శామీర్ పేట్ మండలంలోని తూంకుంటలోని సాయితేజ జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీ, ఉప్పర్ పల్లిలోని ఎక్సెలెన్సియా జూనియర్ కాలేజీలలో జరుగుతున్న ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ పరీక్షలు సజావుగా నిర్వహించేలా చూడాలని కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షలు జరుగుతున్న తరగతి గదులలో తిరిగి విద్యార్థులు పరీక్ష వ్రాయడాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన మంచినీరు, లైట్లు, ఫ్యాన్లు, మెడికల్ సౌకర్యాలు ఉన్నాయా అని జిల్లా ఇంటర్మిడియెట్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో మొత్తం ఎంత మంది పరీక్ష వ్రాసే విద్యార్థులు ఉన్నారని, అందులో గైరుహాజరు ఎంతమంది అని అడిగి తెలుసుకున్నారు. సిసి కెమెరాలు పని చేస్తున్నాయా అని పరిశీలించి, సిసి కెమెరాల డిస్ ప్లే రూం నుండి ప్రతి పరీక్ష గదిని పరిశీలించారు. పరీక్షా పత్రాలను ఏ సమాయానికి ఓపెన్ చేసారని, పరీక్షలకు నిర్ణీత సమయానికన్నా ఐదు నిమిషాల తర్వాత కూడా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతించారా అని కాలేజీ యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి కిషన్, శామీర్ పేట్ మండల తహాసీల్దారు సుచరిత, తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు చర్యలు చేపట్టాలి





### ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

### దుండిగల్ సర్కిల్ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా నిర్వహించిన బిజెపి నేతలు

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 25 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ సర్కిల్ బిజెపి ఆధ్వర్యంలో సర్కిల్ పరిధి అన్ని గ్రామాలలో దోమల నివారణ పై గతంలో ఎన్ని ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోకపోవడంతో కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు. దుండిగల్ సర్కిల్ బిజెపి అధ్యక్షులు పిసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నాడు బీఆర్ఎస్ పార్టీ, నేడు కాంగ్రెస్ పార్టీ కలెక్షన్ ల మీద తప్ప ప్రజా సమస్యల మీద పట్టింపు లేని పాలన అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఏ రాష్ట్రానికి వెళ్లిన దోమల అనేది కనిపించడం లేదు కానీ తెలంగాణలో హైదరాబాద్ చుట్టుపక్కల ఏ ఊరికి వెళ్లిన, బస్తికి వెళ్లిన దోమల సమస్య తప్పడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దోమలు విపరీతంగ పెరగడం వల్ల ప్రశాంతంగా ఆరు బయట కూర్చోనివ్వడం లేదు. చిన్నతనంలో ఓపెన్ మోరీలు ఉన్న పశువుల పేడ తో ఇంటి ముందు కల్లాపి చల్లిన చూడడానికి ఒక దోమ ఉండేది కాదు. సాయంత్రం వేళలో బస్తి వాసులందరు ఆటలు పాటలు, ఆకాశంలో నక్షత్రాలను లెక్కపెట్టుకుంటూ ప్రశాంతంగా గడిపేది. ప్రస్తుత రోజుల్లో ఆరుబయట ఏమో గాని ఇంట్లో అర్ధరాత్రి ప్రశాంతంగా నిద్ర పోదామన్నా ఐదు నెంబర్ ఫ్యాన్ పెట్టినా కూడా దోమల ఉధృతి భరించలేని పరిస్థితి ఉంది. వెంటనే ఈ దోమలు నివారణపై రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని దోమల నివారణ కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దోమలు అంటే చెప్పడానికి చిన్న చూపు, చులకన అనిపించవచ్చు కానీ కుటుంబ సభ్యులతో బస్తీ వాసులతో ప్రశాంతంగా మానసికంగా కూర్చొని ఇంట్లో ప్రశాంతంగా నిద్రపోలేని పరిస్థితి ఏర్పడింది. మున్సిపల్ పరిధి ప్రతి గ్రామంలో, ప్రతి గేటెడ్ కమ్యూనిటీలలో, మెయిన్ రోడ్ల వెంట కాకుండా గల్లీ గల్లీలో దోమలు నివారణ చర్యలు చేపట్టాలని దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ను మరోసారి మెమోరాండం ఇచ్చి కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఏ మల్లేష్ యాదవ్,ధమ్మగారి ప్రభాకర్ రెడ్డి,సర్కిల్ బీజేపీ ఉపాధ్యక్షులు ఎంబరి ఆంజనేయులు, ఉపాధ్యక్షురాలు నడికట్ల రోజా,బిజెపి సర్కిల్ ప్రధాన కార్యదర్శి తురాయి భాను గౌడ్, మున్సిపల్ కార్యదర్శి తలారి రాజ్ కుమార్,నాగమణి, అతిల్ తదితరులు పాల్గొన్నారు.


## పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 25 (నినాదం):** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించే క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం పరీక్షల తొలి రోజున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, షాహిన్ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును, పరీక్షల నిర్వహణ విధానాన్ని నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచారా లేదా అన్నది పరిశీలించారు. సీసీటీవీ నిఘా మధ్య ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం, మెడికల్ కిట్‌తో ఏఎన్ఎం అందుబాటులో ఉండటం, టాయిలెట్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షలు పూర్తైన వెంటనే ఆన్సర్ షీట్లను తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు సురక్షితంగా తరలించాలని సూచించారు. ఎలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో సంబంధిత పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మరియు అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు పూర్తి చేయాలని వినతి



**కాప్రా, ఫిబ్రవరి 25 (నినాదం) :** కాప్రా సర్కిల్ చర్లపల్లి మరియు కుషాయిగూడ డివిజన్‌లలో కొనసాగుతున్న పలు పెండింగ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ రాధిక గుప్తా ను మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ వినతి పూర్వకంగా కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ పెండింగ్ పనులను త్వరలోనే పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### మరియాపూర్‌లో సాగుచేస్తున్న పంటలను పరిశీలించిన భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ డైరెక్టర్



**వికారాబాద్, ఫిబ్రవరి 25(నినాదం ):** జిల్లా పరిధిలోని పూడూర్ మండలం మరియాపూర్ గ్రామంలో సాగుచేస్తున్న పంటలను భారతీయ నూనె గింజల పరిశోధన డైరెక్టర్ ముత్తూరు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తదితరులు బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని ఆశించిన దిగుబడులను అందించాలని ఈ సందర్భంగా వారు స్థానిక రైతులకు సూచించ్చారు. ముఖ్యంగా శాస్త్రవేత్తల సూచనలను విధిగా పాటించి దిగుబడుల్లో నాణ్యతను పెంచాలని అన్నారు. నేడు ఆహార దాన్యాలతో పాటు స్వచ్ఛమైన వంట నూనె ఆవశ్యకతను గుర్తించాలని అన్నారు. విత్తనాల ఎంపికలో రైతులు తగిన జాగ్రతలు పాటించాలని నిపుణుల సహలహాలతో విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. నూనె గింజల దిగుబడిని పెంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించాలి

### కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి



**కాప్రా, ఫిబ్రవరి 25 ( నినాదం ) :** శానిటేషన్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి కాప్రా సర్కిల్ సాకెట్ మెయిన్ రోడ్డు లో రోడ్లు ఊడుస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది మరియు సంబంధిత ఇంచార్జ్ ఎస్ ఎఫ్ ఏ అంజలిని ప్రధాన రోడ్డు మరియు కాలనీల శుభ్రత గురించి అడిగి తెలుసుకున్నారు. ఆదర్శనగర్ గార్బేజ్ ట్రాన్స్పోర్ట్ స్టేషన్ ను సందర్శించి స్వచ్ఛ ఆటో వారు రోజువారి ఇంటింటి నుండి చెత్త సేకరణ గురించి తెలుసుకొని ప్రతి స్వచ్ఛ ఆటో వారు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించేట్టు చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వంపుగూడ డివిజన్ లోని శ్రీనివాస కాలనీ డాబా గార్డెన్ లో చెత్త సేకరణ చేస్తున్న స్వచ్ఛ ఆటో వారిని కలిసి మరియు కాలనీ అసోసియేషన్ వారిని కలిసి చెత్త సేకరణ విషయాలను అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛ ఆటో అతను రోజు విడిచి రోజు వస్తున్నట్టుగా తెలిపినందుకు ఇప్పటినుండి రోజు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించాలని అందుకు అధికారులతో పాటు కాలనీ వారు కూడా సహకరించాలని తెలియజేశారు. దాబా గార్డెన్ ప్రధాన రహదారి లోపల ప్రభుత్వ స్థలంలో సెకండరీ ట్రాన్స్ఫర్ స్టేషన్ ఏర్పాటు చేయుటకు కావలసిన ప్రభుత్వ స్థలాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ శ్రీహరి, డిఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రవి, సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, రామ్ కి సంస్థ క్లస్టర్ ఇంచార్జ్ వేణు ఎల్బీనగర్ జోనల్ ఇంచార్జ్ కృష్ణ, సర్కిల్ ఇంచార్జ్ నవీన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ



**కొల్చారం, ఫిబ్రవరి25( నినాదం):** మెదక్ జిల్లా కొల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేసి మార్కింగ్ ఇవ్వడం జరిగింది ఈ యొక్క భవనంనిర్మాణం వల్ల మహిళలు మీటింగులు మరియు వారి అభివృద్ధి కోసం చర్చించుకోవడానికి దోహదంపడతాది ఈ నిధులు ఎంజీఎన్ఆర్ఇజీఎస్ ద్వారా పది లక్షల రూపాయలు మన గ్రామానికి శాంక్షన్ కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి ఫణీంద్ర కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ ఉప సర్పంచ్ చలం నర్సింహులు వాడు సభ్యులు సదాల నర్సింలు మానేపల్లి సావిత్రి కాదూరి సుశీల రామంజం రామ మహిళా సంఘ సభ్యులు చలం నాగరాణి కాదూరు శోభ మహిళా సంఘం సి ఏ అశోక్ కౌడిపల్లి లక్ష్మి దాది నగరానికి కన్నెబోయిన అనిత స్కూల్ చైర్మన్ నాగమణి బక్కి బాణయ్య గ్రామ యువకులు చింతల సురేందర్ చలం రాములు దాది కృష్ణ పితిరి శీను తిమ్మకుపల్లి సుధాకర్ కదూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

### ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీచేసిన కలెక్టర్ రాహుల్ రాజ్



**కొల్చారం, ఫిబ్రవరి 25(నినాదం):** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించే క్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం పరీక్షల తొలి రోజున కొల్చారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును, పరీక్షల నిర్వహణ విధానాన్ని నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచారా లేదా అన్నది పరిశీలించారు. సీసీటీవీ నిఘా మధ్య ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం, మెడికల్ కిట్‌తో ఏఎన్ఎం అందుబాటులో ఉండటం, టాయిలెట్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షలు పూర్తైన వెంటనే ఆన్సర్ షీట్లను తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు సురక్షితంగా తరలించాలని సూచించారు. ఎలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ తనిఖీలో సంబంధిత పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాలయాలు.. అభివృద్ధికి హేతువులు





### పేద విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయం

### జవహర్‌నగర్ మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్

**జవహర్‌నగర్, ఫిబ్రవరి 25 (నినాదం):** ప్రభుత్వ విద్యాలయాలు విద్యార్థుల అభివృద్ధికి హేతువులని పేద విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయమని జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ తెలిపారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ సందర్శించి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పరీక్ష గణితులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రభుత్వ విద్యాలయాలు విద్యార్థుల అభివృద్ధికి హేతువులు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలని తద్వారా విద్యార్థుల్లో నైపుణ్యం తో పాటు మెలుకువలు పెంపొందించుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిపుణులైన ఉపాధ్యాయులు, నైపుణ్య శిక్షణతో విద్యను అందిస్తారని నైపుణ్యాభివృద్ధికి ఉపాధ్యాయులు పెద్దపీట వేస్తారన్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే అభ్యసనం ఉత్తమంగా తీర్చిదిద్ద బడుతుందని తెలిపారు. అనంతరం పాఠశాలలోని 150 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆణిముత్యాల పేరిట పదివేల రూపాయలు నగదు బహుమతిని అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి శెట్టి మహేష్ గుప్తా, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, కోట శ్రీనాథ్ గుప్తా, గడ్డమీద విజయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఖాజా మొయినుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు లక్ష్య సాధనకు కృషి చేయాలి

### • జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్




**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి25 (నినాదం):** జిల్లాలో నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ సాగు జరిగేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ ప్రసాద్ ఏ ఈ ఓ లకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా 3,750 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యం కాగా, ఈ దిశగా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. కలెక్టరేట్ సముదాయంలోని ఆడిటోరియంలో బుధవారం వ్యవసాయ, ఉద్యానవన, సెరికల్చర్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓ లతో ఆయిల్ పామ్ సాగు పురోగతిపై క్లస్టర్ల వారీగా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంతో లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే జిల్లాలో 1,850 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు జరిగిందని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు లాభాలపై రైతులకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించి , లక్ష్యానికి మించి అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. అదేవిధంగా యూరియాకు ఎలాంటి కొరత లేదని సరిపడి యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్ణిత సమయంలోగా చేయాలనీ సూచించారు. రైతు బీమా కు సంబంధించి క్లియర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సోమేశ్వర్, గోద్రెజ్ సంస్థ జనరల్ మేనేజర్ స్వీటీ , ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు,ఏ.డి ఏ లు, ఏ.ఈ.ఓ లు పాల్గొన్నారు.

## మరకత లక్ష్మీ గణపతికి విశేషపూజలు



**అల్వాల్, ఫిబ్రవరి 25 (నినాదం):** కానాజీ గూడ డైరీ ఫార్మ్ రోడ్లో వెలిసినమరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలోప్రపంచంలో అరుదైన అత్యంత విశిష్టమైన మరకతముతోమలచిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి వేకువ జామున నుండే సుప్రభాత సేవ, ప్రత్యేక అర్చనలు ,32 ఔషధీకృత ద్రవ్యాలతో విశేష అభిషేకాలు, లక్ష్మీ గణపతి మూల మంత్రం, శ్రీ మహా లక్ష్మీ హోమం నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వహక్కులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి .ఆయన మాట్లాడుతూ 200 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని భక్తులు సహ కరించి, ఈ బృహత్ కార్యక్రమంను విజయవంతం చేయాలని భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆరంజ్యోతి, భక్తులు పాల్గొన్నారు.


# పారదర్శకంగా, కట్టుదిట్టంగా ఇంటర్ పరీక్షల నిర్వహణ

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ఫిబ్రవరి 25 (నినాదం)**

జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. బుధవారం ప్రారంభమైన పరీక్షల సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (కళలు, వాణిజ్య విభాగం)తో పాటు ముకరంపురాలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు.కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, సీసీ కెమెరా పర్యవేక్షణ వ్యవస్థ, హాల్ టికెట్ల తనిఖీ విధానం, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు. పరీక్షలు సజావుగా సాగేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అక్రమాలకు ఎలాంటి అవకాశం లేకుండా చూడాలని ఆదేశించారు. జవాబు పత్రాల రవాణాలో పటిష్ట భద్రతా చర్యలు పాటించాలని పేర్కొన్నారు. పరీక్షల కాలమంతా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.జిల్లాలో వృత్తి విద్య కోర్సులు సహా మొత్తం 15,389 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా, తొలి రోజు 14,989 మంది పరీక్షలు రాశారు. 400 మంది గైర్హాజరయ్యారు. అక్రమాల ఘటనలు ఎక్కడా నమోదు కాలేదు అన్నారు.



## స్కూల్ వాహనం బోల్తా విద్యార్థులకు గాయాలు

### డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమా?

**మల్లాపూర్, ఫిబ్రవరి 25 (నినాదం) :**

స్కూల్‌కు విద్యార్థులను తీసుకెళ్తున్న టాటా ఏస్ వాహనం బుధవారం మల్లాపూర్ మండల కేంద్రంలో అదుపుతప్పి పంట పొల్లాల్లో బోల్తా కొట్టిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వాల్గొండ గ్రామం నుండి మల్లాపూర్ ఓ ప్రైవేట్ పాఠశాలకు విద్యార్థులను తరలిస్తున్న ఈ వాహనం మోడల్ స్కూల్ రోడ్డు సమీపంలో ప్రమాదానికి గురైంది. వాహనంలో సుమారు 15 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన విద్యార్థులను మల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన చికిత్స నిమిత్తం జగిత్యాల ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. రోజూ స్కూల్‌కు వెళ్లే చిన్నారులు ప్రమాదంలో గాయపడటం తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగించింది. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. స్కూల్ వాహనాల భద్రతపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. చిన్నారుల ప్రాణాలతో నిర్లక్ష్యం చేయరాదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





## అయ్యప్పస్వామి దేవాలయంలో చైర్మన్ ప్రత్యేక పూజలు

### చైర్మన్ ను సన్మానించిన ఆలయ చైర్మన్ జయేందర్

**జమ్మికుంట, ఫిబ్రవరి 25 (నినాదం)**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన నిత్య గణపతి హోమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ప్రత్యేక పూజలను నిర్వహించారు .మొదటిసారి చైర్మన్గా ఎన్నికైన తదుపరి అయ్యప్ప స్వామి దేవాలయాన్ని దర్శించుకున్న ప్రశాంత్ కుమార్ ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించిన జయందర్ గురుస్వామి. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి వారి ఆశీర్వాదంతో జమ్మికుంట పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు.

**సంక్షేమం అభివృద్ధి దిశగా పాలకవర్గం అడుగులు**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి పలు వార్డులను సందర్శించిన నూతన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ పలు వార్డులలో పలువు రు వర్షాల సమయంలో డ్రైన్ సమస్య రానున్న ఎండాకాలం నీటి ఎద్దడి గురించి వివరించగా సానుకూలంగా స్పందించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ కొత్త రోడ్డు డ్రైన్ కోసం కృషి చేస్తామని నీటి సమస్య తలెత్తకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జావేద్ కౌన్సిలర్లు కొలకాని రాజు, అజయ్, గుర్రం పరశురామ్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

## ఏళ్ళ నాటి నుండి కానరాని రోడ్డుకి మోక్షం

### పేద ప్రజల సౌకర్యం కోసం నిర్మాణం .. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుభాష్

**బుగ్గారం, ఫిబ్రవరి 25(నినాదం )**

ఏళ్ల నుండి కానరాని రోడ్డుకు మోక్షం ఏర్పడదని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతో రోడ్డు లేక ఇబ్బంది పడ్డ పేద ప్రజల సౌకర్యం కోసం గంగాపూర్ నుండి యశ్వంతరావుపేట్ వరకు తారు రోడ్డు చేపట్టామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుభాష్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఈ రోడ్డు నిర్మాణాన్ని రాజకీయం స్వలాభం కోసం నిర్లక్ష్యం చేశారని ప్రజలు రవాణా కోసం ఎంతో ఇబ్బందుల పాలయ్యారని తెలిపారు. బుగ్గారం మండలం గా ఏర్పడి దాదాపు తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న గంగాపూర్ ప్రజలు మండలం వైపు రావడానికి సరైన రోడ్డు మార్గం లేక ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని ఈ రోడ్డు నిర్మాణంతో వారికి



చాలా సౌకర్యార్థంగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతో ఈ రోడ్డు సాంక్షన్ ఏర్పడిందని తప్పకుండా నిర్మాణం చేపట్టి పేద ప్రజలకు రవాణా సౌకర్యం ఏర్పరచాలని సూచించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసమే పాటుపడుతుందని ఇందిరమ్మ ఇల్లు వృద్ధాప్య పెన్షన్లు రకరకాల ప్రభుత్వ పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు న్యాయం చేస్తుందని తెలిపారు.

# ట్రాఫిక్ సమస్యలపై తక్షణ స్పందనకు ప్రత్యేక వేదిక

## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లో నూతన స్వాగత కౌంటర్, ఫిర్యాదు పరిష్కార కేంద్రం ప్రారంభించిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**కరీంనగర్, ఫిబ్రవరి 25(నినాదం )**

నగర ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించాలనే ఉద్దేశంతో కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు, చేసిన నూతన స్వాగత కౌంటర్, ఫిర్యాదు పరిష్కార కేంద్రాన్ని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు తమ ఫిర్యాదులను నేరుగా అధికారులకు తెలియజేసే వేదికగా ఈ కేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కేంద్రంలో ట్రాఫిక్ ఉల్లంఘనలు, వేధింపులు తదితర అంశాలపై ఫిర్యాదులు స్వీకరించబడతాయి. నగర ట్రాఫిక్ నియంత్రణకు




సంబంధించి సూచనలు, సలహాలు అందించే అవకాశం కల్పించారు. అందిన ప్రతి ఫిర్యాదును నమోదు చేసి నిర్ణీత గడువులో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.అదనంగా, చలాన్ల వివరాలు, రహదారి భద్రతా నియమాలపై అవగాహన వంటి ట్రాఫిక్ సేవలన్నీ ఒకే చోట అందుబాటులో ఉంచారు.పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ వెంకటరమణ, భీంరావు, ట్రాఫిక్ సహాయ పోలీసు కమిషనర్ యాదగిరిస్వామి, ఇన్స్పెక్టర్ కరీముల్లా ఖాన్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్మన్‌కు పెయింటర్ అసోసియేషన్ ఘన సన్మానం

**జమ్మికుంట, ఫిబ్రవరి 25 (నినాదం)**

జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో పెయింటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి పెయింటర్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కే రవీందర్ నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, కార్మిక వర్గాల సంక్షేమం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. పెయింటర్ వృత్తిదారుల సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జమీర్, శ్యామ్, శ్రీనివాస్, మొగిలి, అస్మాన్, బిపిన్, గుడ్డు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.పెయింటర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, తమ వృత్తి సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ చైర్మన్ సహకారం కోరుతూ, భవిష్యత్తులో పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ముగిసింది.



## ప్రశాంతంగా మొదలైన ఇంటర్మీడియట్ పరీక్షలు

### అన్ని ఏర్పాటు చేసిన అధికారులు

**జమ్మికుంట, ఫిబ్రవరి 25 (నినాదం)**

జమ్మికుంట వీణవంక మండల కేంద్రాలలో బుధవారం నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణం లో ప్రారంభమయ్యాయి. జమ్మికుంట పట్టణంలో ఇంటర్మీడియట్ విద్య అభ్యసించే విద్యార్థుల యొక్క వార్షిక పరీక్షలు నేటి బుధవారం నుండి ప్రారంభమయ్యాయి. దీనికిగాను ప్రతి సెంటర్లో విద్యార్థులకు అవసరమైన ఏర్పాట్లు చేయడంతో పాటు అత్యవసర చికిత్సలు అందించేందుకు వైద్య సిబ్బందిని సైతం అందుబాటులో ఉంచినట్టు జమ్మికుంట ఎగ్జామినేషన్ ఇంచార్జ్ డి మహేష్ తెలిపారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 238 మంది విద్యార్థులకు, కాకతీయ జూనియర్ కళాశాల లో 322 మంది విద్యార్థులకు, స్రవంతి జూనియర్ కళాశాలలో 235 మంది విద్యార్థులకు పరీక్ష రాసే విధంగా సీట్ అలాట్మెంట్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి గంట ముందు చేరుకొని తమకు కేటాయించిన సీట్లో కూర్చొని ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని పేర్కొన్నారు. నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కావడంతో బస్టాండ్ తో పాటు ఎగ్జామినేషన్స్ సెంటర్ల వద్ద విద్యార్థుల సందడి నెలకొంది. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్షా నిర్వహణ చేయడం జరుగుతుందని ఈరోజు 500 మంది జనరల్ విద్యార్థులతో పాటు రెండు వందల మంది ఒకేషనల్ విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు కస్టోడియన్ మహేష్ తెలిపారు. కేంద్రాల వద్ద ప్రజలు ఉండకుండా పోలీసులు 144 సెక్షన్ ను విధించారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని ప్రజాప్రతినిధులతో పాటు పోలీస్ అధికారులు పేర్కొన్నారు. బుధవారం జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 229 మంది విద్యార్థులకు గాను 9 మంది విద్యార్థులు గైహాజరయ్యారు. అదేవిధంగా కాకతీయ జూనియర్ కళాశాలలో 239 మందికి గాను 33 మంది ఆబ్సెంట్ కాగా స్రవంతి జూనియర్ కళాశాలలో 227 మందికి గాను ఎనిమిది మంది గైరాజరయ్యారు.

## మహిళల ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోండి

### పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణ చట్టంపై అవగాహన పెంపు అవసరం

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**కరీంనగర్, ఫిబ్రవరి 25(నినాదం )**



మహిళల నుంచి అందే ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించి సముచిత చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం–2013పై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారిత కేంద్రం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కమిటీ సభ్యుడు రాజారెడ్డి చట్టంలోని ముఖ్య అంశాలు, మహిళల రక్షణకు దాని ప్రాముఖ్యత, నివారణ చర్యలు మరియు ఫిర్యాదు విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు కలెక్టర్ మండల స్థాయిలో మండల అభివృద్ధి అధికారులను, మున్సిపల్ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లను నోడల్ అధికారులుగా వ్యవహరించాలని తెలిపారు. ప్రతి కార్యాలయంలో అంతర్గత ఫిర్యాదు కమిటీలు ఏర్పాటు చేసి, ఫిర్యాదులను సమయానికి పరిష్కరించాలని ఆదేశించారు.పని ప్రదేశాల్లో మహిళలకు భద్రతతో కూడిన, ప్రశాంత వాతావరణం కల్పించడం అధికారుల బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి తదితర అధికారులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో యువ రైతు మృతి

### వేణుగోపాలరావు మృతితో జగ్గయ్యపల్లిలో విషాదం



**జమ్మికుంట, ఫిబ్రవరి 25 (నినాదం)**

వ్యవసాయ పొలం వద్దకు మందు కొట్టేందుకు వెళ్లి ఓ యువ రైతు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం లో చోటు చేసుకుంది. జగ్గయ్య పల్లి గ్రామానికి చెందిన గుజ్జ వేణుగోపాలరావు (45) అనే రైతు తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి పొలంలో మందు కొట్టే క్రమంలో గుండెపోటు కు గురయ్యాడు. పొలంలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. వేణుగోపాల్ రావు మృతితో జగ్గయ్యపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.




## నగర పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

### నిర్లక్ష్యం, అవినీతిపై కఠిన చర్యలు.. స్వచ్ఛ సర్వేక్షన్ 2026కు కరీంనగర్ సిద్ధం

### నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్, ఫిబ్రవరి 25(నినాదం )**

కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి పారిశుధ్య విభాగం పనితీరును సమీక్షించారు. స్వచ్ఛ్ సర్వేక్షన్–2026లో మెరుగైన స్థానం సాధించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని అధికారులకు ఆదేశించారు. నగరవ్యాప్తంగా వందశాతం చెత్త సేకరణ, తడి,పొడి చెత్త వేరు చేయడం, పొడి చెత్తను డ్రై రిసోర్స్ సెంటర్లకు, తడి చెత్తను కంపోస్టు కేంద్రాలకు తరలించడం వంటి చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. చెత్త సేకరణ కేంద్రాలు, జీవీపీ పాయింట్లు పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షణ పెంచాలని తెలిపారు. కొత్తగా విలీనమైన గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.ట్రేడ్ లైసెన్సుల జారీ, పెండింగ్ పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని, కమర్షియల్ ప్రాంతాల్లో చెత్త సేకరణ నిర్వహిస్తున్న సంస్థ పనితీరుపై ఫిర్యాదుల నేపథ్యంలో టెండర్ నిబంధనలు పాటించకపోతే నోటీసులు జారీ చేయాలని స్పష్టం చేశారు.పారిశుధ్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ఉదయం నుంచే క్షేత్రస్థాయిలో ఉండాలని, పర్యవేక్షకులు, ఎస్సెలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని పేర్కొన్నారు. నిర్లక్ష్యం లేదా అవినీతి నిరూపితమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రైనేజీల శుభ్రత, వాహనాల మరమ్మతులు, యంత్రాల సమర్థ వినియోగంపై దృష్టి సారించాలని తెలిపారు. కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, స్వచ్ఛ్ సర్వేక్షన్‌కు సంబంధించి విభాగాల వారీగా కార్యాచరణ ప్రారంభించి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. సెప్టిక్ ట్యాంకు శుభ్రపరిచే వాహనాలు బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేయకుండా కఠిన పర్యవేక్షణ ఉండాలని, ఉల్లంఘనలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. డంపుయార్డులో జరుగుతున్న బయో మైనింగ్ ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్, ఎంహెచ్ఓ సుమన్, పర్యావరణ ఇంజనీర్లు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.



## మార్చి 3న జరిగే రంగోలి ఫెస్టివల్‌ని విజయవంతం చేయండి

### పోస్టర్ ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్

### సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా కార్యక్రమం

### బ్రదర్స్ టీం - జమ్మికుంట

**జమ్మికుంట, ఫిబ్రవరి 25 (నినాదం)**

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో బ్రదర్స్ టీమ్ ఆధ్వర్యంలో మార్చి 3 న మెగా రంగ్ హోలీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలను రంగుల హరివిల్లుగా, సాంస్కృతిక ఉత్సాహంతో నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికి బ్రదర్స్ టీమ్ తరపున ఉచితంగా రంగులు, సంగీతం స్ప్రింక్లింగ్ వాటర్ సిస్టమ్ ఏర్పాటు చేసినట్లు బ్రదర్స్ టీం సభ్యులు తెలిపారు. విద్యార్థులు యువత ఉత్సాహంగా, సురక్షితంగా హోలీ పండుగను ఆనందించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ మున్సిపల్ కమిషనర్ ఎండి అయాజ్ హాజరై హోలీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువత ఐక్యతతో, ఆనందంగా పండుగ జరుపుకోవాలని సూచించారు. వేడుకల సందర్భంగా మద్యం, గుడ్లు, ధూమపానం వంటి ఇతరులకు హాని కలిగించే పదార్థాలు పూర్తిగా నిషేధించబడినట్లు నిర్వాహకులు స్పష్టం చేశారు. అందరూ నియమాలను పాటిస్తూ సంతోషంగా రంగుల పండుగను జరుపుకోవాలని కోరారు ఈ మెగా రంగ్ హోలీ ఉత్సవాన్ని బ్రదర్స్ టీం ఆర్గనైజర్స్ పాతకాల ప్రవీణ్, సింగిరెడ్డి రంజిత్ రెడ్డి, గట్టు సాయిరామ్, సామల వెంకట్ రెడ్డి, కొత్త గణపతి రెడ్డి, పనికారి మహేష్ ,మహేష్ ప్రణయ్, శివనాగరాజు, సందీప్, అఖిరానందన్ తదితరులు పాల్గొన్నారు..

## దహన సంస్కారాలకు అండగా చారిటబుల్ ట్రస్ట్

**మెట్‌పల్లి ఫిబ్రవరి 25 (నినాదం)**

పట్టణంలోని ఇంద్రనగర్ కాలనీలో పూరి గుడిసెలో నివాసం ఉంటున్న కాపర్లపాట రాజయ్య, బుధవారం మృతి చెందడంతో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఆర్థికంగా బలహీన స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి అండగా నిలిచింది ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ విషయం తెలుసుకున్న వెంటనే ట్రస్ట్ సభ్యులు స్పందించి, దహన సంస్కారాల కోసం రూ.5,000 విలువైన కట్టెలను అందజేశారు. అదే విధంగా కుటుంబానికి 25 కిలోల బియ్యాన్ని అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో సహాయం అందించిన ట్రస్ట్ సభ్యులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవలో ముందుండే ఫ్రెండ్స్ వెల్ఫేర్ ట్రస్ట్ సేవలు ఆదర్శప్రాయమని పలువురు అభిప్రాయపడ్డారు.



## డయాబెటిస్ రోగుల్లో పీఏడీపై అప్రమత్తత అవసరం

### ముందస్తు గుర్తింపు, సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదం నివారించవచ్చు

### డా ఎస్. శ్రీకాంత్ రాజు, సీనియర్ వాస్క్యులర్ శస్త్రచికిత్స నిపుణుడు

**కరీంనగర్, ఫిబ్రవరి 25(నినాదం )**

డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గే వ్యాధి (పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ – పీఏడీ)పై అవగాహన అత్యంత అవసరమని ఎస్. శ్రీకాంత్ రాజు తెలిపారు. ఆయన యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ విభాగం)లో సీనియర్ వాస్క్యులర్ శస్త్రచికిత్స నిపుణుడిగా సేవలందిస్తున్నారు.కరీంనగర్ యశోద హాస్పిటల్ లో బుధవారం రోజున జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, డయాబెటిస్ ఉన్నవారిలో పీఏడీ సమస్య వేగంగా పెరుగుతోందని పేర్కొన్నారు. ఈ వ్యాధి కారణంగా చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. కొందరిలో నరాల దెబ్బతినడం వల్ల




నొప్పి తెలియకపోవచ్చని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్ల నొప్పి, త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కాళ్ల రక్తపోటు పరీక్షలు, డాప్లర్ స్కాన్ వంటి నిర్ధారణ పరీక్షల ద్వారా సమస్యను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స చేయవచ్చన్నారు.రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచడం, పొగతాగడం పూర్తిగా మానడం, అవసరమైతే మందులు లేదా రక్తనాళాల విస్తరణ చికిత్స వంటి వైద్య విధానాలను అనుసరించడం అవసరమన్నారు. రోజూ పాదాలను పరిశీలించడం, చిన్న గాయాలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు.ముందస్తు అవగాహనతో పాటు సకాలంలో చికిత్స అందితే కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని డా. శ్రీకాంత్ రాజు స్పష్టం చేశారు.

# బంజారాల సంక్షేమంపై ప్రభుత్వ ప్రత్యేక దృష్టి

## అన్ని రంగాలలో బంజారాలు అభివృద్ధి చెందాలి

**సంత్ సేవాలాల్ మహారాజ్ మార్గంను అనుసరించాలి: మంత్రి దనసరి అనసూయ సీతక్క**





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ములుగు (నినాదం):** రాష్ట్రంలోని బంజారా కులస్తుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అన్ని రంగాలలో బంజారా కులస్తులు అభివృద్ధి చెందాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ గుడి హరిత హోటల్ పక్కన తెలంగాణ ప్రభుత్వం సద్గురుసంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి ఆలయ నిర్మాణానికి కేటాయించిన స్థలంలో సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 287వ జయంతి కార్యక్రమం అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంధాలయ చైర్మన్ బానోతు రవిచందర్, మున్సిపల్ చైర్మన్ చింత నిప్పుల చంద్రకళ బిక్షపతిలతో కలిసి ఆమె పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ జయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం హర్షించదగ్గ విషయమని, బంజారా కులస్తులు భవన నిర్మాణం ఏర్పాటు చేసుకోవడానికి ప్రత్యేక స్థలాన్ని కేటాయించడం జరిగిందని వివరించారు. రానున్న రోజులలో ప్రభుత్వం వారి సంక్షేమం కోసం వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. సమావేశానికి ముందు సీతక్క బంజారా భాషలో మాట్లాడి అబ్బురపరిచారు. ములుగు బంజారాల కుల పెద్ద పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ బంజారాలకు మద్దిమడుగు లో 20 ఎకరాల స్థలంలో గుడి నిర్మాణం కోసం కేటాయించినందుకు, ములుగు జిల్లా గట్టమ్మ వద్ద సుమారు 20 గుంటల స్థలం, ఆలయ నిర్మాణం కోసం పూర్తి సహకారాలు అందిస్తానని తెలిపినందుకు ములుగు జిల్లా బంజరాల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రి సీతక్కకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు పోరిక గోవింద్ నాయక్, పూజారులు రమేష్ గిరి మహారాజ్, కిషన్ మహారాజ్, ఐటిడిఏ అధికారి జనార్ధన్, రాహుల్, బంజారా కులస్తులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మెర ఘటనపై ఖనిలో కొవ్వొత్తుల ర్యాలీ

## రజక చిన్నారి మృతికి సంతాపం

## నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్





**గోదావరిఖని, ఫిబ్రవరి 25(నినాదం):** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరలో రజక కుటుంబంపై జరిగిన దాడిని ఖండిస్తూ, మృతి చెందిన రజక చిన్నారికి సంతాపంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు దామనపల్లి రాజేశం, కొండపర్తి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ, నాగర్ కర్నూల్‌లో జరిగిన దాడి పాషవిక చర్యగా ఖండించారు. బడుగు, బలహీన వర్గాలన్నీ ఐక్యంగా ముందుకు వచ్చి సామాజిక న్యాయం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఘటనకు బాధ్యులైన నిందితులను వెంటనే అరెస్టు చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. అలాగే బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు పూర్తి భద్రత కల్పించాలని కోరారు. నిరసన కార్యక్రమంలో గోదావరిఖని రజక సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి రాగుల రవీందర్, ఉపాధ్యక్షుడు జాలిగపు ఐలయ్యతో పాటు కంచర్ల సారయ్య, నిమ్మల సమ్మయ్య, గుండ్రాతి నారాయణ, మావురపు మల్లేష్, శనిగరపు రాజేశం, ముక్కెర శ్రీనివాస్, పొలంపల్లి సారయ్య, పసునూటి సంపత్, బిజిగిరి వెంకటరాజం, ఎజ్జ రాజయ్య, నగునూరి రాజేశం, శంకర్, నాంపల్లి సమ్మయ్య, మునుగంటి పోషం, కనకయ్య, కొమురయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# బి.. ఫామ్ ఓడింది..

# కాంగ్రెస్ గెలిచింది!

## ఉద్యమాల గడ్డమీద బాడుగ రాజకీయం

## ప్రకంపనలు సృష్టించిన మున్సిపల్ ఎలక్షన్

## కొట్లాడి తెచ్చుకున్న.. కోలుకోలేని దెబ్బ

**ఎమ్మెల్యే అధికార పార్టీతో కలిసి పనిచేస్తున్న...అంటే ప్రజలు నమ్మారు.. అభివృద్ధి చేస్తున్న... సరేలే అనుకున్నరు.పదేళ్ల బిఆర్ఎస్ సిట్టింగ్ కౌన్సిలర్ ల మెడలో కాంగ్రెస్ కండువా వేసి నమ్మిచ్చే ప్రయత్నం చేస్తే ప్రజలు తిరస్కరించారు. కాంగ్రెస్ అధిష్టానం ను మేనేజ్ చేయగలిగారు. కాని ప్రజా క్షేత్రంలో ఓటమి మూటగట్టుకున్నారు. 35 మంది కాంగ్రెస్ బి ఫామ్ లతో బరిలో ఉంటే 12మంది మాత్రమే గెలుపొదడం విజయమా..? ఓటరును ప్రసన్నం చేసుకోవడం అంటే అధికార పార్టీ తో అక్రమ సంబంధం పెట్టుకున్నంత సులభం కాదని తేలిపోయింది. ఓడిపోయిన పక్కోని పని లాక్కొని పైచేయి సాధించిన వ్యవహారం ప్రజలు గమనించారు. ఉద్యమాలు గడ్డ మీద బాడుగ రాజకీయ వ్యభిచారాన్ని ప్రజలు ఓటుతో తిరస్కరించారు.రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన జగిత్యాల మున్సిపల్ ఎన్నికలపై నినాదం పోస్టుమార్టం రిపోర్ట్..!**

**- జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 25 నినాదం**



గత రెండేళ్ల నుంచి కాంగ్రెస్ అదిష్ఠానం జగిత్యాల రాజకీయాలతో ఉప్పు నిప్పు ఆట ఆడుతుంది . కట్టుకున్న సంసారం పక్కకు నెట్టి సాని కొంపతో సహా జీవనం చేసే పద్దతిని సపోర్ట్ చేస్తుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పార్టీ మునుపెన్నడు లేనంత బదునాం ఐంది. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికలు తెరపైకి వచ్చాయి. అప్పటికే ఫిరాయింపు ఎమ్మెల్యే తో ముఖ్య ప్రజాప్రతినిధులు జానీ జిగ్నీ దోస్తానితో ఊరేగుతున్న సందర్భం. నాలుగు దశాబ్దాల జీవన్ రెడ్డి సీనియార్టీని తలనొప్పిగా భావిస్తున్న పరిస్థితులు. వంగి వంగి దండాలు, ఫిజియోథెరపీ ముచ్చట్లు ఫిరాయింపు చెప్పుడు మాటలకు ముఖ్య ప్రజా ప్రతినిధులు పూర్తిగా అడిక్ట్ అయ్యారు. 100 కోట్ల అభివృద్ధి పనుల పేరుతో పాలిష్ పనులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందించింది. ఫిరాయింపు ఎమ్మెల్యే పదేళ్ల నుంచి కారు పార్టీలో పదవులు అనుభవించిన సెకండ్ క్యాడర్ను జమ చేసి అటు ఇటు గాని ఒక టీంను తయారు చేశారు. అవసరం కోసం పార్టీలకు ప్రజలకు పొంతన లేని రాజకీయాలు చేసి నియోజక వర్గ ప్రజలను ప్రధాన పార్టీల కార్యకర్తలను గందరగోళంలోకి నెట్టారు. కేసిఆర్ పేరు చెప్పి కారు గుర్తు ఔన్నత్యాన్ని ప్రజలకు బోధించి ఎమ్మెల్యేగా గెలిచారు.ప్రతిపక్షంలో ఉండలేక ప్రాతివత్యాన్ని తాకట్టుపెట్టి పబ్లిక్ ఫిగర్ అయ్యారు. ఇదంతా రెండు మున్సిపాలిటీల ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తూ వచ్చారు. కౌన్సిల్ బి ఫామ్ ల పంచాయతీ తెరపైకి రావడంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి తన రాజకీయ వ్యూహానికి పదును పెట్టి ఎమ్మెల్యేను రెచ్చగొట్టి వదిలేశారు. మొదటినుంచి జీవన్ రెడ్డి చెప్పే మాట ఒకటే.. జెండా మోసిన కార్యకర్తలకు అండగా ఉంటారని వారికే కౌన్సిలర్ టికెట్లు ఇవ్వాలని పీఠముడి వేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యే పై చేయి సాధించాలని బీఫామ్ ల వెంట పడ్డారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో బీఫామ్ పంచాయతీలు జరుగుతుంటే మాజీ మంత్రి జీవన్ రెడ్డి కర్ర కుర్చీ మీద కూర్చొని రెండు మునిసిపాలిటీలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలతో మీటింగులు నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో ముఖ్య ప్రజా ప్రతినిధులు పిరాయింపు ఎమ్మెల్యేకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న విషయం పబ్లిక్ తెలవడం కోసం జీవన్ రెడ్డి ఆడిన ఆటలో ఫిరాయింపు ఎమ్మెల్యే అడ్డంగా బుక్కయ్యారు. ముఖ్య ప్రజా ప్రతినిధులు బద్నాం అయ్యారు. చివరికి జగిత్యాల మున్సిపాలిటీ పంచాయతీ ఢిల్లీ మెట్ల ఎక్కియ్యడంలో జీవన్ రెడ్డి సక్సెస్ అయ్యారు. క్యాంపు రాజకీయాలు డిప్యూటీ సీఎం బట్టి ని తట్టి లేపాయి. ఈ అంశం కాంగ్రెస్ పార్టీలోని పాత కాపులందరిని ఒకతాటిపైకి తెచ్చింది అనేది అక్షర సత్యం. టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ ఫిరాయింపు ఎమ్మెల్యే కోసం కాంగ్రెస్ ముఖ్య ప్రజా ప్రతినిధులు తమ ఉనికిని ప్రశ్నించే స్థాయికి తెచ్చుకున్నారు. ఇంత సహకరించిన రాయికల్ జగిత్యాల మున్సిపాలిటీలో ఫిరాయింపు ఎమ్మెల్యేకు శృంగ భంగమే అయింది. మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తన అన్యాయం చేసిందన్న నినాదంతో ఇండిపెండెంట్ అభ్యర్థులను నిలబెట్టి మెజార్టీ సాధించారు. బి ఫామ్ లు తెచ్చుకొని జీవన్ రెడ్డి పై ఆధిపత్యం సాధించాలనే నేపథ్యంలో 35 మంది కరుడుగట్టిన బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ బీఫామ్ ఇచ్చి బరిలో దించారు. వాడకట్టులో నిన్నటి వరకు బి ఆర్ఎస్ సిట్టింగ్ కౌన్సిలర్ గా ఉన్న వ్యక్తి ఓవర్ నైట్ చేతి గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేయడం వార్డు ప్రజలకు ఆగ్రహం తెప్పించిన అంశం. దీంతో వాడ కట్టులో మంచి పేరున్న అభ్యర్థులు కూడ బీఫాం మూలంగా ఓటమి మూటగట్టుకున్నారు. బీ ఫాం వద్దంటే ఖర్చులకు డబ్బులు ఇస్తారో లేదో అనే భయంతో మొహమాటానికి పోయి ఐదేళ్ల పదవీ కాలాన్ని అప్పనంగా వదులుకున్నారు. ఇదంతా ఓటమి తర్వాత బోధపడిన అంశం. .దీంతో ఫిరాయింపు ఎమ్మెల్యేకు విజయం చేకూర్చడం కోసం కాంగ్రెస్ పార్టీ ఓట్ బ్యాంకు, మంత్రులు, ఎమ్మెల్యే ప్రచారం చేశారు. అడ్డగోలు డబ్బులు విసిరినా 35 మంది అభ్యర్థులకు గాను, 12 మంది గెలుపొందడం నిజంగా విచారకరమే. ఫిరాయింపు ఎమ్మెల్యే అదే మూస పద్ధతిలో తనకు అనుకూలమైన చైర్పర్సన్ అభ్యర్థిని కుర్చీలో కూర్చోబెట్టడం కోసం అక్రమ మార్గాలు ఎంచుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేసినట్లు వ్యవహరిస్తూ ఇంకా రెచ్చగొట్టారు.. మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆడిన ఆటలో ఫిరాయింపు ఎమ్మెల్యే గెలిచారు. రాష్ట్ర ప్రజల ముందు కాంగ్రెస్ ముఖ్య ప్రజా ప్రతినిధులను తప్పులో కాలు పెట్టించారు. నియోజకవర్గం లో ఎమ్మెల్యేను విలన్ను చేసి మాజీ మంత్రి జీవన్ రెడ్డి గల్లీ నుంచి ఢిల్లీ వరకు సానుభూతి పొందారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే ఫిరాయింపుకు డిపాజిట్ కష్టమేనన్న ప్రచారం జరుగుతుంది. మాజీ మంత్రి జీవన్ రెడ్డి పార్టీ మారుతున్నట్లు వారానికి ఒకసారి లీక్ లు ఇచ్చి ఢిల్లీకి నిద్ర పట్టకుండా చేస్తున్నారు. జీవన్ రెడ్డి పార్టీ మారే అంశమే ఉండదు. ఒకవేళ పార్టీ మారితే ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పై కాంగ్రెస్ పార్టీ ఆశలు వదులుకోవాల్సిన దుస్థితి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.. జీవన్ రెడ్డి ఇన్ఫ్లుయెన్స్ చేయడంలో భీష్ముడు. అంతుచిక్కని రాజకీయ వ్యూహాలు రచించడంలో ఆయన కాయనే సాటి. దీంతోపాటు నిజాయితీ, నికార్సైన రాజకీయాలకు పెద్దపీట వేశారు. జీవన్ రెడ్డికి ఇంకా చరిస్మా తగ్గలేదనడానికి మున్సిపల్ ఎన్నిక ఎపిసోడ్ నిదర్శనం. జగిత్యాల నుంచి రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఢిల్లీకి కూడ సెగ తగిలించారు.





## విరోష్ ప్రీమియర్ లీగ్ సెలబ్రేషన్స్

ఫిబ్రవరి 26న గురువారం విజయ్ దేవరకొండ, రష్మిక వివాహబంధంలోకి అడుగుపెట్టనున్నారు. తాజాగా ఈ తేదీని అధికారికంగా ప్రకటించారు. మంగళవారం మెహందీ, సంగీత్ సందడిగా జరిగినట్లు తెలుస్తోంది. సంగీత్‌లో విజయ్, రష్మిక కలిసి నటించిన సినిమాల్లోని ఫొటోలు, వీరి ప్రేమకథ ఫ్రేమ్‌లతో డెకరేషన్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోలను అధికారికంగా షేర్ చేయాలని కోరుతూ అభిమానులు వీరిద్దరినీ ట్యాగ్ చేస్తున్నారు. సంగీత్‌లో భాగంగా ఇరు కుటుంబాలు సరదాగా 'విరోష్ ప్రీమియర్ లీగ్'ను సెలబ్రేట్ చేసుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోను విజయ్ దేవరకొండ తన ఇన్‌స్టాలో పంచుకున్నారు. క్రికెట్ బ్యాట్, సిల్వర్ మెడల్‌పై ఫిబ్రవరి 26 అని రాసి ఉండడంతో పెళ్లి తేదీని ఇలా డిఫరెంట్‌గా ప్రకటించారని అభిమానులు సంబరపడుతున్నారు. ఈరోజు హల్దీ వేడుక జరగనుంది. ఉదయ్ పూర్ లోని మెమెంటోస్ హోటల్‌లో జరగనున్న వీరి పెళ్లికి ఇండస్ట్రీలోని ప్రముఖులతో పాటు వ్యాపారవేత్తలు కూడా హాజరు కానున్నారు. దీంతో ఉదయపూర్ విమానాశ్రయం అతిథులతో కళకళలాడుతోంది. తరుణ్ భాస్కర్, రాహుల్ రవీంద్రన్, ఈషా, శ్రావ్యా వర్మ, ఆషిక రంగనాథ్, అనిల్ అంబానీలతో పాటు మరికొందరు సెలబ్రిటీలు ఎయిర్‌పోర్ట్‌లో కనిపించారు.

NINADAM CINEMA






# టాలీవుడ్‌లోకి హాలీవుడ్ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ

## అన్నపూర్ణలో ప్రారంభించిన దర్శకధీరుడు జక్కన్న

తెలుగు సినీ ఇండస్ట్రీలోసాంకేతికత కొత్త పుంతలు తొక్కడానికి సిద్ధమైంది. ఇప్పటికే పాన్ఇండియా సినిమాలతో దూసుకెళ్తున్న తెలుగు సినీ పరిశ్రమలో టెక్నాలజీపరంగా సరికొత్త అడుగుపడింది. 'అవతార్' సహా ఎన్నో హాలీవుడ్ సినిమాలను మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ సాయంతో తీస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకూ తెలుగు మేకర్స్ ఈ సాంకేతికత కోసం ఇతర దేశాలపై ఆధారపడాల్సి వచ్చేది. ఇప్పుడు హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఈ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ఎంఅండ్ఎం క్యాప్ ల్యాబ్‌ను బుధవారం ఆవిష్కరించారు. మహేశ్ బాబు కథానాయకుడిగా రూపొందిస్తున్న 'వారణాసి' లోని కీలక సన్నివేశాలను అక్కడ తీసినట్లు తెలిపారు. అన్నపూర్ణా స్టూడియోస్, శోభు యార్లగడ్డ మిహిరా విజువల్ ల్యాబ్స్, హాలీవుడ్ కంపెనీ యానిమాట్రిక ఫిల్మ్ డిజైన్ సంయుక్తంగా ఈ సాంకేతికతను అందుబాటు లోకి తెచ్చాయి. గతంలో అన్నపూర్ణ స్టూడియోస్‌లోనే ఏర్పాటు చేసిన 'డాల్బీ సినిమా ప్రాసెస్' సౌకర్యాన్ని రాజమౌళి ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ స్టూడియో కూడా ఆయన చేతుల మీదుగానే ప్రారంభమైంది.

# ఊపేస్తున్న నాని ఆయా షేర్ సాంగ్




ప్రస్తుతం సోషల్ మీడియాలో నేచురల్ స్టార్ నాని 'ఆయాషేర్' మేనియా ప్రకంపనలు సృష్టిస్తోంది. తన రాబోయే చిత్రం 'ది ప్యారడైజ్' నుంచి విడుదలైన ఈ స్పెషల్ సాంగ్ అటు టాలీవుడ్‌తో పాటు ఇటు డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్‌లో రికార్డులను తిరగరాస్తోంది. ఈ పాటలో నాని చూపించిన మాస్ ఎనర్జీ మరియు సిగ్నేచర్ స్టెప్పులు చూస్తుంటే, ఆయన గత పవర్‌ఫుల్ పాత్రల ప్రభావాన్ని కూడా ఇది మించిపోయిందని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. మరోవైపు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం నుంచి 'ఔరా ఆఫ్ ఉస్తాద్' పాట కూడా ఇటీవలే విడుదలైంది. మొదట్లో ఈ పాట ట్రెండింగ్‌లో నిలిచినప్పటికీ, నాని 'ఆయాషేర్' వచ్చిన తర్వాత సీన్ పూర్తిగా మారిపోయింది. విడుదలైన కొన్ని గంటల్లోనే 'ఆయాషేర్' పాట 'ఉస్తాద్'ను వెనక్కి నెట్టి మ్యూజిక సెక్షన్‌లో టాప్ 1 స్థానాన్ని కైవసం చేసుకుంది.

# తమిళంలో వైష్ణవి చైతన్య



తెలుగులో ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన బేబి సినిమాతో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది వైష్ణవి చైతన్య . ఈ భామ ప్రస్తుతం ఆనంద్ దేవరకొండతో మరో సినిమా చేస్తూ బిజీగా ఉంది. కాగా ఈ బ్యూటీ ఇక తమిళంలో కూడా తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అయిందన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. వైష్ణవి చైతన్య, పాపులర్ కోలీవుడ్ కంపోజర్ కమ్ యాక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ హీరోగా తెరకెక్కబోతున్న సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని తాజా కథనాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ భామ ఇప్పటికే తమిళంలో అజిత్ కుమార్ నటించిన వలిమైలో కామియో రోల్‌లో మెరిసింది. ఇదే నిజమైతే వైష్ణవి చైతన్యకు తమిళంలో హీరోయిన్‌గా తొలి సినిమా ఇదే కానుంది. మొత్తానికి వైష్ణవి చైతన్య బ్యాక టు బ్యాక ఆఫర్లతో సౌతిండియన్ ఫిలిం ఇండస్ట్రీలో తనకంటూ స్పెషల్ ఐడెంటిటీ తెచ్చుకోవాలనే ప్రయత్నంలో బిజీగా ఉన్నట్టు తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది.



# కొత్త తిరుపతిని చూస్తారు

## దర్శకుడు అజయ్ భూపతి

'ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' వంటి వైవిధ్యభరితమైన చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు అజయ్ భూపతి, ఇప్పుడు తన తదుపరి చిత్రం 'శ్రీనివాస మంగాపురం' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే ఈ సినిమా గురించి ఆసక్తికరమైన అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు అజయ్. ఈ సినిమా ద్వారా ప్రపంచానికి తెలిసిన ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతిలోని మరో కోణాన్ని, ఇప్పటివరకు ఎవరూ చూడని సరికొత్త పార్శ్వాన్ని ప్రేక్షకులకు పరిచయం చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. మీరు ఇప్పటివరకు చూడని తిరుపతిని చూపిస్తాను.. సిద్ధంగా ఉండండి' అంటూ ఆయన చేసిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం ద్వారా సూపర్ స్టార్ కృష్ణ మనవడు జయకృష్ణ ఘట్టమనేని టాలీవుడ్‌కు హీరోగా పరిచయం అవుతుండటం విశేషం. ఆయన సరసన ప్రముఖ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్టును వైజయంతీ మూవీస్, స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్స్ మరియు సి.కె. పిక్చర్స్ వంటి దిగ్గజ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

# దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి: తమన్నా

నటీనటులు ఇండస్ట్రీలో వరుస అవకాశాలు ఉన్నప్పుడే వేరే ఆదాయ మార్గాలు చూసుకోవాలని నటి తమన్నా అన్నారు. లేదంటే తర్వాత చాలా ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. 15 ఏళ్ల వయసులో పరిశ్రమలోకి వచ్చిన తమన్నా 21 సంవత్సరాల నుంచి అగ్ర హీరోల సరసన నటిస్తూ మెప్పిస్తున్నారు. కొత్తగా నగల వ్యాపారాన్ని కూడా ప్రారంభించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ తన తండ్రి నుంచి ఆర్థిక ప్రణాళికలు నేర్చుకున్నట్లు తెలిపారు. నేను ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో నా ఆర్థిక వ్యవహారాలన్నీ మా నాన్నే చూసుకున్నారు. నాకు ఎంతో మద్దతు ఇస్తూ.. మార్గనిర్దేశర చేశారు. ఇప్పుడు నేను జాగ్రత్తలు తీసుకుంటూ రియల్ ఎస్టేట్, నగల వ్యాపారాలతో పాటు ఎన్నో రంగాల్లో పెట్టుబడులు పెట్టాను. అవే నాకు భవిష్యత్తులో ఉపయోగపడతాయి. నేను ఇలా ఆలోచించడానికి నా తండ్రే కారణం. ఆయనే వల్లే ఈ క్రమశిక్షణ నేర్చుకున్నాను. అందరికీ ఈ విషయంలో దూరదృష్టి అవసరం. ముఖ్యంగా ఇండస్ట్రీలో ఉన్నవారు అవకాశాలు ఉన్నప్పుడే సరైన మార్గాల్లో డబ్బు ఆదా చేసుకోవాలి. దాన్ని పెంచుకునే దారులు కనిపెట్టాలి. లేదంటే చివరకు ఏమీ మిగలదు' అని తమన్నా అన్నారు. ఇక ఈ ఏడాది తమన్నా వరుస ప్రాజెక్టలతో సందడి చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి ఆమె నటించిన 'వివాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' మే15న విడుదల కానుంది. అలాగే అజరు దేవ్‌గణ్, సంజరుదత్ నటిస్తోన్న 'రేంజర్'లో తమన్నా కూడా కీలక పాత్రలో కనిపిస్తున్నట్లు సమాచారం.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787